జి.వి.రెడ్డి అండ్ కో (రిజి)
H.O. గోపాలపురం. తూ.గో. జిల్లా.
బొల్లి వగైరా దర్శచర్మవ్యాధులకు ★ ప్రత్యేక చికిత్స ★
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
కేటలాగు - సలహాలకు నేడే వ్రాయండి
బ్రాంచి: మెయిన్ రోడ్, హనుమకొండ.

ఆంధ్రపత్రిక

301579

Regd. No. M 5745 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 197

శ్రేష్ఠమైన వజ్రములు
నాణ్యమైన నగలు
బాపలాల్ & కంపెనీ
రతన్ బజారు, మద్రాసు

ఆదివారం 20-10-1963 ★★★ THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS 10 పుటలు 13 నయాపైసలు

పెకింగ్ షరతులపై సరిహద్దు సమస్య పరిష్కారం అసంభవం

చైనాకు ఢిల్లీ హెచ్చరిక: కొలంబో రాజ్యాలపై ఒత్తిడి ఫలించదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 19:

"తను విధించే షరతుల ప్రకారం సరిహద్దు తగాదా పరిష్కారానికి భారతదేశంచేత ఒప్పించటానికీ, కొలంబో ప్రతిపాదనలను ఆమోదించ నిరాకరించటంద్వారా కొలంబోదేశాలు తన అభిమతానుసారం వర్తించేటట్లు చేయటానికీ చైనా చేస్తున్న ప్రయత్నాలు విఫలం కావటం ముమ్మాటికీ ఖాయమ"ని భారత్ చైనాకు సుస్పష్టం చేసింది.

ఈ హెచ్చరికతో భారత్ చైనాకు ఈ 16 న అంద జేసిన పత్రం నేడు విడుదల చేయబడింది. అభిప్రాయ భేదాలను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకొనటానికి భారత్ చేసిన నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలను దురహంకారంతో, చులకన చేసి తిరస్కరించటంవలన చైనాకు పంచశీలలోగానీ, మరి ఏ సిద్ధాంతాలలోగానీ విశ్వాసంలేదనీ, బలవంతుడిదే న్యాయమనే ఆటవిక సిద్ధాంతాన్ని మాత్రమే అది అనుసరిస్తున్నదనీ విస్పష్టమయినట్లుకూడా ఈ పత్రంలో భారత్ పేర్కొన్నది.

చైనా ఈ విధమైన అహంకార పూరిత దౌర్జన్యధోరణి అవలంబించటం వల్లతన ప్రాదేశిక సమగ్రతకూ, స్వాతంత్ర్యానికి వుండే ముప్పును ఎదుర్కొనేందుకు భారతదేశం తన రక్షణను పెంపొందించు కొంటూనే వుండవలసిన అవసరం ఏర్పడిందని ఈ పత్రం స్పష్టపరుస్తోంది.

గత శీతాకాలంలో భారతదేశంమీద ఆకస్మికంగా, విస్ఫోటనంగా దండయాత్రచేసి తక్షణ లక్ష్యాలను సాధించినమీదట చైనా తన దురాక్రమణ ఫలితాలను అనుభవించాలని దృఢంగా సంకల్పించుకొన్నదని ఈ పత్రం విశదం చేస్తోంది. చైనా ప్రభుత్వం ఈ నాటికీ, పూర్వం మాదిరే రెండు నాల్కలతో వ్యవహరిస్తున్నదనీ, కొలంబో ప్రతిపాదనల సందర్భంలో చైనా చెప్పిన అభ్యంతరాలు, ఆ ప్రతిపాదనలలోని సిద్ధాంతాలకే కేవలం విరుద్ధంగానీ ఈ పత్రం చైనాను నిందించింది.

బేషరతుగా, బేజాయితీగా వ్యవహరిస్తున్నది చైనాయేగాని భారతదేశం కాదనీ, కొలంబో ప్రతిపాదనలకు స్వంత వ్యాఖ్యానంచెప్పి, దానిని కొలంబోదేశాలూ, భారతదేశమూ ఒప్పుకొనేటట్లు ఒత్తిడి చేస్తున్నది చైనాయేనని ఈ పత్రంలో ఉల్లేఖించబడింది.

భారతదేశం చైనాకు సెప్టెంబరు 6 న వ్రాసిన పత్రం, దానికి జవాబుగా అక్టోబరు 9 న చైనా వ్రాసిన పత్రమూ, దానికి జవాబుగా భారత్ వ్రాసిన ఈ పత్రమూ ఇవ్వాళ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖచే విడుదల చేయబడినాయి.

ఈ పత్రాలలో చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంగురించికూడా ప్రస్తావనవుంది.

కచ్ సింధుశాఖలో 4 పడవల గల్లంతు

అహమ్మదాబాదు, అక్టోబరు 18: 12 మంది నావికులతో కచ్ సింధుశాఖలో ప్రయాణం చేస్తున్న నాలుగు పడవల ఆచూకీ గత 48 గంటలనుంచీ తెలియటంలేదని నేటి రాత్రి ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతోంది.

ఈ పడవలు కచ్‌లోని జఖావ్ రేవునుంచి మాండ్వీకి వెడుతుండగా తుఫాను బారిగి. ట్లు కూడా తెలిసింది.

బ్రిటిష్ ప్రధానిగా నియుక్తులైన లార్డ్‌హోం (ఎడమవైపువారు) అర్థికమంత్రి శ్రీ రెజినాల్డ్‌మార్డింగ్‌తో ముచ్చటలాడుతూ వుండగా తీసిన ఈ చిత్రంలో ఒక మహిళ ఆసక్తితో ఆయనవైపు చూస్తూవుండడం ఆయన గమనించలేదు: ప్రస్తుత విదేశాంగ మంత్రిగావున్న లార్డ్‌హోం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ప్రధాని శ్రీమాక్మిలన్‌నుచూచానిబయటికి వచ్చినప్పుడుతీసినచిత్రం.—యు.పి.ఐ.

వచ్చేవారం బ్రిటన్‌లో నూతన మంత్రివర్గ పదవీస్వీకారం

మాక్మిలన్ స్థానే లార్డ్ హోం నాయకత్వం: హీత్‌కు విదేశాంగశాఖ?

లండన్, అక్టోబరు 19:

ఎలిజబెత్ రాణిచే, బ్రిటిష్ ప్రధానిగా నియుక్తులైన లార్డ్‌హోమ్, తమ నూతన మంత్రివర్గాన్ని వచ్చే వారం ఆరంభంలో ప్రకటించవచ్చునని భావిస్తున్నారు.

ప్రస్తుత మంత్రులందరూ లార్డ్‌హోం నాయకత్వంలో పని చేయటానికి సిద్ధంగా వున్నారనీ, కాబట్టి మంత్రివర్గ పునర్నిర్మాణంలో స్వల్పమార్పులుమాత్రమే అవసరమవుతాయనీ తెలుస్తున్నది.

వైకౌంట్ హెయిల్‌షామ్. శ్రీ మార్డింగ్ వైఖరి యింకా తెలుసుకొనవలసివుంది.

ఇప్పుడు విదేశాంగ మంత్రిగావున్న లార్డ్ హోం, ప్రధాని అవుతున్నవారు కాబట్టి విదేశాంగమంత్రి నియామకం వెంటనే జరుగవలసి వుంటుంది. ప్రస్తుతం ఉపవిదేశాంగమంత్రిగా వున్న శ్రీ ఎడ్వార్డ్‌హీత్ పేరును యీ సందర్భంలో సూచిస్తున్నారు.

అధికార ప్రకటన

విదేశాంగమంత్రిలార్డ్‌హోంను కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలసినదిగా ఎలిజబెత్‌రాణి నిన్న కోరినట్లు, బకింగ్‌హామ్ భవనంనుంచి నిన్న అధికారిత్వ ప్రకటన జరిగింది.

అంటే, 60 ఏళ్లప్రాయంగలవున్న యీ స్కాట్లెండ్ ప్రభువు, శ్రీ మాక్మిలన్‌స్థానే నూతన కన్సర్వేటివ్ మంత్రివర్గానికి నాయకత్వం వహిస్తారు.

పెద్దమనిషి నిరాడంబరము అయిన యీ స్కాటిష్ ప్రభువును అప్పగించాలనే నిర్ణయాన్ని స్వరూపగా రాణియే తీసుకున్నారు.

నిన్న ఉదయం రాణి. నుస్కిగావున్న ప్రధాన మంత్రివద్దకు వెళ్లినప్పుడుగూడా, పర్ణినాయకత్వంకోసం జరుగుతున్న యీ ఘర్షణలో తాజా పరిణామాలను ప్రముఖశీర్షికలతో పత్రికలు ప్రకటించాయి. ప్రధానమంత్రిగా వ్యవహరిస్తున్న శ్రీ బట్లర్ కొత్తప్రధాని అవుతారని చాలామంది అనుకున్నారు.

బకింగ్‌హామ్ భవనంవద్ద 37 నిముషాల సేపు చర్చలు జరిపిన తరువాత రాణీ ప్రకటన వెలువడ్డది.

ఈ ప్రకటన జారీకావటానికి ముందు, కన్సర్వేటివ్ మంత్రులంతా ప్రముఖులైన శ్రీ బట్లర్, శ్రీ మార్డింగ్, లార్డ్ హెయిల్‌షామ్‌లు, ఎంతోమంది తామే ప్రధాని కాగలమని పెద్దఆశలు పెట్టుకున్నారు.

ప్రధానమంత్రి పదవిని స్వీకరించవలసినదిగా ఎలిజబెత్‌రాణి, తనను కోరినప్పుడు లార్డ్‌హోం ఒకప్రకటనచేస్తూ ఈమధ్యాహ్నం తన సహచరులతో సంప్రదింపులు జరుపుతానని తెలిపారు.

'దీనికి నన్ను నియోగించటం నన్నెంతో గౌరవించినట్లుగా భావిస్తున్నాను, ఇప్పటికే పని ప్రారంభించవచ్చుననుకుంటాను'అన్నారు.

హోమ్ జీవితసంగ్రహం

బ్రిటన్ విదేశాంగమంత్రి అలెగ్జాండర్ ఫ్రెడరిక్ డగ్లస్‌హోం, ఖిడియస్టుడు. పెద్దమనిషి, నిరాడంబరుడుగా అభివర్ణింపబడుతుంటారు. ఆయన 14 వ హోంప్రభువు.

లార్డ్ హోం బక్కపల్చగా వుంటారు. మంచి పట్టుదలగల వ్యక్తి. వాదంలో కూర్చుంటె తనవాదమే వెగ్గానే రకము.

వీరిది స్కాట్లండులోని అత్యంత ప్రాచీనమైన కుటుంబాలలో ఒకటి. 1214 కు పూర్వం స్కాట్లెండ్‌కువచ్చిన విలియంరాజు (దిలయన్) వీరి కుటుంబానికి భూములు కవులు యిచ్చివున్నారు.

ఇంగ్లండ్, స్కాట్లండ్‌లో వేరువేరు రాజ్యాలుగా వున్నప్పుడు వీరి పూర్వీకులొకరు ఇంగ్లండ్‌కు స్కాటిష్ రాయబారిగా వచ్చేవారు. ఇంకో పూర్వీకుడు, 1513లో జరిగిన ఫ్లాడెన్ యుద్ధంలో స్కాటిష్‌వారిని ఇంగ్లీషువారిమీదికి నడిపించారు.

ఈటన్, కైస్ట్‌చర్చి (ఆక్స్‌ఫర్డ్) కళాశాలలో లార్డ్ డగ్లస్‌గా విద్యార్థిదశలోవున్నప్పుడు క్రికెటర్‌గా మంచిపేరు గడించారు. 1927లో యం. సి. సి. లో కలిసి దక్షిణాఫ్రికాలో పర్యటించివచ్చారు.

లార్డ్‌హోం 1931లో స్కాటిష్‌గనుల నియోజకవర్గమైన లానార్క్‌నుంచి ప్రథమంగా కామన్స్‌సభలో ప్రవేశించారు.

అప్పటినుంచి 1945 వరకు అనేకమంత్రి పదవులను అలంకరించారు.

1936లో బిటానా మంత్రిగావున్న ఇరవై వాంబర్లేన్‌కు పార్లమెంటరీ ప్రైవేటు కార్యదర్శిగా ఆయన పనిచేశారు. చాంబర్లేన్ ప్రధాని అయ్యేవరకు ఈ పదవిలోనేవుంటూ ఆయనతో గూడా మ్యూనిచ్ దర్శించారు.

లార్డ్‌హోమ్ వయస్సు 60.

1902 తరువాత లార్డ్స్ సభనుంచి బ్రిటిష్ ప్రధాని అయినవారిలో వీరేప్రథములు.

20 సంవత్సరాలుగా లార్డ్స్‌సభలో వుంటున్న వీరు 1960 లో విదేశాంగమంత్రి అయినప్పుడు పార్లమెంటులోను, పత్రికల్లోను పెద్దలంపడి జయజయధ్వానాలు.

"తన నుదుటిపై ఎరుగని ... అవమానితుడు మొదలైన విశేషణాలతో వీరిపట్ల అధిపత్రికలు తైనారు.

లార్డ్, తమ 17 వ శతాబ్దపు పితరుడును త్యజించి, ఏదోఒక నియోజకవర్గంలో ఒక ఉపఎన్నికకు పోటీచేయటంద్వారా కామన్సు సభకు రావచ్చు. అయితే పోలింగ్ నాటి ముందు రోజువరకు ఆయన తమ బిరుదాన్ని త్యజించవలసిన అవసరంలేదు. సురక్షితమైన నియోజకవర్గాలు ఆయనకు చాలా వున్నాయి. ఆయనా ఒకవేళ రోజాంతానికు తమ బిరుదుతోనే ప్రధానమంత్రిగా వ్యవహరించవచ్చు.

స్వాతంత్ర్య రక్షణకు ఎన్.సి.సి. సభ్యుల ప్రతిజ్ఞ

అక్టోబర్ 20-న సమైక్యతాదినోత్సవాలు: కళాశాల విద్యార్థుల పతాక కవాతు

మద్రాసు, అక్టోబర్ 19:

భారతీయ సమైక్యతాదినోత్సవ సందర్భంలో అక్టోబర్ 20-న నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన 10 వేలమంది బాలబాలికలు అయిదుదళాలుగా విభజింపబడి మద్రాసు నగరవీధులలో పతాక కవాతు ("ఫ్లాగ్ మార్చ్") జరుపుతారు.

దీనికి పూర్వం కేడెట్లు అయిదు కళాశాలల్లో సమావేశమై యీ క్రింది విధంగా ప్రమాణం స్వీకరిస్తారు.

"నా మాతృభూమి స్వాతంత్ర్యాన్ని ప్రాదేశిక సమగ్రతను కాపాడటానికి మద్రవజ్రధ్వనిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తున్నాను. ఎంత ప్రయాసతో ఎంతకాలం పోరాటం సాగించవలసివచ్చినప్పటికీ, ఎంతటిత్యాగాలు చేయవలసివచ్చినప్పటికీ, లెఖ్ఖచేయను. జాతి యొక్క పటిష్టత, వర్ధనల నిమిత్తం దీక్షతో కృషిచేస్తానని ప్రతిజ్ఞచేస్తున్నాను." జాతీయ సమైక్యతాదినము అదివారంనాడు, దేశవ్యాప్తంగా పాటింపబడుతుంది. 1962 అక్టోబర్ 20 నాటి చైనాదురాక్రమణ మూలంగా ప్రజాస్వాతంత్ర్యానికి ఎటస్థినినిమువ్వను గురించి ప్రజలకు గుర్తుచేయటంకోసం యీ సమైక్యతాదినం బరుపాలని పాలకేంద్రమందరి నిర్ణయించివుంది.

సమైక్యతాదినంలో మేళవించటంకోసం విద్యార్థిసైనికుల (ఎన్.సి.సి) 15 వ వార్షికోత్సవాలను ఒక వెంటనొకటి ముందుకు తీసుకురావటం జరిగిందని మద్రాసు ఎన్. సి. సి. కేంద్ర కార్యాలయం కమాండర్ బ్రిగేడియర్ కర్నల్ యస్. యస్. చౌదరి నిన్నసాయంత్రం పత్రికా ప్రతినిధులగోష్ఠిలో వెల్లడించారు.

ఈ పదివేలమంది 8500 బాలురు 1500 బాలికలు — అయిదు కళాశాలల్లో ప్రెసిడెన్సీకాలేజి, న్యూకాలేజి, క్రిస్టియన్ మెడికల్‌కాలేజి, అల్‌బర్ట్‌కాలేజి, లయోలాకాలేజి—సమావేశమై పతాక కవాతు నిర్వహిస్తారు.

రాష్ట్రంలోని 2 లక్షలమంది కేడెట్లలోను నగరంలో 45 వేలమంది ఉన్నారు. వీరిలో 20 వేలమంది ఏన్‌సీసీలు. మిగతా 25 వేలమంది ఎన్ సి సి.లు. బూట్లు బెల్టులు యింకా సమకూరకపోవటంవల్ల 10 వేలమందిమాత్రమే ఈ ఆదివారం ఉత్సవంలో పాల్గొంటున్నారని కమాండరు చెప్పారు ఈ సామగ్రి అతిత్వరలో అందుతుందనే ఆశిస్తున్నారన్నారు.

ఆయాకళాశాలల ప్రధానాచార్యులు అభిప్రాయాన్నిబట్టి కవాతును (పెరేడ్) సాయంసమయాల్లో నిర్వహించటానికి తనకు అభ్యంతరం ఏదీలేదని లెఫ్టినెంట్ కర్నల్ చౌదరి తెలిపారు ఎన్.సి.సి.లో చేరటానికి విద్యార్థులు ఉత్సాహంగా ముందుకువస్తున్నారనిఆయన అన్నారు.

మద్రాసు, పాండిచేరి ఎన్. సి. సి. లడెరెక్టర్ కమడోర్ జె డి. మోడీగూడా ఈ గోష్ఠికి హాజరైనారు.

శపథం

ఆహారాటం ఎంతకాలం కొనసాగినా, ఎంత క్లిష్టమైనా, ఎంతటి గొప్పత్యాగము చేయవలసి వచ్చినా మాతృభూమి స్వాతంత్ర్యమును, సమగ్రతను సంరక్షించాలని మన ప్రజానీకము చేసిన ప్రతిజ్ఞను పునశ్చరణచేస్తున్నాను. దేశసైక్యతకు, సౌష్టవమునకు కృషిచేయగలనని ఇందుమూలముగా శపథం చేస్తున్నాను."

ఈనెల 20 వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భంలో శత్రుప్రతిజ్ఞను వివిధ స్థలాలలో పఠించబోతున్నారు.

జవుళి ఎగుమతిలో భారత్ ప్రథమ స్థానం

బెల్‌గ్రేడ్ ఫ్యాషన్ల ప్రదర్శనంలో భారతీయ వస్త్రాల నాణ్యతకు ప్రశంస

బెల్‌గ్రేడ్, అక్టోబర్ 19:

జవుళి ఎగుమతుల విషయంలో భారతదేశం ప్రపంచంలో ప్రథమ స్థానం వహించుతున్నదనీ, జవుళి ఉత్పత్తి విషయంలో కూడా ఆ దేశానిది రెండవ స్థానమనీ ఇక్కడి భారత్ రాయబారి కార్యాలయంలో ప్రథమ కార్యదర్శి అయిన ఎస్. పి. ఖేమానీ తెలియజేశారు.

యుగోస్లావియా జవుళి వ్యాపార ప్రతినిధి వర్గం ఒకటి ఇటీవలే భారతదేశం వెళ్లి, ఈ దేశానికి కావలసిన వస్త్రాలను కొనుక్కొనే ఎంచుకోబోతున్నదని కూడా ఆయన చెప్పారు.

'ప్రపంచంలో ఫాషన్లు' అని పిల్ల ఇక్కడ ఒక ప్రదర్శనం ఏర్పాటు అయింది. అందులో భారతదేశమూ మరి 14 దేశాలూ పాల్గొంటున్నాయి. ఆ ప్రదర్శనలో భారతదేశపు నూలుబట్టలతో తయారుచేసిన పాశ్చాత్య ఉడుపులు ప్రదర్శించబడ్డాయి. అన్ని ప్రేక్షకుల మన్ననలను మిక్కిలిగాపొందాయి. ముఖ్యంగా ముగ్ధులు యుగోస్లావ్ అందకత్తెలు భారత స్త్రీలు ధరించే దీరాలను లదేవుండలో ధరించిలాగా, ప్రేక్షకులు కోలాహలంగా హర్షధ్వానాలుచేశారు. ఈ చీరకు వాడవద్రువంతో కొత్త ఫాషన్‌లో తయారుచేయబడిన పాశ్చాత్య సరళి పాయింకాలపు దుస్తులుకూడా ప్రశంసలు పొందాయి.

యుగోస్లావియాను బట్టలు ఎగుమతిచేసే ప్రధానదేశాలలో భారతదేశం ఒకటి.1963లో పదిలక్షలరూపాయలు ఖరీదుచేసే బట్టలు భారతదేశంనుంచి ఇక్కడికి రావలసివున్నదని శ్రీ ఖేమానీ అన్నారు. ఈ దేశానికి ఎంత బట్టకావాలిస్తే అంతమా భారత్ సరఫరా చేయగలదనికూడా ఆయనన్నారు.

మొత్తంమీద రెండుదేశాలమధ్య వ్యాపారం బాగా వృద్ధి చెందుతున్నదనీ 1956 లో పావుమిలియన్ పౌండ్లకు తక్కువగావున్నదల్లా 1962-63 లో 20 మిలియన్ పౌండ్లకు పెరిగిందనీ ఆయన వివరించారు. ప్రస్తుతం ఒక పంచవర్ష వ్యాపార ఒప్పందం అమలులో వున్నాదని ఆరిత్యా 1966-67 నాటికి ఈ వ్యాపారం 40 మిలియన్ పౌండ్లకు పెరుగగలదనీ ఆశిస్తున్నామనీ కూడా శ్రీ ఖేమానీ అన్నారు.

వైమానిక శిక్షణ విన్యాసాలు:

ఫైటర్ విమానాలు వచ్చే నెల 7 న భారత్‌కు రాక

అవసరమైన యంత్రాలు ముందే సరఫరా: అమెరికా సమాచారశాఖ ప్రకటన

బొంబాయి, అక్టోబరు 18: దక్షిణకరోలినా (అమెరికా) లోని మిర్టిల్ బీచ్ వైమానిక బలస్థావరంలోవున్న 356-వ కీలక వైమానికదళానికి చెందిన జెట్ ఫైటర్ విమానాలు, సమిష్టివైమానిక శిక్షణవిన్యాసాలలో పాల్గొనే నిమిత్తం నవంబర్ 7-వ తేదీన న్యూఢిల్లీ సమీపంలోని పాలం వైమానికబల స్థావరానికి వస్తాయి.

18 ఎఫ్-100 విమానాలు నవంబరు 4 వ తేదీన తమ స్థావరంనుంచి బయలుదేరి స్పెయిన్‌లోని మోరన్ వైమానిక స్థావరం మీదుగాను, పశ్చిమాసియామీదుగాను భారతదేశం చేరుకుంటాయి. ప్రయాణం మొదటి దశలో ఈ విమానాలు బెర్ముడా, అజోర్స్ మధ్య ఆకాశంలోనే తిరిగి నూనె నింపుకుంటాయి.

ఈసందర్భంలో అమెరికా సమాచారశాఖ నేటిరాత్రి ఒక ప్రకటనచేస్తూ అంతకుముందు వాషింగ్టన్‌లో వెలువడిన ఒక ప్రకటనను ఉటంకించింది. వైరియులు వైమానికదాడి జరిపితే ఎదుర్కొనగలేందుకు భారత వైమానిక బలసిబ్బందికి శిక్షణ ఇవ్వడానికే ప్రధానంగా ఉద్దేశించిన ఈ వైమానికశిక్షణ విన్యాసాలలో భారత, అమెరికా, బ్రిటన్‌దేశాల వైమానిక బలాసిబ్బంది పాల్గొంటారని ఈ ప్రకటన తెల్పుతోంది.

అమెరికా ఫైటర్ విమానదళం వచ్చీరాగానే శిక్షణవిన్యాసాలను ప్రారంభించగలిగేందుకు అవసరమైన సాధనసంపత్తిని తీసుకుని రవాణా విమానాలు ముందుగానే భారతదేశం చేరుకుంటాయి. 18 జెట్ ఫైటర్ విమానాలకు, వాటి చోదకులకు అండగా ఉండేందుకు సుమారు 600 మంది సిబ్బంది కావలసివస్తారని అమెరికా సమాచారశాఖ ప్రకటన తెల్పుతోంది.

శిక్షణవిన్యాసాలలో పాల్గొనే అమెరికా వైమానిక బలసిబ్బంది అందరూ కీలకవైమానికబలం తాలూకు 19 వ దళం డిప్యూటీ కమాండర్ బ్రిగేడియర్ జనరల్ గోర్డన్ గ్రాహం అధినత్యంక్రింద పనిచేస్తారు.

అమెరికా వైమానిక బలసిబ్బంది నవంబరు 22 వ తేదీవరకూ భారతదేశంలో ఉంటారు. వారు ఇక్కడ ఉండగా భారతీయ వైమానిక బలసిబ్బందికీ, అమెరికావంపిన అధునిక సంవార వైమానిక రక్షణ రాడార్ల వినియోగంలో శిక్షణఇస్తారు. ఈ యంత్రాలను ఉపయోగించుకువేయడంలని తెల్పేందుకు ప్రత్యేకశిక్షణ కార్యక్రమం ఇదివరకే ప్రారంభమైంది. అమెరికా వైమానిక బలసిబ్బంది నవంబరు 25వ తేదీ తిరిగి స్వదేశం చేరుకుంటారు.

ఎఫ్-100 ఫైటర్ విమానాలు అమెరికా వైమానికబలంలో ప్రప్రథమంగాచేరిన శబ్దాతిగమనవేగకల విమానాలు పసిఫిక్ ప్రాంతంలోను బరోపాలోనూకూడా ఈ విమానాలు అమెరికా రక్షణస్థావరాలలో ఇంకా ప్రాధాన్యం వహిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు భారతదేశం పన్నున్న వైమానికసిబ్బందివంటివారే, ఇటలీ టర్కీదేశాలలోనూ, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోనూ అంచలవారీగా పని చేస్తున్నారు.

ఆస్ట్రేలియా వైమానికబల అధికారుల రాక

సమిష్టి వైమానికశిక్షణ విన్యాసాలు కొనసాగుతున్న తరుణంలో పరిశీలకులుగా వ్యవహరించే నిమిత్తం రాయల్ ఆస్ట్రేలియన్ వైమానికబలానికిచెందిన అనుభవజ్ఞులైన ఇద్దరు ఫైటర్ కంట్రోలు అధికారులు వచ్చేవారంలో భారతదేశం వస్తారు.

వీరిద్దరూ వైమానికశిక్షణ విన్యాసాలను అంచనావేసే సమిష్టిబృందం సభ్యులుగా ఉంటారని నిన్న కాన్‌బెర్రాలో ఆస్ట్రేలియా వైమానికశాఖమంత్రి శ్రీ డేవిడ్ ఫెయిర్‌బైర్న్ చెప్పినట్లు ఆస్ట్రేలియా సమాచారశాఖ విడుదలచేసిన ఒక పత్రికాప్రకటన తెల్పుతోంది.

సి. బి. గుప్తాకు గవర్నర్ గిరి?

దక్షిణాదిన నియమింపబడే సూచన

వారణాసి, అక్టోబరు 19: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్తా, దక్షిణాదిన ఏదో ఒక రాష్ట్రానికి గవర్నరుగా నియమింపబడవచ్చునని నమ్మకంగా తెలుస్తున్నది. రాష్ట్రరాజకీయాల్లో యిప్పుడున్న ఉద్రిక్తతను తగ్గించి పరిస్థితిని సౌమ్యం చేయటానికి ఈ చర్య ఆలోచింపబడుతున్నట్లు భావిస్తున్నారు. శ్రీ గుప్తా యిటీవల ఢిల్లీ వెళ్ళినప్పుడు ఈ నియామకానికి ఆమోదించవలసినదిగా ఆయనను కోరారని తెలిసింది. శ్రీ గుప్తా నన్నిహిత వర్గాలవారిని ఈ విషయమై ప్రశ్నించగా, ఢిల్లీ అదేశాన్ని ఆయన శిరసావహిస్తారనీ, ప్రస్తుత రాష్ట్రపరిస్థితిని చక్కబెట్టినతరువాత గవర్నర్ పదవిని స్వీకరిస్తారనీ వారు తెలియజేశారు.

స్వాతంత్ర్యానికి ఆపద వాటిల్లినది, మీ సర్వశక్తులా దానిని కాపాడండి
—జవహర్‌లాల్ నెహ్రూ
మీ మిత వ్యయముద్వారా దేశ పటిష్ఠత
స్వాతంత్ర్యము, దేశ గౌరవము దేశ ప్రజల అప్రమత్తత, త్యాగము ద్వారానే పరిరక్షింపబడతాయి. ఆడంబరాలను, దుబారా ఖర్చును తరిమివేయకండి. దానిద్వారా దేశము మరింత శీఘ్రముగా అభివృద్ధిచెందటానికి సాధన సంపత్తులను సమకూర్చిన వారౌతారు.
మీరు పొదుపుచేసిన సొమ్ము దేశావసరాలకు పనికివస్తుంది
DA 63/F11



నీ పోకిరి కళ్లు... ఆ కళ్లల్లో త్రిల్లు!!
ఎవ్వానికి దక్కు? అవ్వానిదె లక్కు!!
ఇటు చూడు ఒక్క సారి... హోరిలారంగా
హోరి!
రవీంద్రశర్మ విజయలక్ష్మీస్ యొక్క
లక్షాధికారి
చిత్రం చూసిన వాళ్లదే పెద్దలక్కు!

* వర్గ ప్రకటనలు *

కావలెను

మా "కాశ్మీర్ బ్యూటీ" చీరెలను విరామ కాలమందు విరివిగా విక్రయించి రు. 200/- సంపాదించండి. వివరాలకు: Verma & Co, (SAM), Matia Mahal, Delhi-6.

నెలకు రు. 150 మరియు ప్రయాణపు అలవెన్సులతోను, డిపో మేనేజర్లు, వారి వారి పట్టణాలలో నీలగిరి తేయాకు విక్రయం ఏర్పాటు చేయుటకు కావలెను. రిటైరయినవారు అర్హులు. కమీషను వారికి సప్లయి చయ్యే స్టాకు క్రింద రు. 1000 డిపాజిటు చేయ శక్తి లేని వారు దరఖాస్తు చేయరాదు. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి. Victor Marshalls (India) Pvt., Ltd., 83, Mint Road, Fort, Bombay-1.

వెలకు 125 రూ॥ నుండి 220 రూ॥ జీతము గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC, S.S.L.C; H. S. C; and Matric Pass or fail (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను. 50N.P., లు M.O. పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal, B. T. & T. T. College, 6/17 Line, Brodipet, Guntur-2.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులతోగల మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డరు బుక్ జేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్ యివ్వబడును. వెలలు 50% తగ్గించబడినవి. వ్రాయండి. Ananta Art Calendar Mfg. Co. Post Box No. 255, Madras-1.

మా 1964 క్యాలెండర్లకు అనుభవము గల ఏజెంట్లు కావలెను. చాల చౌకయైన రేట్లు. అందమైన డిజైన్లు. వివరాలకు వ్రాయండి. Sivakasi Calendar Co., P. B. 1775, Madras-1.

వైద్యము

సత్తియుండా? డా మారత్‌కర్ "ఆంటి స్టామర్ సెట్" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros. 480 Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ, ఎగువ నీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

పేరు: చింతపల్లిగూడెం రోడ్డు నందు సైటు 39/6 వద్ద వెడుతువల్లి గడ్డ మీదవంతెన కట్టుట

పై మదపారు వజిస్తవనికిగాను టెండర్లు పిలుకొనుటకునిర్ణయించుబడిన 22-10-63 తేదీ నుండి 21-12-63 తేదీవరకు పాడిగింపబడినది. టెండరు నెట్టు 1-12-63 తేదీనుండి పొందవచ్చును. మిగత వివరములన్నియు యిదివరకు ప్రకటించబడినట్లుగానే యుండును.

(సం) జె. ఎ. మద్రె, సూపరింటెండింగు ఇంజనీరు, ఎగువ నీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

చిరునామాలు: "SEELENGER" Chintapalli. "SEELENGER" Visakhapatnam.

ఇప్పుడు ప్రదర్శించుచున్నది భారత్ మద్రాసులో (ఫోన్: 51447) చాలాకాలముగా ఎదురుచూడబడిన పౌరాణిక చిత్రము

"విష్ణుమాయ"

కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల

రిజర్వు చేసికొనండి.

మానేపల్లి గ్రామ పంచాయితీ

రాజోలు తాలూకా; తూర్పుగోదావరి జిల్లా

Roc No. 137/62. Dated: 15-10-63.

కొటేషను నోటీసు

శ॥ దిగువ నుదహరించిన పనులకు కావలసిన రోడ్డు మెటీరియల్స్‌కు సీలువేయబడిన కొటేషనులు 5-11-1963 తేది సాయంత్రము 4 గంటలవరకు కార్యనిర్వాహకాధికారిచే స్వీకరించబడును. అదేరోజు సా॥ 4-30 గంటలకు పదరు కొటేషనులు విప్పబడును. సకారములో రాని కొటేషనులుగాని, ఎన్వెలప్పు డిపాజిట్టు కట్టని కొటేషనులుగాని నిరాకరించబడును. మిగతా వివరములు తెలుసుకొనగోరువారు పోస్టుద్వారానిగాని, ఆఫీసువారిచేయు వేళలందు ఆఫీసుకువచ్చిగాని తెలుసుకొనవచ్చును.

వరుస నం.	పని వివరము	రోడ్ మెటీరియలింగు (కంకరతో)	1½" (40 m/m) గ్రేడు సైజు మెటలు (కంకరతో కూడా)	మేనుగిరి గ్రావెలు	ఇసుక (గుమ్మలూరు, గోదావరి)
		ఘ. అ॥	ఘ. అ॥	ఘ. అ॥	ఘ. అ॥
1.	మానేపల్లి లో వడ్లవారివీధి రీమెటలింగు	—	550	70	50
2.	,, పెయ్యివారి వీధి రీ మెటలింగు	1,800	1,700	300	150
3.	,, మహమ్మదీయులవీధిరీమెటలింగు	800	1,200	200	100
4.	,, జాడగట్టురోడ్డు రీమెటలింగు	1,400	3,300	550	250
5.	,, బ్రాహ్మణవీధి రీమెటలింగు	700	2,500	350	160
6.	,, రజకులవీధి రీమెటలింగు	1,100	950	160	80
7.	,, దేవదసవీధి రీమెటలింగు	300	1,600	200	100
8.	నాగుల్లంకలో ఆరుమిల్లివారివీధి రీమెటలింగు	250	1,100	150	100
9.	,, ఆరుమిల్లి శ్రీరామమూర్తిగారివీధిలో రీమెటలింగు	250	900	150	60
10.	,, కొటికంపూడివారిరోడ్ రీమెటలింగు	300	1,100	150	100
11.	,, కాట్నంవారి రోడ్డు రీమెటలింగు	350	1,250	160	100

(సం) నూతల సుబ్రహ్మణ్యము, కార్యనిర్వాహకాధికారి, మానేపల్లి పంచాయితీ.

టెండరు నోటీసు

కార్‌డైట్ ఫ్యాక్టరీ, అరువాంకాడు (నీలగిరిస్)

నెం. G/CF/1450/63-64/MOB. స్పెసిఫికేషన్ నెం. LNA/ME/98(ఎ) కి సంబంధించిన 2600 కిలోగ్రాముల బేరియం నైట్రేట్—గ్రేడ్ I ను తక్షణమే సప్లయి చేయుటకై ఇండియా గ్రెనెడెటు తరఫున జనరల్ మేనేజరుగారిచే సీలు చేయబడిన టెండర్లు 30-10-63 తేదీ నాటికు కోరబడుచున్నవి. టెండరు ఫారములు, పూర్తి వివరములను వారి ఆఫీసుకు దరఖాస్తు చేసి ఉచితంగా పొందవచ్చును. DA-I(1064)/63

టెండరు ప్రకటన

ఈ దిగువ పుదహరించిన పని ఎస్టిమేటు ప్రకారము అసిస్టెంటు యింజనీరింగు వారి కొంతట్కు ది. 31-3-64 వ తేదీ లోపుగా బట్వగించుటకు యీ దిగువ నంతకముదారునకు సీలువేసిన టెండర్లు ది. 30-10-63 తేదీ బుధవారము మధ్యాహ్నం 3 గంటట్కు చేపట్టబడును అదే రోజున సాయంత్రము 4 గంటట్కు పదరు టెండర్లు తెరువబడును.

1. పని వివరము: సిమ్మెంటు కాంక్రీటు రోడ్డు పీర్లపట్నం నుండి బి. గురువులు యింటి వర్కు కొత్తరోడ్డు మీదుగా చేయుట.

ఎస్టిమేటు విలువ: రు. 7000/-
చెల్లించవలసిన ధరావత్తు: రు. 350/-
పని పూర్తి చేయుకాలము: 31-3-64

గమనిక: ధరావత్తు ముందుగా కట్టవలయును. తతిమా విషయాలఆఫీసు పైములోవచ్చి తెలుసుకోవచ్చును.

ది. 8-10-63 శృంగవరపు కోట, విశాఖపట్నంజిల్లా } కార్యనిర్వాహక అధికారి శృంగవరపుకోట పంచాయితీ.

ఎడ్యుకేషన్ ఇన్‌స్పక్టర్ల ఎన్నిక

భారత విమానదళమందు ఎడ్యుకేషన్ ఇన్‌స్పక్టర్ల ఎన్నిక 4-11-63 వ తేదీ ఉ॥ 8 గంటలకు, ఏర్‌ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసు, నెం. 1 ట్రాన్స్‌పోర్టు ట్రైనింగ్ వింగ్, ఏర్‌ఫోర్సు స్టేషన్, బీగంపేట, హైదరాబాదు-19 వద్ద జరుగును.

విద్యార్హతలు: గ్రాడ్యుయేట్లుగనుండి గుర్తించిన విద్యాసంస్థలలో కనీసము తొమ్మిది నెలల బోధనానుభవముండవలెను.

వయస్సు: 21 సం॥ మొదలు 25 సం॥ల వరకు. ఆనర్సు లేక మాస్టర్సు డిగ్రీలను పొందియుండి బి. టి. లుగా వున్న గ్రాడ్యుయేట్లకు 28 సం॥ వరకు సడలింపు చూపబడును. 9-1-64 తేదీనాటికి పైతెలిపిన వయస్సుకంటే యెక్కువ వయస్సుగలవారు పరీక్షలకు హాజరగుటకు అనర్హులగుదురు.

అభ్యర్థులు పైనతెలిపిన స్థలమున, తేదీన ఉ॥ 8 గంటలకు సామాన్యజ్ఞానము, మరియు లెక్కలలో వ్రాతపరీక్షకు హాజరుకావలెను.

అభ్యర్థులు తమ విద్యార్హతలు, బోధనానుభవము బుజువుపరచు సర్టిఫికేట్లను మరియు పరీక్షలో వ్రాయుటకు కలము, లెక్కల పరీక్షకు ఇన్‌స్ట్రుమెంటు బాక్సును తీసుకొని రావలెను. ఆఫరుగా ఎన్నికైన అభ్యర్థులను గ్రూప్ II లో 2 వ తరగతి ఏర్ క్రాఫ్ట్స్‌మెన్ ఉద్యోగమందు చేర్చుకోబడుదురు. విజయవంతముగ శిక్షణపూర్తి చేసినవారిని పార్జెంటు హోదాఉద్యోగమందు తీసికొనబడును.

పోర్టుబ్లెయిర్ టెక్స్టైల్ & మార్కెట్ మేనేజర్

(ఆర్టర్లు రెడిస్టాకునుండి సప్లయిచేయబడును

—: వివరములకు :—

ప్రతిభ జనరల్ ట్రేడింగ్ కో., ఏలూరు (వ॥ గోదావరి జిల్లా)

సాధకులకు అమృతధారలు

మన అనుభవానంద కృతము

1. సాధన రహస్యము. 3 వ అచ్చు. సాధకులకు కర్తవ్యతరువు. పుటలు 330. రు 2.25
2. సాధనసుధ: 2 వ అచ్చు. సాధకులు మానసిక, శారీరక, పాంథిక ఆటంకములు జయించజేయు అవ్యబంధువు. పుటలు 108. రు 1.00
3. సాధన మకరందము: 1 వ అచ్చు. శ్రీ అనుభవానందుల మౌన దీక్షాకాలమున సాధకులకొరకు తెలిపిన సూక్తులు. సాధకులకు సర్వ విషయములలో కరదీపిక. పుటలు 128. రు 1 పోస్టు ప్రత్యేకము.

శ్రీ అనుభవానంద గ్రంథమాల, బాపట్ల

దండకారణ్య-బలంగిర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు,

టెండరు నోటీసు

No.KB/48/63/Dated15-10-63

కొత్తవలస — బైండిల్లా కొత్త రైల్వే లైను నిర్మాణ సంబంధముగా (గ్రూపు XV యొక్క ఈ క్రింద తెలిపిన పెక్కన్లలో మట్టి పని, వంతెనలు, సిబ్బంది గృహములు, సర్వీసు భవనములు మరియు ఇతరములైన పనులు చేయుటకు నిర్ణీత ఫారములలో సీలువేయబడిన టెండర్లను చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు ఆర్. ఎస్. వారిచేత అనుభవపరులైన కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి.

డిపాజిట్‌చేయవలసిన ఎర్నెస్టు సొమ్ము

1. సెక్షను 14/15. జర్తి—మల్లిగూడామధ్య మైలు 14-79 నుండి 15-35 వరకు. ... రు. 19,100/-
2. సెక్షను 44/47. మూచ్‌కండ్ రోడ్ — బిజగూడ మధ్య మైలు 44-28 నుండి 47-00 వరకు. ... 17,380/-

టెండర్లను 22-11-63 వ తేదీ మ॥ 3 గంటలవరకు అందుకొనబడి, అదే రోజు సా॥ 3-30 గంటలకు దిగువ తెలిపిన వారి ఆఫీసునందు తెరువబడును.

పైన తెలిపిన పనికొరకు కంట్రాక్టు షరతులతోకూడిన టెండరు డాకుమెంట్లు కావలసిన వారు చీఫ్ క్యాషియర్, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు ఆర్ ఎస్.వారికి పూర్తి గ్రూపునకు రు. 10/- లను (తిరుగుబడు రాదు) స్వయముగా గాని లేక మనియార్డరు ద్వారా గాని నగదుగా చెల్లించి, పొందవలసి దిగువ తెలిపిన ఆఫీసువారికి దాఖలుపరిచి 21-11-63 తేదీవరకు యీ పనిదినము నాడైనను డాకుమెంట్లను పొందవచ్చును.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, దొండపర్తి, వాల్తేరు ఆర్.ఎస్.

శ్రీ బృహత్పోతర రత్నాకరం

శ్రీగణేశ, శివ, విష్ణు, రామ, శ్రీదేవి, నవగ్రహాదుల 264 దివ్యస్తోత్రరత్నములు. దేవ, ఋషిమహనీయకృతులు. 560 పే॥ ఈవారం పోస్టుఫ్రీ 7.15 M. G. Subbaraya Sastri & Sons, 18, Krishna Agraharam, Madras-1.

శ్రీ కృష్ణా మింట్ (జంక్షన్) మద్రాస్-21 20-10-63 ఆదివారం ఉ॥ 10 గం॥కు 'కలిమిలేములు' (తెలుగు) తారాగణం: నాగేశ్వరరావు, కృష్ణకుమారి

కృష్ణవేణి థియేటర్ ఫోన్: 42151 టి. నగర్ బస్‌టర్మినస్, (మద్రాసు) 20-10-63 ఆదివారం ఉ॥ 10 గం. 'షావుకారు' (తెలుగు చిత్రము)

మరణము



జననము: 7-8-1923
మరణము: 14-10-1963

వా అగ్రజుడు, కాకినాడ పురపాలక సంఘాధ్యక్షులుగను శ్రీ జయరామరావు ఆర్. పవార్‌గారు తే 14-10-1963న పరమపదించినారని తెలుపుటకు విచారించుచున్నాను. వారి కర్మక్రతువులు 23-10-1963 తేదీన జరుగనున్నవి. మా కుటుంబమునకు సంతాప సందేశములు పంపిన పెద్దలందరికి ప్రత్యేకముగా మా కృతజ్ఞతను తెలుపుటకు అవకాశము చాలనందున, ఇందుమూలముగా మా కృతజ్ఞతా పూర్వక వందనము లర్పించుచున్నాను,

పి. ఆర్. వసంతరావు.

రక్షణ ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ కె. రఘురామయ్య గారికి బుధవారం సాయంకాలం మద్రాసులో ఆంధ్ర వాణిజ్య మండలి వారు సన్మానం చేశారు. మండలి అధ్యక్షులు శ్రీ పి. సంగ్రాజిల్, శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య గార్లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 19: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్‌ఫైన్

1. నవ్వబియ్యం	64/76
2. దొడ్డబియ్యం	53/55
3. అక్కుళ్ళుబియ్యం	56/62
4. నంబరు 19 బియ్యం	55/60
5. గొట్టిబియ్యం	52.25
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కునుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	
10. ఢిల్లీలోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	42/48
12. వాస్తి జొన్నలు	30/37
13. పచ్చ జొన్నలు	30/32
14. పసుపు	140/160
15. కందులు	65/70
16. ఎర్రకందులు	55/65
17. పెసలు	43/46.50
18. మినుములు	58/62
20. శనగలు	50/51.50
21. ఉలవులు	27/30
22. బెల్లము	95/118
23. మిర్చి	200/260
24. చింతపండు	35/80
25. ఉల్లిగడ్డ	25/34.00
26. గోధుమలు	50/65
27. ఎర్రగోధుమలు	48.00
28. కుక్క గోధుమలు	55.00
29. కుసుమలు	45/49
30. నువ్వులు	85/105
31. ఇలాకి పలుకు చిన్నవి	55/75
32. ఇలాకి పప్పు పెద్దది	80/115
33. ఆముదాలు	57/59
34. వత్తి గింజలు	33 36
35. నూనె	18.00
36. పెద్ద కందిపప్పు	88/92
37. చిన్న కందిపప్పు	80/86
38. పెసరపప్పు	81/33
39. శనగ పప్పు	65/66
40. సీమ శనగ పప్పు	55/62
41. మినపప్పు	76/77
42. లంక పప్పు	53/54.00
43. ధనియాలు	65/75
44.	45/62

వెండిమార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 19. సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 235-00
2. వెండి 10 గ్రాములు రు. 2-40

మద్రాస్ మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 19:

వెండి కిలోగ్రాం	రు. 240.00
వెండి (చిల్లరధర) (10 గ్రామ్‌లు)	రు.2.45

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడిరు	177.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు.	28.50

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 142

వేరుశెనగ కాయలు

మేలురకం పంట 80 కిలోగ్రాం) బోల్డు	
నుసిరియర్	
శీతాకాలపు పంట	73-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం) క్విలన్ యం. యస్.	రు. 51-50
ఆలోవ్	రు. 50.75
రాజా	రు. 50.75

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్కు, అక్టోబరు 18: డిశంబర్ వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.20
ముగింపు ధర	33.19

కాకినాడ పురపాలక సంఘ సమావేశం

ప్రతిపక్షుల నిష్క్రమణ : ఇద్దరి సస్పెన్షన్

కాకినాడ, అక్టోబర్ 18: స్థానిక పురపాలకసంఘ సమావేశములో అధ్యక్ష, ఉపాధ్యక్షులపై జనర్డ్డస్టీ చర్యలకు దిగినందున ప్రతిపక్షసభ్యులు శ్రీ ఎస్. వీరభద్రరావు, శ్రీ ఎ. పాతిరాజాగార్లను మూడువేలపాటు పురపాలకసంఘ సమావేశాలకు పోజరుకాకుండా సస్పెండ్ చేయడమైనది.

అంతకుముందు సమావేశము 6 పార్లు వాయిదాపడినది. 16 వ తేదీన 6 వ సారి వాయిదా తీర్మానాన్ని కమ్యూనిస్టు సభ్యుడు డా. ఎం. కె. విశ్వనాథం ప్రతిపాదించగా కాంగ్రెసు సభ్యుడు శ్రీ కొత్తపల్లి సత్యనారాయణరావు బలపరచారు. తీర్మానమును ఓటింగ్‌కు పెట్టగా 3 ఓట్ల మెజారిటీతో ఆమోదించబడినది.

పురపాలకసంఘ సమావేశం పరిస్థితిని కలెక్టరు బాగా గమనిస్తున్నారనీ, ఇలాగే సమావేశము వాయిదాలు పడుతూవుంటే పురపాలకసంఘం రద్దు చేయబడుతుందని చేర్మన్ శ్రీ సుంకర అప్పారావు ఒకదశలో హెచ్చరించారు.

వార్డుల పునర్విభజన ఉనసంఘం వారి నివేదికను వోటింగ్‌కు పెట్టగా, అనుకూలంగా 13, ప్రతికూలంగా 13 ఓట్లు రాగా, ఛేర్మన్ తమఓటును నివేదికకు అనుకూలంగా చేయడములో నివేదిక ఆమోదించబడినది. ఈ సందర్భంగా శ్రీ తల్లాప్రగడ జగన్నాథరావుతో సహా ప్రతిపక్ష సభ్యులు సమావేశమునుండి నిష్క్రమించారు.

పాలనా నివేదిక, ఎజెండాలోని యితర అంశాలు అన్నీ ఆమోదించబడినవి. చర్చల సందర్భంగా కమీషనర్ శ్రీరామకృష్ణ చౌదరి సమావేశంలో వున్నారు. (స్వ. వి.)

ఆదర్శగృహిణి మృతి

వావిలాల గోపాలకృష్ణయ్య సంతాపం

హైదరాబాద్, అక్టోబరు 19; శ్రీ రామాయమ్మగారి మాతృ వాత్సల్యాన్ని చవిగొన్న తమకు ఆమె మృతివార్త అత్యంత విచారాన్ని కలుగచేసినదని, తాము శ్రీ బాగోలో కెండోళ్ళు వున్నప్పుడు శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు, శ్రీమతి రామాయమ్మగార్ల ఆతిథ్యాన్ని ఎంతో ఆదరముతో అందుకొన్నామని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలుపుతున్నారు.

శ్రీ గోపాలకృష్ణయ్య ఇంకా ఇలా అన్నారు: "స్వాతంత్ర్య పుద్యమములోను, ఆంధ్ర పుద్యమములోను శ్రీ నాగేశ్వరరావు గారి ధైర్య సాహసాలకు, ఔదార్యానికి ఆమె అన్నివిధాల తోడ్పడుటమేగాక వారిని కటువంటి సాహసకార్యాలకు ధర్మ కార్యాలకు శ్రీమతి రామాయమ్మ ఎంతో ప్రోత్సాహపరచేది. అర్నివిధాలా ఆమె ఆయనకు ఆదర్శ గృహిణిగా సేవచేసినది. ఆమె మృతికి నా సంతాపాన్ని, వారి కుటుంబానికి నాసానుభూతిని తెలుపుతున్నాను."

శ్రీమతి రామాయమ్మ మృతికి సంతాపం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 19: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి సతీమణి శ్రీమతి రామాయమ్మ దివ్యాణానికి విచార సూచకంగా మొన్న ఇక్కడ దుర్గాకళా మందిరం సినిమా థియేటరువారు మూడు ఆటలను నిలిపివేశారు.

స్థానిక ఆంధ్రపత్రిక కార్యాలయోద్యోగులు శ్రీమతి రామాయమ్మ నిర్యాణానికి గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

నవరాత్రి ఉత్సవాలు

మద్రాసు, అక్టోబరు 19: ఏకాంబ్రేశ్వర అగ్రహారంలో (మింటుస్ట్రీటు) శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు నిన్నటినుంచి నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. గడియారం శేషశాస్త్రి, కవిసామ్రాట్ మొదలైన కవులు, ఘంటసాల బాలమురళి కృష్ణ మొదలైన గాయకులు, సినీనటులు నాగయ్య, లింగమూర్తి మొదలైన వారు దినసరి కార్యక్రమాలలో పాల్గొంటారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

సోమవారం అక్టోబరు 21

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-20 సుప్రభాతం, 6-45 భక్తి రంజని: శంఖనటనం 6-55 సూక్తి ముక్తావళి 7-15 అంబేలా వెంకటేశన్ 8-15 దేశభక్తి గీతాలు 8-30 ఎస్. జి. రావు: వీణ 9-00 వాతావరణ సూచన.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 ఎస్. జి. రావు: వీణ 1-30 లలిత సంగీతం 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రసంగాంశం 6-20 విజయవిపంచి కదంబ కార్యక్రమము ప్రజా సన్నాహము రూపకము వైశాలి జీవితం ప్రసంగం 7-00 తెలుగులో వార్తలు 7-15 ఖ్యాతిగీత్ 7-30 హైదరాబాద్ బి వరె 8-55 నేటి ముఖ్యాంశాలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అలెగ్జాండర్ నాటిక రచన: వి. వీరరాజు 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 జ్ఞాన ప్రసూనాంబా స్తోత్రం: 7-30 ఎ వరె,

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసారసమాప్తి 1-00 కదంబం 10-40 గీతమంజరి.

(211.3 మీ 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 తురైయార్ రాజగోపాలశర్మ 7-15 సంగీత మాల 7-30 తాళవాద్య కచేరీ 7-50 సమయ తపాల్‌పెట్టి 8-00 శ్రోతలుకోరిన పాటలు 8-30 తిరుమగల్ సంగీతరూపకం 8-55 ఆంగ్ల ప్రసంగం 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 అలెగ్జాండర్ నాటిక 10-35 ప్రసార సమాప్తి: జనగణమన,

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 నవ రాత్రికృతి 7-00 మత్స్యగంధ పద్యం 7-05 వాద్యసంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 అయ్యగారి సోమేశ్వరరావు 8-00 మధురగీతం.

మ॥ 1-00 మాదర్‌నిగిస్తా 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన. 2-00 త. వా.;

సా॥ 5-30 బాలసుబ్రహ్మణ్యం: వీణ 6-00 విరామ సంగీతం 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-15 శెయిది కురుప్పగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా 7-30 రూపకం (తమిళం) 7-40 ఆం. ప్రసం. 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 వేణువు: క్లారినెట్ 9-0 కదంబం 9-15 రూపకము హిందీ 9-30 రంగభాయికీ రాజగోపాల్: వీణ 10-30 వాతావరణసూచన. ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 జ్ఞాన ప్రసూనాంబా స్తోత్రం: 7-30 ఎ వరె,

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసారసమాప్తి 1-00 కదంబం 10-40 గీతమంజరి.

(211.3 మీ 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 తురైయార్ రాజగోపాలశర్మ 7-15 సంగీత మాల 7-30 తాళవాద్య కచేరీ 7-50 సమయ తపాల్‌పెట్టి 8-00 శ్రోతలుకోరిన పాటలు 8-30 తిరుమగల్ సంగీతరూపకం 8-55 ఆంగ్ల ప్రసంగం 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 అలెగ్జాండర్ నాటిక 10-35 ప్రసార సమాప్తి: జనగణమన,

క్రీడారంగం

ఢిల్లీ ఫుట్‌బాల్ ఫైనల్లో సికిందరాబాద్ జట్టు

ఎమ్. ఆర్. సి. పై 5-3 గోలులతో గెలుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: నేడిక్కడ ఢిల్లీ క్లాత్‌మిల్స్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో సికిందరాబాద్ టీము ఐ. ఎమ్. ఐ. సెంటర్, వెల్లింగన్ జట్టు ఎమ్ ఆర్. సిని 5-3 గోలులతో ఓడించి ఫైనలు చేరుకొన్నది.

సెమిఫైనలులో వీరు పోటీపడడం ఇది రెండవసారి.

విరామ సమయానికి 2-0 గోలుల ఆధిక్యతలోవున్న ఎమ్. ఆర్. సి. రెండవ భాగంలో సికిందరాబాద్ ధాటిని తట్టుకోలేకపోయింది.

నేడే జరిగిన ఇంకొక సెమిఫైనలుమ్యాచీలో మైసూర్, పంజాబ్ పోలీసుజట్లు సమవుజ్జీలయినవి. ఎవ్వరూ ఒక్కగోలూ చెయ్యలేదు. పోటీకాలం పొడిగించిన ప్రయోజనం లేకపోయింది.

అనంతపురంపై నెల్లూరు విజయం

అంతర కళాశాల బాస్కెట్‌బాల్ పోటీలో

నెల్లూరు, అక్టోబర్ 16: 11 వ వేలీన అనంతపూరు యింజనీరింగ్ కాలేజి మైదానములో జరిగిన అంతర కళాశాల బాస్కెట్‌బాల్ తుదిపోటీలో, నెల్లూరు వి. ఆర్. కాలేజిజట్టు, అనంతపురం ఇంజనీరింగ్ కాలేజిజట్టుపై, 59-28 పాయింట్లతో ఓడించింది.

ఇంజనీరింగ్ కాలేజిజట్టు ఆటగాండ్రు మొదటనుండియు పట్టుదలగా ఆడుతూ వచ్చారు. మొదటి అర్ధభాగములో, వి. ఆర్. కాలేజిజట్టు 26, ఇంజనీరింగ్ కాలేజిజట్టు 16, పాయింట్లతో వున్నారు: రెండవ అర్ధభాగములో, వి. ఆర్, కాలేజిజట్టు ఆటగాండ్రయిన ఎన్. విజయకుమార్ రెడ్డి, రామమూర్తి, వడివడిగా బాస్కెట్లుచేసి, తమ జట్టుకు ఎక్కువపాయింట్లతో విజయము చేకూర్చారు. ఇంజనీరింగ్ కాలేజిజట్టులోని బి. వి. రత్నం నాయుడు, బి హైదరాబాదులు ప్రతిభావంతముగా ఆడినారు.

స్కోరు: నెల్లూరు వి. ఆర్. కాలేజి; 59 రామమూర్తి 16, విజయకుమార్ రెడ్డి, 15, శివరామరెడ్డి—14, సుభాన్—12, అనంతరావు—2.

అనంతపురం ఇంజనీరింగ్ కాలేజి 8 హైదరాబాదు 10, రత్నంనాయుడు—6; వెంకటాచలం—6, వెంకటేశ్వరరెడ్డి—4. ప్రభాకర్ రెడ్డి—2. శ్రీ వెంకటేశ్వర అంతరకళాశాల బాస్కెట్‌బాల్ పోటీలో నెల్లూరు వి. ఆర్. కాలేజిజట్టు వరుసగా మూడవ పర్యాయము విజయము చేపట్టింది.

ఈసారి మెక్సికోలో ఒలింపిక్ పోటీలు

బాడెన్-బాడెన్(జర్మనీ), అక్టోబర్ 18: 1968 లో ప్రపంచం ఒలింపిక్ పోటీలను మెక్సికోసిటీలో నిర్వహించేందుకు అంతర్జాతీయ ఒలింపిక్‌సంఘం నిర్ణయించింది. సంఘం ఛాన్సిలర్ శ్రీ ఓటోమేయర్ ప్రకటించారు.

1968 ఒలింపిక్స్ నిర్వహించేందుకు జరిగిన పోటీలో చేర్చేరు వగరాలు సంపాదించిన వోట్లవివరం:

మెక్సికో—30; డెట్రాయిట్—14 బాయన్స్ 12 బ్యూనస్ ఎయిర్స్—2.

అనంతపురంలో ఫుట్‌బాల్ పోటీ

అనంతపురం, అక్టోబర్ 18: మొన్న అనంతపురం ఇంజనీరింగ్ కాలేజి మైదానములో జర

పరిశోధనాలయాల నిర్వహణపద్ధతిమార్పు

శాస్త్రజ్ఞులశక్తి దేశానికి మరింత ఉపయోగపడేందుకు కృషి

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: జాతీయపరిశోధనాగారాలు, శాస్త్ర ప్రయోగశాలలు మరింత స్వతంత్రంగా వ్యవహరించేందుకు, సైంటిఫిక్ ఆఫీసర్లకు ఒకేతరగతి ప్రవేశపెట్టేందుకు శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనసమితి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

2000 మంది శాస్త్రజ్ఞులు పనిచేస్తున్న 28 జాతీయ పరిశోధనాగారాలలో పనిని క్రమబద్ధం, ఉత్తమం చెయ్యడం నిమిత్తం ఈ పర్యాలను తలపెట్టారు.

యువశాస్త్రజ్ఞులను మరింత ప్రోత్సహించడంద్వారా శాస్త్రజ్ఞుల శక్తిని సద్వినియోగపరచుకోవడం గురించి పరిశోధనా కేంద్రాలలో విశిష్టకార వినియోగధోరణులను అరికట్టడం గురించి శాస్త్ర పరిశోధనవంటి అలోచిస్తున్నట్లుకూడా అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

పరిశోధన గ్రాంటులు రూపంలోనేమి, ఫెలోషిప్ రూపేణానేమి విశ్వవిద్యాలయాలకు వసోయాన్ని రెట్టింపు చెయ్యడానికికూడా ఆలోచనలు జరుగుతున్నవి.

విశ్వవిద్యాలయాలలో పరిశోధనలకుగాను ఇప్పుడు 90 లక్షల రూపాయలు ఖర్చుపెట్టుతున్నది; 1500 ఫెలోషిప్‌లు యిస్తున్నది. ఇంకా విస్తృత ప్రాతిపదికపై సర్వాయం చెయ్యడం విషయమై విశ్వవిద్యాయగ్రాంటుల కమిషన్‌తో చర్చిస్తున్నది.

జిల్లాసశాస్త్ర, పారిశ్రామిక పరిశోధన సమితిసంస్థల నిర్వహణను మెరుగుపరచడానికి తానుచేసిన ప్రతిపాదనలపై సచివుడి డైరెక్టర్ జనరల్ డాక్టరు హుస్సేన్ జకీర్ జాతీయ పరిశోధనగారాల డైరెక్టర్‌లతో మూడురోజులపాటు చర్చలు జరుపనున్నారు. షెడ్యూల్‌లో అక్టోబరు 30వ తేదీనుంచి ఈ చర్చలు ప్రారంభమౌతవి.

మొత్తంగా గ్రాంటులుయిచ్చే పద్ధతిని అమలుపరచడంద్వారా, సర్వీసు నిబంధనలు క్రయవిధానాలు సులభతరం చెయ్యడంద్వారా జాతీయపరిశోధనాగారాలడైరెక్టర్‌లకు అదనపు అధికారాలు యివ్వాలని డాక్టర్ జకీర్ ఒక ప్రతిపాదన చేసివున్నారు.

ఇప్పటివరకు తొమ్మిది స్కేలులుకాక 4–5 మెరిట్ అంచెలతో 400–1900 రూపాయలస్కేలు అమలుపరచాలని, డైరెక్టరు తప్ప తక్కిన శాస్త్రశాఖ ఉద్యోగులను సైంటిస్టులుగాని, సైంటిఫిక్ ఆఫీసర్లుగాని వ్యవహరించాలనికూడా ప్రతిపాదించారు. శాస్త్రజ్ఞుల పనినిబట్టి వారికి ప్రమోషన్‌ను ప్రమేయం కమిటీ నిర్ణయిస్తుంది.

ఒకే స్కేలువుండడంవల్ల పరిశోధనారంగంలో శాస్త్రజ్ఞులను మరింత స్వేచ్ఛగా ఉపయోగించవీలవుతుందని అనుకొంటున్నారు.

సమర్థులైన శాస్త్రజ్ఞులకు ఇట్టి స్కేలు ఆకర్షణీయంగావుండగలదని సభ్యులలో ఒక విధమైన సమానత్వభావం వృద్ధిపొందగలదని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఇతర రంగాలకు పోకుండావుంచేందుకు కూడా వీలవుతుందని భారతశాస్త్రజ్ఞులసంఘం జాతీయ శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనసమితికి లోగడ సూచించివున్నది.

16 మంది మంత్రుల నియామకం చెల్లదు

యు. పి. విధానసభ సభాపతి తీర్పు

లక్నో, అక్టోబరు 17: ఈ 14 వతేదీన 11 మంది మంత్రులు, ఐదుగురు ఉపమంత్రులు స్వీకరించిన ప్రమాణం చెల్లనేరదని ఉత్తరప్రదేశ్ విధానసభ సభాపతి శ్రీ మదన్‌మోహన్‌వర్మ నేడు తీర్పు చెప్పారు.

ఈ మంత్రులు ఉపమంత్రులు పాటవద్ద తిలో ప్రమాణ స్వీకారం చేసినందువల్ల మంత్రులుగా వ్యవహరించే వీలులేదని ఆయన స్పష్టం చేశారు.

గవర్నరు ఈ మంత్రులచేత చేయించిన ప్రమాణం 1963 రాజ్యాంగ (16 వ సవరణ) చట్టానికి అనుగుణంగా సవరింపబడలేదని శ్రీ వర్మ పేర్కొన్నారు.

రాజ్యాంగం సవరింపబడిన దరిమిలా రూపొందిన నూతన పద్ధతిని అనుసరించి మంత్రులు దేశవైశ్యత సక్యత సాధించడానికికూడా ప్రమాణం చెయ్యవలసి ఉంది.

పార్లమెంటు రూపొందించిన ఆ రాజ్యాంగ బిల్లుకు అక్టోబరు 14 వ తేదీకి పూర్వమే రాష్ట్రపతి ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి, అక్టోబరు 2 వ తేదీన ప్రమాణ స్వీకారం చేసిన మరో నలుగురు ఇతరులు ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించక పూర్వం ప్రమాణం స్వీకరించారు కాబట్టి వారు మంత్రులుగా వ్యవహరించజాలరు.

సభపతి తీర్పు మూలంగా 16 మంది మంత్రులచేత తిరిగి ప్రమాణస్వీకారం చేయించవలసిన అవసరం ఏర్పడింది. ఇందునిమిత్తం గవర్నర్ శ్రీ బిశ్వనాథ్‌దాస్‌ను భువనేశ్వర్‌నుంచి రప్పించేందుకు ప్రత్యేక విమానం పంపే ఏర్పాట్లు జరిగాయి.

బ్రిటిష్ ప్రభుత్వం నుంచి 533 లక్షల రూపాయలు భారత ప్రభుత్వానికి ఇవ్వడానికి సంబంధించిన ఒడంబడికపై ఈ నెల 16 వ ఢిల్లీలో బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్ బూత్, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి శ్రీ వి. గోవిందన్ నాయర్ సంతకాలు చేశారు.

బియ్యం, ధాన్యం నిల్వలకు కొత్త గరిష్ఠ పరిమితి

అత్యావసర పదార్థాల చట్టంక్రింద పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఉత్తరువు

కలకత్తా, అక్టోబర్ 18: ఉత్పత్తిదారులు, వ్యాపారస్తులుతప్ప తదితరులెవరూ 50 మణుగులకుమించి బియ్యంగానీ, ధాన్యంగానీ నిలవచేయరాదని బెంగాల్ ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. ఇదివరకు 300 మణుగుల వరకూ నిల్వచేసుకోవటానికి వీరికి అవకాశంవుంది.

అత్యవసర పదార్థాల చట్టాన్ని అనుసరించి ఈరాత్రి జారీచేయబడిన ఉత్తరువు ప్రధానంగా గ్రామస్థులకు వర్తిస్తుందనీ, గ్రామాలలో చాలామంది ఒకవిధానికిగానీ కొన్ని మాసాలకుగానీ కావలసిన ధాన్యాదులను నిలవచేసి వుంచుకోవటం పరిపాటి అనీ, ఇకమీదట వారంతా 50 మణుగుల పైచిలుకు ధాన్యాదులు నిలవ చేసుకోవాలంటే అనుమతిపత్రాలు పొందాలనీ ఒకఉద్యోగి వివరించారు.

పోతే చమక అంగళ్ళద్వారానూ, మామూలు జిల్లాలోనూ బియ్యం మణుగు ఒకటికి 32 రూపాయలు, 36 రూపాయలు చొప్పున అమ్మబడుతున్నందున నగరంలోనూ, ఇతరత్రానూ కూడా పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి వర్తమానాలు అందాయి.

ముఖ్యమంత్రి పి. సి. సేన్‌కూడా కలకత్తాలోనూ, పరిసరాలలోనూ బియ్యం ఈ ఉదయం నుంచీ మామూలుగా దొరుకుతున్నవన్నారు. వర్తకులు అంగీకరించిన ధరకు బియ్యం అమ్ముతున్నారనీ, అవసరమని కోచినచోట్ల పోలీసు బందోబస్తు సమకూర్చబడిందనీ, గత రెండు రోజులలోపలె నేడు దుకాణాలముందు జనం పెద్దగా బారులుదీరి నిలబడటం కనిపించలేదనీ కూడా ఆయనన్నారు. చవన్ దుకాణాలు మరి 200 ఏర్పాటు అయినవనీ, ఇప్పుడు రాష్ట్రంలో మొత్తం 12,200 చవక దుకాణాలు వున్నవనీ అన్నారు. ఇప్పుడు 85 అక లమందికి రేషన్‌కార్డులు వున్నవనీ, సోమవారం నాటికి మరి 10 లక్షలమందికి అవి పంచిపెట్ట బడతాయనీ కూడా శ్రీ సేన్ అన్నారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, అక్టోబరు 18: పౌరుషోండేషన్ ప్రతినిధి శ్రీ డగ్లస్ ఎల్స్మె రు వారి భార్య ఉదయం రాజభవన్‌లో దిగారు.

SIM-SIM PADLOCK

బలమునకు, భద్రతకు



ఓరియంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్
5, ఒకాలా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ 20

Interads

ముస్లిములవలసపై పాక్ ఆరోపణల ఖండన

సమితికికూడా పాక్ ఫిర్యాదు: త్వరలో భారత్ సమాధానం

న్యూఢిల్లీ, అక్టోబరు 18: కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖని అనుకొనివున్న భారత్ అధీన ప్రాంతంనుంచి ముస్లిములను వెళ్ళగొట్టడానికి, ఒక సరిహద్దు గ్రామాన్ని వశంచేసుకోడానికి భారత్ ప్రయత్నిస్తున్నదని పాకిస్తాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ఖండించారు. దుష్టాశయాలతో పాకిస్తాన్ అట్టి ఆరోపణలు చేస్తున్నదన్నారు.

పాకిస్తాన్ ఆరోపణకల వత్రం కరాచీలోని భారత హైకమిషనర్ కార్యాలయంలో అందజెయ్యబడినట్లు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్ ప్రతిపత్తిని పూర్తిగా మార్చివేసేందుకు భారత్ ప్రయత్నిస్తున్నదనికూడా పాకిస్తాన్ ఆరోపించిందట. అందుకు ఆ లేఖలోనే నిరసన తెల్పారటకూడా.

పాకిస్తాన్ ఉత్తరం ఇంకా యిక్కడకు చేరలేదు. జమ్మూ కాశ్మీర్ ప్రతిపత్తి గురించి భద్రతా మండలికూడా పాకిస్తాన్ లేఖపంపింది. భారతప్రభుత్వం త్వరలోనే సమాధానం పంపనున్నట్లు తెలుస్తున్నది.

సదర్ ఇరియాసర్ ప్రతిపత్తిని గవర్నర్‌గా పునర్నిర్ణయించడం, పార్లమెంటుకు సభ్యులు ఎన్నిక సరాసరి జరిపించడం జమ్మూ కాశ్మీర్ ప్రతిపత్తిని మార్చివేయడమే అవుతుందని పాకిస్తాన్ వాదిస్తున్నది.

తూర్పు పాకిస్తాన్ గవర్నర్ శ్రీ అబ్దుల్ మోమెన్‌ఖాన్ ఢాకానుంచి ఒకప్రకటనచేస్తూ సరిహద్దు రాష్ట్రాలైన అస్సాం, త్రిపురల నుంచి ముస్లిములను తరిమివేయడంపై ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు వెడుతున్నదన్నారు.

పాకిస్తాన్‌లో అమలు అవుతున్న ప్రాథమిక ప్రజాస్వామ్యాన్ని అయన బలపరిచి ప్రతిపక్షవారి రెండునాల్కల వ్యవహారాన్ని ఖండించారు.

భారత్‌పై భుట్టో అక్రమారోపణలు

కాశ్మీర్‌లో దుర్రాక్రమణ తలపెట్టినదట

లండన్, అక్టోబర్ 18: పాశ్చాత్య రాజ్యాలు చేసిన ప్రత్యేకసహాయం ఆసరాచూసుకొని కాశ్మీర్‌లో భారత్ దుర్రాక్రమణ చర్యలకు దిగవచ్చునని తాము అభిప్రాయపడుతున్నామని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేడిక్కడ పేర్కొన్నారు.

కాశ్మీర్ ప్రాంతంలోని ఒక గ్రామాన్ని కైవసం చేసుకొనేందుకు భారతప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నదని పాకిస్తాన్‌నుంచి చేసిన ఒక వార్తపై విలేకరుల గోష్ఠిలో శ్రీ భుట్టో ప్రస్తావించి గ్రామాలనుంచి వస్తున్న శరణార్థులు కల్లోలాలు రెచ్చగొట్టుతున్నారన్నారు.

చైనా-భారత్ సంఘర్షణ

తాత్కాలికప్రధాని శ్రీ బట్లర్‌తోను, ఇతర మంత్రులతోను ప్రస్తుత పరిస్థితి గురించి, ముఖ్యంగా చైనా-భారత్ సరిహద్దు సంఘర్షణగురించి చర్చించినట్లన్నారు.

బ్రిటిష్‌మంత్రులుఏమైనా హామీలిచ్చారా? అని ప్రశ్నించగా తామేమీ కోరడంలేదని, మిత్రులు కాబట్టి తమ పరిస్థితి నివేదించామని అన్నారు.

తగు సమయంలో చైనాతో సంప్రదింపులకు భారత్ అంగీకరించగలదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు. పాకిస్తాన్ ఈహామీ నమ్మదనో, పాశ్చాత్యరాజ్యాల ఓటులు నమ్మదనో కాలమే నిర్ణయించగలదన్నారు.

చైనా సరిహద్దులకు భారత్‌ను పెట్టనికోట చెయ్యాలని పాశ్చాత్యరాజ్యాలు అభిమతంగా తెలియజేశారు. అయితే భారత్‌కు అటువంటి ఉద్దేశంలేదు, ఏ రక్షణ వ్యవస్థలోను చేరక ప్రాక్పశ్చిమ రాజ్యవర్గాలకుంటి సిద్ధేపంగా సహాయం పొందుతూవున్నదని అన్నారు.

చైనా పాకిస్తాన్‌ల ఒప్పందాలు పాకిస్తాన్ పాశ్చాత్య రాజ్యాల ఒప్పందాలకు విరుద్ధమైనట్టివి కావని ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. చైనాతో పాకిస్తాన్ రహస్య ఒప్పందం కాని, సైనిక ఒడంబడిక కాని చేసుకోలేదన్నారు.

చైనాతో రక్షణ ఒప్పందం చేసుకొనే ఉద్దేశమేదైనా పాకిస్తాన్‌కు వున్నదా? అని ప్రశ్నించగా "ఏమో రేపటి సంగతి ఎలా వుంటుందో ఎవరు చెప్పగలరు? అయినా మీరిప్పు అనవసర ఊహాగానాలు చెయ్యవంటిమరి" అని భుట్టో జవాబిచ్చారు.

భారత్‌నుంచి దాడిజరుగ గలదని పాకిస్తాన్ ఎందుకు ఆందోళన పడారి? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ పాశ్చాత్యరాజ్యాలు వార్తాపత్రికల రాతలద్వారా రష్యాదుపై దాడి జరుగ గలదని భీతి చెందుతున్నట్లుకనా అని అన్నారు. పాశ్చాత్యదేశాలు తమ అభిప్రాయాన్ని పెంపొందించుకొన్న పిదపనే పాకిస్తాన్‌ను దుర్రాక్రమణ ప్రమాదం లగ్గనదన్నారు.

కెయిరోలో పాక్ రాయబారి ప్రసంగం

భారత్ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 17: కెయిరోలోని పాకిస్తాన్ రాయబారి శ్రీ దహ్లావీ భారతదేశాన్నిగూర్చి ఈ మధ్య పత్రికావిలేఖరుల గోష్ఠిలో చేసిన విమర్శ, "రాయబారుల నడవడికకు" పూర్తిగా విరుద్ధంగా వున్నదని భారత విదేశాంగశాఖ ప్రతిని ఒకరు వ్యాఖ్యానించారు.

ఆ ప్రసంగం అసమంజసంగాను, తలతిక్కగాను, విపరీతంగాను కూడా వున్నది అన్నారు.

ఈ విషయంలో భారతదేశం అభిప్రాయం ఏమిటో, కెయిరోలోని భారత రాయబారి ఆరబ్ రిపబ్లిక్ విదేశాంగశాఖకు తెలియజేశారని గూడా ఈ ప్రతినిధి చెల్లడిచేశారు.

పాక్ రాయబారి శ్రీ దహ్లావీ మొన్న మంగళవారంనాడు కెయిరో పత్రికా విలేఖరుల గోష్ఠి పెట్టి భారతదేశం అంతరంగిక అంతర్జాతీయ విధానాలను తీవ్రంగా విమర్శించారు.

స్కూల్ ఫైనల్ తరగతుల టీచర్లకు బహుమతులు

ఫలితాలనుబట్టి ఇవ్వడానికి గుంటూరుజిల్లా పరిషత్తు నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, సెప్టెంబరు 16: పంచాయతీ సమితులు ఆర్థిక పరిస్థితిని పెంపొందించుటకు ఇంటిపన్ను, వృత్తిపన్నులమీద సర్‌ఛార్జి విధించటం సమంజసమాకాదా అనే విషయంపై ఇక్కడ శ్రీ కాసు వెంగళరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన గుంటూరుజిల్లా పరిషత్ సాధారణ సమావేశంలో చాలసేపు చర్చ జరిగింది. ఈ విషయాన్ని పంచాయతి సమితులకు వదిలిపెట్టటానికి తీర్మానించారు. శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, పుతుంబాక శ్రీరాములు, చక్రధర్, మక్కువ మోహనరావు మొదలగువారు ఈ చర్చలో పాల్గొన్నారు.

వేటపాలెం పరిసర గ్రామాలకు వేటపాలెం పురపాలకసంఘం ఏర్పాటు చేయాలి అనే అంశంపై కొంత జనసంఖ్య దాటిన మేజర్ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలియచేయబడింది.

శ్రీ బి. సాంబిరెడ్డిగారు చేయు జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారి చిత్రపటావిష్కరణను అంగీకరిస్తూ ఆ చిత్రపటాన్ని జిల్లా పరిషత్ హాలులో ఆవిష్కరించటానికి తీర్మానించారు.

1962–63 జిల్లా పరిషత్ పరిపాలనా రిపోర్టును ఆమోదిస్తూ తీర్మానించారు.

1962–63 సం॥లో గుంటూరుజిల్లాలో ద్విరీతి పంచవర్ష ప్రణాళికా నిర్వహణను సమీక్షించారు.

గుంటూరుజిల్లా పరిషత్ హైస్కూళ్లలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణులైన పాఠశాలలో ఆ క్లాసు టీచర్లకు ఒక్కొక్కరికి రు 200 లు లెక్కన పారితోషికం, నూటికి 80 శాతం ఉత్తీర్ణులైన పాఠశాలల్లో ఆ క్లాసు టీచర్లకు ఒక్కొక్కరికి ఒక్క అడ్వాన్సు ఇంక్రిమెంటు మంజూరుచేస్తూ తీర్మానించారు.

భద్రతామండలి

సమితి కార్యాలయం, అక్టోబరు 18: భద్రతామండలి సభ్యులుగా బొలీవియా, ఐవరీకోస్ట్ వేడు ఎన్నిక అయాయి. మరొక స్థానానికి ఎన్నికలో చకస్లోవేకియాకు మాలేసియాకూ పోటీపడింది. రెండింటిలో దేనికీ రావలసిన మూడింట రెండువంతుల మెజారిటీ రాలేదు.

స్వాతంత్ర్య పరిరక్షణ సమరము నిరంతరాయముగా కొనసాగవలసినదే. దీనిలో మన పట్టుదల ఏమాత్రము సడలినా స్వాతంత్ర్యానికి క్షేమముగా ఆపద సంభవిస్తుంది.

—జవహర్‌లాల్ నెహ్రూ

"ఎంతటి మహత్తర త్యాగాలను చేయవలసినా, ఈ సమరము ఎన్నాళ్ళు కొనసాగినా, ఎన్ని కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చినా మాతృదేశ స్వాతంత్ర్యాన్ని, సమగ్రతను పరిరక్షించుతామనే మన దేశప్రజల స్థిరనిశ్చయాన్ని నేను పునరుద్ఘాటిస్తూన్నాను.

దేశ ప్రజలలో ఐక్యతను, దేశపు శక్తిని పెంపొందించడానికి స్థిర నిశ్చయముతో కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తూన్నాను."

(అక్టోబరు 20 జాతీయ ఐక్యతా దినమువాడు ఫినుకొనవలసిన ప్రతిజ్ఞ)

జాతీయ ఐక్యతలోనే మన శక్తి ఇమిడివున్నది

DA 63/F16

ప్రపంచ శాంతికి జర్మనీ సమస్య పరిష్కారం ముఖ్యం

బాన్ కొత్తప్రధాని ఎర్హార్డ్ ప్రకటన

బాన్, అక్టోబర్ 18: ప్రపంచంలో ఉద్రిక్తతలను తొలగించేందుకు గల సావకాశాలను పరిశీలించే లక్ష్యంతో అమెరికారాష్ట్రాల మధ్య సమాలోచనలు కొనసాగుతూవుండటం అవసరమని పశ్చిమ జర్మనీ కొత్త ప్రధాని డాక్టర్ లడ్విగ్ ఎర్హార్డ్ అన్నారు.

ప్రధాని పదవిని స్వీకరించినమీదట బుండెస్టాగ్ (పార్లమెంటు)లో మొదటిసారి తమ ప్రభుత్వం అనుసరించే విధానాన్ని ప్రకటిస్తూ ప్రపంచకూటాలు రెండింటిమధ్య సంప్రదింపులు జర్మనీ సమస్యా పరిష్కారానికి వినియోగపడాలనికూడా ఆయన అన్నారు.

ప్రాతిపదిక హక్కులపట్ల పరస్పర గౌరవం ఆధారంగా సోవియట్ యూనియన్ తన సాధారణ సంబంధాలు నెలకొల్పుకోవటానికి తాము నిరంతరకృషి చేస్తారనికూడా శ్రీ ఎర్హార్డ్ అన్నారు.

శ్రీ ఎర్హార్డ్ ఈ ప్రకటన చేయటానికి 2 గంటలసేపు పట్టింది. మరొక యుద్ధాన్ని నివారించటానికి సార్వత్రిక నిరాయుధీకరణ మొక్కటే ఖచ్చితమైన మార్గంగా కనిపిస్తుందనీ, ఆ నిరాయుధీకరణం క్రమక్రమంగామాత్రమే సాధ్యమవుతుందనీ, ఆయన అన్నారు. ఆపరిష్కృతంగా ఉండిపోయిన జర్మనీ సమస్యపైకి ప్రపంచదృష్టిని మరలే విధంగా ఆకర్షించాలనీ, ప్రపంచంలో ఉద్రిక్తతకు ప్రధాన కారణాలలో ఈ సమస్య ఒకటనీ, ఇది పరిష్కారంకాకుండా వుండిపోతే ఉద్రిక్తతలను తొలగించటంసాధ్యంకాదనీ శ్రీ ఎర్హార్డ్ అన్నారు.

అయితే జర్మనీ విభజనకు స్థిరపరిచే చర్యనుగానీ, సోవియట్ ఆక్రమణ క్రింది జర్మనీ ప్రభుత్వానికి అంతర్జాతీయ పరిగణను ప్రాప్తింపజేసే చర్యనుగానీ తాము ఎంతమాత్రం ఆమోదించబోమన్నారు.

జర్మనీ ఏకంగా వుండటంకంటే విభక్తమై వుండటమే తమకు ప్రయోజనకరమన్న పాలపాటు అభిప్రాయమే ఈనున్నవట్ల సోవియట్‌వైఖరికి ఆధారంగా వున్నదనికూడా ఆయన అన్నారు.

ప్రపంచరాజ్య సమితిలో తనకు సభ్యత్వం లేకపోయినా పశ్చిమజర్మనీ ఆసమితి ఆశయాలనూ, సిద్ధాంతాలనూ బలపరుస్తున్నదని కూడా ఆయన అన్నారు.

వర్తమానదేశాలకు నపాయం గురించి ప్రస్తావిస్తూ 1964–వ సంవత్సరపు బడ్జెట్ ఇందులో కొన్ని పద్దులను చూపించని శ్రీ ఎర్హార్డ్ అన్నారు.

రిక్రూట్‌మెంట్

హైదరాబాద్, అక్టోబరు 18: ఈనెల 30,31 తేదీలలో కడప రవాణా బంగాళా వద్ద సైన్యము, నౌకాదళములోకి జవాన్లు చేర్చుకుంటారు. సైన్యము, నౌకాదళములో చేరదలచినవారు రిక్రూటింగ్ బృందాన్ని సంప్రదించవలెను.

ఇండోనేషియా పరిస్థితి

ఇండోనేషియా ఆరోపణ

జకార్తా, అక్టోబర్ 18: మలేషియా ఇండోనేషియా సరిహద్దు రాష్ట్రాలైన అస్సాం, త్రిపురల నుంచి ముస్లిములను తరిమివేయడంపై ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు వెడుతున్నదన్నారు.

పాకిస్తాన్‌లో అమలు అవుతున్న ప్రాథమిక ప్రజాస్వామ్యాన్ని అయన బలపరిచి ప్రతిపక్షవారి రెండునాల్కల వ్యవహారాన్ని ఖండించారు.

భారత్‌పై భుట్టో అక్రమారోపణలు

కాశ్మీర్‌లో దుర్రాక్రమణ తలపెట్టినదట

లండన్, అక్టోబర్ 18: పాశ్చాత్య రాజ్యాలు చేసిన ప్రత్యేకసహాయం ఆసరాచూసుకొని కాశ్మీర్‌లో భారత్ దుర్రాక్రమణ చర్యలకు దిగవచ్చునని తాము అభిప్రాయపడుతున్నామని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేడిక్కడ పేర్కొన్నారు.

కాశ్మీర్ ప్రాంతంలోని ఒక గ్రామాన్ని కైవసం చేసుకొనేందుకు భారతప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నదని పాకిస్తాన్‌నుంచి చేసిన ఒక వార్తపై విలేకరుల గోష్ఠిలో శ్రీ భుట్టో ప్రస్తావించి గ్రామాలనుంచి వస్తున్న శరణార్థులు కల్లోలాలు రెచ్చగొట్టుతున్నారన్నారు.

చైనా-భారత్ సంఘర్షణ

తాత్కాలికప్రధాని శ్రీ బట్లర్‌తోను, ఇతర మంత్రులతోను ప్రస్తుత పరిస్థితి గురించి, ముఖ్యంగా చైనా-భారత్ సరిహద్దు సంఘర్షణగురించి చర్చించినట్లన్నారు.

బ్రిటిష్‌మంత్రులుఏమైనా హామీలిచ్చారా? అని ప్రశ్నించగా తామేమీ కోరడంలేదని, మిత్రులు కాబట్టి తమ పరిస్థితి నివేదించామని అన్నారు.

తగు సమయంలో చైనాతో సంప్రదింపులకు భారత్ అంగీకరించగలదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు. పాకిస్తాన్ ఈహామీ నమ్మదనో, పాశ్చాత్యరాజ్యాల ఓటులు నమ్మదనో కాలమే నిర్ణయించగలదన్నారు.

చైనా సరిహద్దులకు భారత్‌ను పెట్టనికోట చెయ్యాలని పాశ్చాత్యరాజ్యాలు అభిమతంగా తెలియజేశారు. అయితే భారత్‌కు అటువంటి ఉద్దేశంలేదు, ఏ రక్షణ వ్యవస్థలోను చేరక ప్రాక్పశ్చిమ రాజ్యవర్గాలకుంటి సిద్ధేపంగా సహాయం పొందుతూవున్నదని అన్నారు.

చైనా పాకిస్తాన్‌ల ఒప్పందాలు పాకిస్తాన్ పాశ్చాత్య రాజ్యాల ఒప్పందాలకు విరుద్ధమైనట్టివి కావని ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. చైనాతో పాకిస్తాన్ రహస్య ఒప్పందం కాని, సైనిక ఒడంబడిక కాని చేసుకోలేదన్నారు.

చైనాతో రక్షణ ఒప్పందం చేసుకొనే ఉద్దేశమేదైనా పాకిస్తాన్‌కు వున్నదా? అని ప్రశ్నించగా "ఏమో రేపటి సంగతి ఎలా వుంటుందో ఎవరు చెప్పగలరు? అయినా మీరిప్పు అనవసర ఊహాగానాలు చెయ్యవంటిమరి" అని భుట్టో జవాబిచ్చారు.

భారత్‌నుంచి దాడిజరుగ గలదని పాకిస్తాన్ ఎందుకు ఆందోళన పడారి? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ పాశ్చాత్యరాజ్యాలు వార్తాపత్రికల రాతలద్వారా రష్యాదుపై దాడి జరుగ గలదని భీతి చెందుతున్నట్లుకనా అని అన్నారు. పాశ్చాత్యదేశాలు తమ అభిప్రాయాన్ని పెంపొందించుకొన్న పిదపనే పాకిస్తాన్‌ను దుర్రాక్రమణ ప్రమాదం లగ్గనదన్నారు.

హనుమాన్ జంక్షన్‌లో పంచదార ఫ్యాక్టరీ

హనుమాన్ జంక్షన్, అక్టోబరు 19: హనుమాన్ జంక్షన్‌లో పంచదార ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుంటే మాజినీడు, గన్నవరం తాలూకాల రైతులకు ఎంతో లాభంకలుగుతుందని, ఇందుకుగాను రెండుతాలూకాల రాంగ్రెస్ అభ్యర్థులు సమావేశాలు జరిపి రుపిరంధలు నాయకత్వాన్ని నేరుపించి కృషిచేస్తే మంచిదనీ రాష్ట్ర సమితిశాఖ మంత్రి శ్రీ ఎం. ఎల్. అప్పారావు సలహాయిచ్చారని తెలుస్తోంది.

హనుమాన్ జంక్షన్‌లో పెద్ద పంచదార ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే పూనుకుని పూనుకుంటున్నారు కాబట్టి ఇప్పుడు కూడా శ్రీ అప్పారావు సలహా యిచ్చినట్లు తెలుస్తోంది.

అల్లరి రౌడీలు సమావేశం జరుపుతున్నారనే సమాచారం వున్నది. (స్వ. వి)

నేడే చూడండి

ప్లాజా, బ్రాడ్వే మరియు ఉమ

మదరాసు

రోజూ మూడు ఆటలు

శ్రీకృష్ణార్జునుల వెయ్యము, నియ్యము, కయ్యము "నభూతో నభవిష్యతి" అన్నట్లుగ పరమనిధితంగా నిర్మింపబడి చేరాది ప్రజల ఆదరాభిమానములు అందుకొనుచున్న మహోన్నత పౌరాణిక చిత్రరాజము.

శ్రీకృష్ణార్జున యుద్ధం

(తమిళం)

డైరెక్టరు: శ్రీ K. V. రెడ్డి, B.A.(HONS)

నటీనటులు:

* ఎ. నాగేశ్వరరావు * బి. సరోజాదేవి * ఎన్. టి. రామారావు * ఎస్. వరలక్ష్మి * గుమ్మడి * సురభి బాలసరస్వతి మొదలగువారు

మద్రాసు రిలీజు: శ్రీ లక్ష్మి ఫిలింస్, 7, ప్రాస్పెక్ట్ జోసఫ్ స్ట్రీట్, మద్రాసు–1. ఫోను: (P. P.) 24675

మర్ఫీ రేడియో

మోడలు టియు 0298
6-వాల్వులు · ఆల్-వేవ్ · 3-బ్యాండు · ఎసి/డిసి.
మరియు: మోడలు టియు 0299 4 వాల్వులు · డ్రై బ్యాటరీ (ధర బ్యాటరీ మినహాయింపు)
ధర: అఖిల భారత (మహారాష్ట్ర కాక) రూ. 220.00 కేవలం ఎక్సైజు డ్యూటీతో కలుపుకొని సేల్సుటాక్సు తదితర స్థానిక పన్నులు అదనం.

murphy radio

మర్ఫీ రేడియో మీ గృహమునకే అనందాన్నిస్తుంది!

NAS 33163



బ్రిటానియా

గోల్డెన్ పఫ్

బ్రిటానియా వారే ప్రత్యేకంగా తయారుచేసే యీ గోల్డెన్ పఫ్ బిస్కట్లు తాజాగా కరకరలాడుతూ వుండి పుష్టినిచ్చును. కాఫీ, టీ, త్రాగేటప్పుడు సేవించుటకు అనువైనవి. జామ్, వెన్న, జున్నులతో కూడ సేవించవచ్చును. రుచి చూడండి — నోట్లో కరిగిపోతాయి. నేడే కొనండి. కమ్మగా రుచిగా వుండే యీ తాజా బ్రిటానియా గోల్డెన్ పఫ్ బిస్కట్లను సేవించి ఆనందించండి.

బ్రిటానియా బిస్కట్లు

JWTBC 3910

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్నామ సం॥ అధిక కార్తిక శుద్ధ తదియ

1963 సం॥ అక్టోబరు 20 ఆదివారం ఆ॥ తదియ రా. 1-32; విశాఖ ప. 1-17; వర్జ్యం సా. 5-48 ల 7-36 కు.

శు॥ చవితి అక్టోబరు 21 సోమవారం పో॥ చవితి తె. 4-11; అనూరాధ సా. 4-25 వర్జ్యం రా. 10-42 ల 12-31 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ అధిక కార్తిక శుద్ధ తదియ ఆదివారం

మాక్మిలన్; హోం

బ్రిటన్‌లో ఏడేళ్ల పాటు అవిచ్ఛిన్నంగా సాగిన హెరాల్డ్ మాక్మిలన్ ప్రభుత్వం పరిసమాప్తమైంది. మాక్మిలన్ సిఫార్సుపై బ్రిటిష్ ప్రధానిగా లార్డ్ హోంను ఆహ్వానించి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాణి కోరడంతో, నాయకుని ఎన్నికసమస్యపై ఎనిమిది రోజులుగా కన్సర్వేటివ్ పార్టీలో చెలరేగుతున్న రభస కూడా ఇంతటితో అంతమైపోయింది.

బ్రిటన్ చరిత్రలో మాక్మిలన్ హయాం ఒక విధంగా చిరస్మరణీయమైనది. శాంతి సమయంలో ఇన్నేళ్లు నిరాఘాటంగా ప్రధాన మంత్రిత్వం వహించిన వ్యక్తి ఇప్పటికి ఈయన ఒక్కరే. గ్రీష్మ యజ్ఞ దండయాత్రలో పరాజయంతోపాటు ఘోర పరాభవాన్ని కూడా పొంది, ప్రపంచ దృష్టిలో బ్రిటిష్ ప్రతిష్ఠ అట్టడుగుకు కృంగిపోయిన పరిస్థితిలో ఆంధోని ఈడెన్ స్థానే ప్రధానమంత్రిత్వాన్ని స్వీకరించి ఆ ప్రతిష్ఠను పునరుద్ధరించగలిగిన గౌరవం ఈయనకే దక్కింది. తన ఏడు సంవత్సరాల పరిపాలనలో, బ్రిటన్ ఆర్థిక పరిస్థితిని చక్కబరచడమే గాక, అంతర్జాతీయమైన అనేక క్లిష్ట సమస్యల పరిష్కారానికి తోడ్పడిన ప్రతిభాశాలి. ఎన్ని కష్టాలు వచ్చినా పట్టుదలగా ఎదుర్కొని సాధించడం ఆయన సహజ గుణం.

ఇప్పుడు మాక్మిలన్ స్థానే ప్రధాన మంత్రిత్వం వహిస్తున్న లార్డ్ హోం విశేషమైన పరిపాలనానుభవంగల వ్యక్తే అయినప్పటికీ, ప్రధానమంత్రిగా నెగ్గుకురాగల ప్రతిభా సామర్థ్యాలు ఏమాత్రం ఉన్నవో, ఆయన ఎంతవరకు రాణించగలరో చెప్పలేం. ఆయన లార్డ్స్ సభలోనివారు. లార్డ్ శాలిస్‌బరీ తరువాత గత 68 ఏళ్లుగా లార్డ్స్ సభకు చెందిన వారు ప్రధానమంత్రి అవడం యిదే ప్రథమం. లార్డ్ హోం 1960లో విదేశాంగ మంత్రి అయినప్పుడే పలువురు మొహం చిట్లించడాన్ని బట్టి ఇప్పుడు ఈయన ప్రధానమంత్రిత్వాన్ని దేశం ఎంతవరకు హర్షిస్తుందో, రానున్న ఎన్నికలలో ఇది ఏమాత్రం పార్టీ విజయానికి తోడ్పడుతుందో తెలియదు. ఇది పార్టీకి సంబంధించినంతవరకూ, లార్డ్ హోం నాయకత్వం మాక్మిలన్ సిఫార్సునుబట్టి బలవంతంగా రుద్దబడిన దేగాని పార్టీలో బహు సంఖ్యాకుల ఆమోదాన్ని గ్రహించి చేసిన నిర్ణయం కాదు. న్యాయంగా ఈ పదవి రిచర్డ్ బట్లర్‌కు సంక్రమించ వలసింది. చిరకాలంగా అనేక కన్సర్వేటివ్ ప్రభుత్వాలలో మంత్రిగా ఉంటూ, ప్రధాన మంత్రి అవడానికి అర్హతలు సమకూర్చుకున్న వ్యక్తి. ఆంధోని ఈడెన్ వైదొలగినప్పుడే బట్లర్ కావచ్చునని అనుకున్నారు. కాని ఆయనను ప్రక్కకు నెట్టి మాక్మిలన్‌కు అవకాశమిచ్చారు. ఈసారికూడ ఆయనను త్రోసిరా జనడం జరిగింది. కన్సర్వేటివ్ మనస్తత్వానికి విరుద్ధమైన అభ్యుదయ భావాలు పొడగట్టుతున్నవనే అనుమానంతో బట్లర్‌నూ, పార్టీలో మధ్యతరగతివారిని కూడగట్టుకు రాలేడని లార్డ్ హెయిల్‌షాను, అనుభవం లేనిపిన్నవయస్కుడని రెజినాల్డ్ మాడ్లింగ్‌ను పార్టీలోని అధిక సంఖ్యాకులు వరించలేదు. ఈ పరిస్థితిలో, ప్రధాన మంత్రిత్వం తనకక్కరలేదని పోటీకి దూరంగా నిలచిన లార్డ్ హోంను రాజీమార్గంగా మాక్మిలన్ నిర్ణయించక తప్పలేదని అనుకోవలసివస్తుంది. మిగతా రాజకీయ పక్షాలలో మాదిరి సరాసరి ఎన్నిక పద్ధతి అనుసరించినట్లయితే మాక్మిలన్ సిఫార్సుకు అవకాశముండేదే కాదు. కాని కన్సర్వేటివ్ పార్టీలో వివిధవర్గాలవారు చేరి అభ్యర్థుల బలాబలాలను అనధికారికంగా అంచనా వేసుకోవడం మినహా ఎన్నిక పద్ధతి లేనందున వచ్చిపడ్డచిక్కు ఇది. ఎవరి బలం ఎంతో నికరంగా తెలియనందున, పోటీ దారులలో ప్రతి ఒక్కరూ తమకు తగినంత బలం ఉండి కూడా మాక్మిలన్ జోక్యంవల్ల నాయకత్వం చేపట్టలేక పోయామని అనుకోవడం సహజం. కాగా రెండు సార్లు నాయకత్వం నిరాకరింపబడి పరాభవానికి గురియైన బట్లర్, ఆయన అనుయాయులు ఎలా సహించి ఊరుకోగలరో, హెయిల్‌షాను, మాడ్లింగ్‌లు లార్డ్ హోంను నాయకుడుగా అంగీకరించి ఎంతవరకు సహకరించగలరో ముందుముందుగాని తెలియదు. పార్టీ సమైక్యంగా, ఎన్నికలలో పాల్గొనవలసిన ఈ తరుణంలో ఈ విభిన్న వర్గాల వారిని కూడగట్టుకుని నడ్పుతూ తన నాయకత్వాన్ని స్థిరపరచుకోవడంలోనూ, ఎన్నికలలో పార్టీకి విజయాన్ని సాధించడంలోనూ లార్డ్ హోం ఎంతో చాకచక్యాన్ని ప్రదర్శించవలసిఉంది.

గ్యాస్ పైప్‌లైన్లు

సంవత్సరాంతంలోగా ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 19: ఎంతో కాలంనుంచి ఎదురుచూస్తున్న 10 మెగావాట్ల శక్తిగలిగిన రెండు గ్యాస్ టర్బయిన్‌లు అమెరికానుండి మెన్న మద్రాసులేవు చేరినట్లు ఇక్కడికి అందిన వర్తమానము ద్వారా తెలుస్తున్నది.

రాష్ట్రంలో ఏర్పడిన విద్యుచ్ఛక్తి కొరతను తగ్గించుటకుగాను వీనిని అమరుస్తారు. వీటిని రైళ్లలో 15 రోజులలో హైదరాబాద్‌కు తీసుకొని వస్తారు. అమర్చుటకు ఒకనెల పట్టవచ్చును. సంవత్సరాంతములోగా ఈటర్బయిన్‌ల ద్వారా విద్యుచ్ఛక్తి పుట్టగలదని భావిస్తున్నారు.

విద్యుచ్ఛక్తి కూటమి

దక్షిణాది రాష్ట్రాల విద్యుచ్ఛక్తి కూటమిని ఏదిమునా ఏర్పాటు చేయుటకై రాష్ట్ర ప్రభుత్వము అంగీకరించలేదని తెలియ చేయవలసి వున్నదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కోరుతున్నారు. మొదట్లో దీనికి ఆంధ్రప్రభుత్వము అంగీకరించలేదని చెప్పివున్నారని, రాష్ట్రంలో ఉత్తరభాగము ఒడిస్సాలోను, దక్షిణ భాగాలు దక్షిణాది రాష్ట్రాలతోను కలుపబడ్డారని అన్నారని, చివరకు అది ఏదిమునా రూపొందదోయన్నదీ రాష్ట్రానికి ఏవిధమైన లాభము కలిగించనున్నదీ తెలియ జేయాలని శ్రీ గోపాల కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

డాక్టర్ అడినోవర్ పదవీ విరమణ

87 ఏళ్ల వయోవృద్ధుడు డాక్టరు కోనార్డ్ ఎడినోవర్ తమ పశ్చిమ జర్మనీ ప్రధాన మంత్రిపదవికి రాజీనామా ఇచ్చారు. 1949 లో పశ్చిమజర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ అవతరించినప్పటినించి అడినోవర్ ప్రధానమంత్రిగా వ్యవహరిస్తున్నారు. సామాన్య దృష్టికి దీనిలో అంతగా విశేషం కనిపించక పోవచ్చును గాని, దీనికి చాలా గొప్ప ప్రాముఖ్యమున్నది. అక్టోబరు 16 వ తేదీన జర్మన్ పార్లమెంటు లండ్స్‌టాగ్ ఎర్‌హార్డును కొత్త ప్రధానిగా ఎన్నుకొన్నది. ఆయన గత ఆరు సంవత్సరాలనించి ఉప ప్రధానిగా వ్యవహరిస్తున్నారు. ఇంతకుముందు పాయన ఆర్థిక మంత్రి. చాలా దేశాలలో ప్రధాన మంత్రి హోదా అంటే ఎంతో ప్రాముఖ్యం ఏర్పడుతుంది. ప్రస్తుత పశ్చిమ జర్మనీ రాజ్యాంగం ప్రజాస్వామ్య ప్రాతిపదికమీద నిర్మించారు. అంతేకాదు. పశ్చిమ జర్మనీలో ఎంతో వికేంద్రీకరణం జరిగింది. అయినా జర్మనీలో కొత్త ప్రధాన మంత్రి ఎన్నిక కెంతయినా ప్రాముఖ్యమున్నది. పశ్చిమ జర్మనీ సంప్రదాయాన్ని బట్టి చూస్తే ప్రధానమంత్రిపదవి అత్యున్నతమయినది. రాజ్యాంగ పట్టంమాత్రం ప్రధాని విధానం నిర్ణయిస్తారని మాత్రమే సూచిస్తున్నది.

డాక్టర్ కోనార్డ్ ఎడినోవర్ చాలా ఖచ్చితమయిన మనిషి. ఆయన మాట కిక తిరుగుండడానికి వీలులేదు. అత్యంత సరళంగా జీవించే రైన్‌లాండ్ ప్రాంత వ్యక్తి. సహచరమంత్రు లందరికి ఆయనంటే హడలు. పశ్చిమ జర్మనీ ప్రధానికి ప్రత్యర్థులంటే లక్ష్యంలేదు. కమ్యూనిస్టు వ్రవంచంతో ఆయన కెడతెగని వైరుధ్యం. అది ఎంత వరకు వెళ్లిందంటే ఇటీవల ఒక రాజకీయ వేత్త ఈ విషయమై వ్రసంగిస్తూ, 'పశ్చిమ జర్మనీకి ఒక విశిష్టమయిన స్థాన మున్నదిగాని నిధానమేలేదు' అని అన్నారు.

87 ఏళ్ల వయస్సున్నా, డాక్టరు ఎడినోవర్ రాజకీయ జీవితం అప్పుడే సమాప్తమయిపోయిందని చెప్పడానికి వీలులేదు. వచ్చే మార్చిదాకా జర్మనీ క్రిస్టియన్ సోషల్ డెమోక్రటిక్ పక్షం నిర్ణయం ప్రకారం ఆయన దానికి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. అప్పుడు ఆ పార్టీ సాంవత్సరిక సమావేశం జరుగుతుంది. అప్పుడయినా తమరి అధ్యక్ష పదవిని నిలబెట్టుకోవడంకోసం ఆయన ఎన్నెన్ని ప్రయత్నాలయినా చేయగలరు. ఇంతేకాదు. పశ్చిమ జర్మనీ పార్లమెంటు భవనంలో ఆయన కొక పెద్ద ఆఫీసు కూడా ఉంటుంది. అక్కడినించి ఆయన కొత్త ప్రధాని డీగాల్‌తో తగినంత సన్నిహితంగా వ్యవహరిస్తున్నారో, లేదో జాగ్రత్తగా పరిశీలించగలరు. అవకాశమున్నప్పుడు 'తమ రాజకీయానుభావాల' రచన కొనసాగించగలరు.

కులాసా మనిషి

అయితే ఇప్పుడు ప్రజలదృష్టి అంతా ప్రస్తుతం ప్రధాని డాక్టర్ ఎర్‌హార్డ్‌మీద ప్రసరించగలదు. డాక్టర్ కోనార్డ్ ఎడినోవర్ తన మాట కెక్కడా తిరుగుండకూడదనే ధోరణి మనిషి. రోమన్ కాథలిక్. భోగాల జోలికే పోని నియమాలి. ఆయన స్థానంలో వస్తున్న డాక్టర్ ఎర్‌హార్డ్ కులాసా మనిషి. బవేరియా ప్రాంతానికి చెందిన ప్రొటెస్టంట్ మతస్థుడు. పొగ తాగడం, మద్యపానం ఆయన కలవాటే. సరళంగా జీవించినా, జీవితంలో భోగాలక్కరలేదనే వ్యక్తి కాదు. 'మారువేషంలో ఉన్న హిండెన్‌బర్గ్ స్థానం వంగా ఉన్న ఒక కొత్తమనిషి ఆక్రమించుకున్నాడని పశ్చిమ జర్మనీ ప్రజానీకంలో ఈ విషయమై ఒక ఛలోక్తి బయలుదేరింది.

డాక్టర్ ఎర్‌హార్డ్ అర్థశాస్త్రంలో ప్రొఫెసర్. ఇంజనీరింగ్‌లో కూడా పట్టా పుచ్చుకున్నారు. పైగా 'పశ్చిమ జర్మనీలో మహత్తర రాజకీయ సంఘటన' అన్న సుప్రసిద్ధ గ్రంథం కూడా రచించారు. అయితే ఆయనకి ప్రచారంమీద ఇష్టమున్నా గ్రంథరచనకు సంబంధించిన ఘనతమీద అంతగా మమకారం లేదు. ఇటీవల ఆయనదర్జీ కోటు బొత్తాములు కొంత వెనక్కి నెట్టాలని అంటే డాక్టర్ ఎర్‌హార్డ్ ఇష్టపడక 'దీనినిబట్టి ప్రజలు నా బరువు తగ్గిపోయన్నదని అపోహపడగలరు. అలాగ మార్చవద్దు' అని నిషేధించారు. ప్రస్తుతానికి ఆయన సుఖంగా జీనిస్తూ, కులాసాగా కాలం గడుపుతున్నారు. అయినా తమ పక్షానికి 1965 లో జరిగే ఎన్నికలలో సామ్యవాది విల్లీబ్రాంట్‌కన్న అత్యధిక విజయం చేకూర్చగలరని క్రిస్టియన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ వర్గాలకు గట్టి నమ్మిక కలిగిస్తున్నారు.

గడిచిన నూరేళ్లలోను జర్మనీలో బిస్మార్క్, హిట్లర్‌వంటివారు ప్రధాని పదవి నిర్వహించారు. వారితరువాత డాక్టర్ ఎర్‌హార్డ్ ప్రధాని పదవి నిర్వహిస్తున్నారంటే కొంత సిద్ధార్థంగానే ఉంటుంది. జర్మనీలో చాలా మంది ప్రముఖుల పూర్వులలాగే డాక్టర్ ఎర్‌హార్డ్ పూర్వులు కూడా చాలా చిన్న తరహా వర్తకులు. ఆయన తండ్రి ఒక చిన్న బవేరియా నగరంలో ఉడుపుల వర్తకుడు ఆయన తల్లి కార్మిక కుటుంబానికి చెందినది. 50 ఏళ్లదాకా ఎర్‌హార్డ్ ఒక గొప్ప వ్యక్తి కాగలరన్న సూచనలేవీ కనిపించలేదు. 1914 లో జరిగిన మహాయుద్ధంలో ఆయన కాళ్లకు గాయాలు తగిలి కొంత అవిటితనం కూడా వచ్చింది. ఆయన ఆ సమయంలో నాజీ ఉపాధ్యాయుల సంఘంలో చేరడానికి నిరాకరించారు. అందుచేత 1940 ప్రాంతంలో తాను స్వయంగా డించుకొన్న సామ్రాజ్యమీదనే ఆధారపడవలసి వచ్చింది. అధ్వస్థవశాత్తు ఆ సమయంలో ఆయన్ని నిర్బంధించి ఉరి తీయలేదు. దీని కంతగా పెద్ద కారణ మేమీ లేదు. ఆ యుద్ధంలో ఓడిపోయిన తరుణంలో జర్మనీ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి ఆయన ఒక ప్రణాళిక రూపొందించారు. అంతే!

యుద్ధకాలంలో ఏ విధమయిన అవాదు 'లేకపోవడంవల్ల ఆ తరవాత జర్మనీని కొంతవరకు ఆక్రమించుకొన్న అమెరికనులు ఆయన అన్ని విధాల అర్హుడని గుర్తించారు. 1948 లో బవేరియాలో ఆర్థికమంత్రిగా డాక్టర్ ఎర్‌హార్డ్‌ని నియమించడం జరిగింది. ఆ తరువాత ఆయన జర్మనీని ఆక్రమించు కొన్న మిత్ర రాజ్యాలు విధించిన కొన్ని చట్టాలు ఎత్తివేశారు. ఈ చర్యవల్ల ఆయనకు పదవీచ్యుతి సంప్రాప్తించవలిసినదే. అది తన జీవితంలో ఎన్నుకోవలిసిన దివసమనీ, అప్పటినించి తమ ఆర్థిక సూత్రాలు ఆచరణలో పెట్టడం ప్రారంభించామని ఆయన ఆ తరవాత ఒకసారి అన్నారు. ఆపైన ఆయన జీవితంలో గొప్పగా చెప్పుకోగలిగిన రోజు ఈ సంవత్సరంలో ఏప్రిల్ 23 వ తేదీ. ఆనాడు పశ్చిమ జర్మనీ పార్లమెంటు పార్టీ సభ్యులు ఆయన్ని ప్రధానమంత్రిగా నామినేట్ చేశారు.

సముజ్జ్వల చరిత్ర

ఇక డాక్టర్ ఎర్‌హార్డ్ ఏవిధంగా వ్యవహరిస్తారో అని అనేకులు ఊహాగానాలు చేస్తున్నారు. డాక్టర్ ఎడినోవర్ ఇంతకాలంనించి ఖచ్చితంగా పాశ్చాత్య రాజ్యాలతో మైత్రి పాటించారు. ఫ్రాన్స్‌తో చెమిలి పెంపొందించేసి కమ్యూనిస్టు ప్రభుత్వాల యెడల ఎడతెగనివైమనస్య ధోరణి అవలంబించారు. ఇందువల్ల నిరంతరంగా ఎంతో గొప్పగా అమెరికా సహాయం అభించింది. దానివల్ల జర్మనీ స్థాయి బాగా పెరిగింది. డాక్టర్ ఎడినోవర్ సాధించిన గొప్ప విజయం ఇదే. ఇలాగే డాక్టర్ ఎర్‌హార్డ్ కూడా ఘన విజయాలెన్నో సాధించారు. పశ్చిమజర్మనీలో ఆయన అధికారానికి రాకపూర్వం ప్రజలు రోజుకి 15 వందల కాలంపోయేదనే ఆధారపడ్డారు. ఆపైన 14 సంవత్సరాలు గడిచిన తరవాత ప్రజానీకంభాగ్యభోగ్యాలతోతులతూగుతున్నారు. పశ్చిమ జర్మనీ ఇప్పుడు మిగిలిన ఏ ఇతర దేశంకన్నా ఎక్కువగా విదేశ కార్మికులకు పని చెప్తుతున్నది.

ఎర్‌హార్డ్ సదని స్వీకరించిన సమయానికి జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బ తిన్నది. ఇప్పుడు పశ్చిమ జర్మనీ వాణిజ్య రంగంలో అగ్రగామి దేశాలలో మూడవది. పారిశ్రామిక మౌన్నత్యంతో ప్రపంచ ప్రముఖ దేశాలలో రెండవది. 1950 నించి పశ్చిమ జర్మనీ ఎగుమతులు ఏడు రెట్లు ఎక్కువగా—అంటే 42 బిలియనల రూపాయల వరకు పెరిగింది. ఉత్పత్తి కూడా యుద్ధాత్పూర్వంకన్నా దాదాపు మూడురెట్లెక్కువగా పెరిగింది. గంతా పశ్చిమ జర్మనీకి 19.8 బిలియన్ల రూపాయల వరకు బంగారు చలామణీ ద్రవ్యాల నిలవలుకూడా పెరిగాయి. రెండు ప్రపంచ యుద్ధాలలో పాల్గొన్న పశ్చిమజర్మనీ, ప్రమాదరోపా కంటటికి పెద్ద సైన్యం సమాయత్తం చేసింది. దీనితో నాలుగు దేశాలకు ప్రత్యేకంగా అణ్వాయుధాలుండాలన్న డీగాల్ అభిప్రాయం కూడా ఆయనకి నచ్చదంలేదు. అయితే పాశ్చాత్య రాజ్యాల ఏకీకృత సమ్మేళనంతోనే పశ్చిమ జర్మనీ భవిష్యత్తు ముడిపడి ఉన్నదన్న డాక్టర్ ఎడినోవర్ అభిప్రాయంతో ఆయన ఏకీభవిస్తున్నారు. ఐరోపా వివిధ ఆత్మరక్షణ దృష్టికన్న ఆంతరంగిక దృష్టికన్న బాహ్య విస్తరణమే మంచిదని డాక్టర్ ఎర్‌హార్డ్ అభిప్రాయం. అయితే ఆ వివిధ నిర్మాణ పరిపూర్తికి ఆయన అంగీకరిస్తున్నారు. జర్మనీ వాణిజ్యంలో మూడింట రెండు వంతులు ఐరోపా వివిధలో చేరిన రాజ్యాలతోనే కొనసాగుతున్నది. అందువల్లనే ఆయన బ్రిటన్‌లో చేరాలని పట్టుపడుతున్నారు. జనరల్ డీగాల్‌లాగకాక, డాక్టర్ ఎర్‌హార్డ్ వివిధలో చేరిన దేశాలతో అత్యంత సులభ వాణిజ్య పద్ధతు లవలంబించాలని అభిప్రాయపడుతున్నారు.

పశ్చిమ జర్మనీ సర్వదా సోవియట్ రష్యాతో సామరస్య ప్రయత్నాలకోసం సంసిద్ధంగా ఉండాలని విదేశాంగశాఖ మంత్రి ష్రోడర్ అభిప్రాయ పడుతున్నారు. విదేశాంగ విధానంలో డాక్టర్ ఎర్‌హార్డ్ బహుశః దానితో ఏకీభవించవచ్చును. పాశ్చాత్య రాజ్యాలతో మైత్రి, ఆయన రష్యాతో చెలిమి కోసం అమ్మివేయవచ్చునని, ఒక కొత్త లుకర్నో సంధి సృష్టించవచ్చునని కొందరు భయపడుతున్నారు. కాని దీనికి ఆధారమేమీ లేదు. ఆధమం తూర్పు ఐరోపాలో వాణిజ్యాకాశాల పరిశీలనలో కూడా ఆయన జర్మనీలో ఇతరు లందరికన్న తక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు.

డాక్టర్ ఎర్‌హార్డ్ ఇటీవల 'ది ఎకనమిక్స్ ఆఫ్ సక్సెస్' అని ఒక పుస్తకం రచించారు. దాని పీఠికలో ఆయన ఈ మాటలు వ్రాశారు. 'విశాలమయిన ఐరోపా ఏకీకరణ సాధనలోగాని, అమెరికాతో సౌహార్ద సాధనలోగాని మనం చేసే ప్రయత్నాలలో ఎవ్వరివల్ల, దేనివల్ల సంకోచించము. భయపడము.'

క్రిస్టీన్, జనరల్ డీగాలుల విషయంలోను, తమ దేశంలోగల ప్రతిపక్షుల విషయంలోను, బహుశః ఆ ప్రకటన డాక్టర్ ఎర్‌హార్డ్ రాజకీయ విధానంగా రూపొందవచ్చును. —'స్టేట్స్‌మన్' నుండి.]



మాజీ - ఛాన్సలర్
డాక్టర్ అడినోవర్.



కొత్త ఛాన్సలర్
డాక్టర్ ఎర్‌హార్డ్.

శ్రీ

ఇ. బి. బ్రూక్

విజయవాడ పురపాలక ప్రాథమిక పాఠశాలలు

కనీస సౌకర్యాలలోపం: పట్టణ ప్రధానోపాధ్యాయుల సదస్సులో వెల్లడి

విజయవాడ, అక్టోబరు 16: ప్రాథమిక పాఠశాలలలో బోధనకు కావలిసిన కనీస బోధనోపకరణములను, పాఠశాలల్లో మంచి నీటి వసతి, తరగతులకు మధ్య అడ్డుగోడలు ముఖ్యమైన ఏర్పాట్లను వెంటనే చేయవలసినదని పురపాలక సంఘాన్ని కోరుతూ ఈ పట్టణ పురపాలక ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సదస్సు తీర్మానించింది.

విజయవాడ మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుల, యూనియన్ కార్యదర్శి సభ్యుల సదస్సు యిచ్చట ఆంధ్ర రత్న భవనంలో తేదీ 13 న యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. శామ్యుల్‌గారి అధ్యక్షతను జరిగింది. సదస్సులో విజయవాడ మునిసిపాలిటీ క్రింద వున్న 64 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మునిసిపల్ టీచర్సు యూనియన్ ప్రముఖులు పాల్గొన్నారు. విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ఎడ్యుకేషన్ కమిటీ, స్కూల్ ఇన్‌స్పెక్షన్ కమిటీ సభ్యులైన శ్రీయుతులు డా॥ యస్. నరసింహారావు, డా॥ యం. విశ్వపతిరావు, పోసిన అచ్చయ్యమ్మ, పోసిన చిన్న, బొట్టా కొండలరావు, జి. ప్రాంతీ నమ్మగారలు సదస్సుకు హాజరై చర్చలో పాల్గొన్నారు.

మునిసిపల్ టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ శంకరకృష్ణమూర్తి చర్చ ప్రారంభించుతూ ప్రాథమిక పాఠశాలలు చేటిలోను నడుస్తున్న బోధనోపకరణములు, ఉపాధ్యాయులు కూర్చొనటానికి కుర్చీలు, విద్యార్థులు కూర్చొనటానికి బెంచీలు లేవని, చాలా పాఠశాలలు క్రిక్కిరిసిన గదులలో తరగతులు వుంచబడుతున్నవని, మునిసిపాలిటీ స్వంత భవనము లోనే తరగతికి, తరగతికి మధ్యను విభాగములు లేక క్లాసులన్నిని గందరగోళ పరిస్థితిలో వుంటున్నవని, కనీస సౌకర్యాలయిన యూరినల్సు, మంచి నీటి సదుపాయములుకూడ కొన్ని పాఠశాలలో లేవని, యిచ్చిన్ని ఉపాధ్యాయులలో బోధనాశక్తిని కుంటింపచేస్తున్నవని, ఉపాధ్యాయులు విద్యగరపటం లేకపటం సరిగాదన్నారు.

వలుపురు ప్రధానోపాధ్యాయులు. సక్రమమైన బోధన జరుపుటకు వారు చేస్తున్న కృషిని, అందులో వారు ఎదుర్కొంటున్న అనేక ప్రతిబంధకాలకుగురించి సోదాహరణలతో వివరిస్తూ సత్వరచర్యలు తీసుకోవాలన్నారు.

ఎడ్యుకేషన్ కమిటీ, స్కూల్ ఇన్‌స్పెక్షన్ కమిటీ సభ్యులు శ్రీయుతులు డా. యస్. నరసింహారావు, డా. యం. విశ్వపతిరావు, పోసిన చిన్న, పోసిన అచ్చయ్యమ్మగారలు మాట్లాడుతూ సమావేశములో చర్చించబడిన అనేక విషయములు చాలా యుచితమయినవని; ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి, సక్రమ విద్యా బోధనకు అవసరమైన కనీస సౌకర్యములు వెంటనే కలిగించటానికి తాము కృషిచేయుచునని, ఉపాధ్యాయులస్థితిని మెరుగుపరచటానికి గృహనిర్మాణసమస్య, సహకారసంఘాల్సులాంటి విషయంలోకూడ పరిశీలనజరిపి తగిన విధంగా సహాయం అభించటానికి కృషిచేయగలమని హామీ నిచ్చారు.

లేఖలు

మైదుకూరు బస్సుస్టాండు

అయ్యా,

కడపజిల్లాయందు మైదుకూరు పెద్దబస్సు ట్రాఫిక్ సెంటరు. ప్రతిరోజు దాదాపు వంద బస్సులు యిటునుండి అన్ని ప్రాంతాలకు పోతూ వస్తూ యున్నవి. ఇనిగాక లారీలు, కార్లు, యాత్రికులతో పోవు యితర బస్సులు కొన్ని వందల సంఖ్యలో పోతూ వస్తూ యున్నవి. ఇంత పెద్ద బస్సులు కూడలి ఆంధ్రప్రదేశ్‌నందు మరొకటి బహుశా లేకపోవచ్చు. మైదుకూరు మేజరు పంచాయతీ కార్యస్థానము. బస్సుస్టాండు ఏర్పాటుచేస్తే పాలీనా పదిలేల ఆదాయము పంచాయతీకి లభిస్తుంది. ఇందు కనువగు స్థలము దొరకక యీ ఆదాయాన్ని యిన్ని రోజులుగా కోల్పోతున్నారు.

గత రెండు సంవత్సరాలుగా బస్సుస్టాండు నిర్మాణానికై పంచాయితీ తీవ్ర కృషిచేస్తూ, గవర్నమెంటు పోరంబోకు భూమినందు—0—63 సెంట్ల భూమిని పంచాయతీకి అప్పగించాలని కోరి, అనేకతూర్లు తత్సంబంధమైన అధికారులను కలుసుకొని విన్నవించుకొన్నాము. కడకు సంవత్సరక్రితం గౌ. పంచాయతీరాజ్ శాఖామాత్యులు శ్రీమత్రి చెన్నారెడ్డి యిక్కడికి విచ్చేసిన సందర్భంలో స్వయంగా యీ విషయాన్ని విన్నవించుకొన్నాము. వెంటనే వారు జిల్లా కలెక్టరుగారికి చెప్పి పంచాయతీ కోరిన మేరకు బస్సుస్టాండు నిర్మాణానికి స్థలాన్ని యివ్వమన్నారు. కాని, సంవత్సరం కావస్తున్నా రెవెన్యూ అధికారులు రిఫరెన్సులు కోరడమే గాని స్థలాన్ని పంచాయతి వశము చేయలేదు. దీనివల్ల పంచాయతీకి వచ్చే పదిలేల రూపాయలు ఆదాయము కోల్పోవడము జరుగుతున్నది. పంచాయతీకు స్వయం నిర్వహణాధికారమని, ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ అని చెప్పే వాక్యాలు సత్యాలకు చాలా దూరమనిపిస్తున్నది. ఆచరణలో అధికార కేంద్రీకరణ అనటమే సమంజసంగా ఉన్నది.

గావున అధికారులు పంచాయతీ వ్యవహారాల్లో చేస్తున్న యీలాంటి ఆలస్యాలను తొలగించి పంచాయతీరాజ్ వ్యవస్థను విజయవంతం చేయడానికి ప్రభుత్వం పూనికతో కృషిచేయవలసినదిగా కోరుతున్నాను.

గుంటి సుబ్బరాయుడు
(పంచాయితీ మెంబరు, మైదుకూరు)

* * *

ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికల ప్రకటనలలో ఏది నిజము?

అయ్యా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల విషయమై ముఖ్యమంత్రి ఢిల్లీనుంచి వచ్చి చేసిన ప్రకటన కాంగ్రెసు లభ్యర్థులు మైసూరుపర్యటనకువెళ్లుతూ హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయములో చేసిన ప్రకటన పత్రికలలో చదివి, ఏదినిజము, ఎవరిది అబద్ధము అని ప్రజలు, కాంగ్రెసు వాదులు సంభ్రమిస్తున్నారు. అసత్య ప్రకటనలు చేయడము కాంగ్రెసు నాయకులకు సరియైన పద్ధతియేనా యని ప్రజ అనుకొనుచున్నారు. కామరాజ్ పథకముద్వారా సంస్థను పటిష్ఠముచేసి అనేకవిధి తొలగించవలయునని చెప్పి ఉపయోగాయకులు ఒకరి పై ఒకరు దేవ్వేరు విధములుగ ప్రకటనలు చేయడమువలన, క్రమశిక్షణ పాటించినట్లు లేదు. అభిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పినది ఉగాదికనుకయని, ఆయనపై ముఖ్యమంత్రి ఏమన్నా వివరడము సరియైన పద్ధతికాదు. కాంగ్రెసు అభ్యర్థులనికి ముఖ్యమంత్రి ఎంతవరకు గౌరవ మిచ్చుచున్నది ప్రజలు అర్థము చేసుకొనుచున్నారు. ఏమైనప్పటికి ఆంధ్రకాంగ్రెసు ఎన్నికల వ్యవహారములో సంస్థ అభివేత అయిన నారి ప్రకటనలు నిలుకుయిన్నవలెనా? లేక సంస్థకు సంబంధములేక పార్టీ నాయకుడైన వారి ప్రకటనకు విలువ యివ్వవలయునా యని కాంగ్రెసువాదులు తికమక పడుచున్నారు. ఏదో ఒకటి ఏమైన ప్రకటన తెలుపకపోయిన ఉపయోగాయకుల ప్రకటనలు అవసరమైనవి ప్రజానిశ్చయము పోగొట్టుకొనగలరని మనవి చేయుచున్నాము.

—వై. వి. సుబ్బయ్యనాయుడు,
—కె. యు. దివ్యన్న.
[కర్నూలు జిల్లా కాంగ్రెసు సభ్యులు]



పాడి కేంద్రం మనిషి వాకిట్లో పాలసీసా పెట్టిపోయాడు.

హెన్రీ దానిని భద్రంగా లోపలకి తెచ్చాడు.

"మా బాబే! నాకు సహాయంచేసి పెడుతున్నావా!!" తర్వాత సంబరపడింది.

కాని ఆ ప్రయోజకుడు అందరితో పూరుకుండాలా! సీసామాత...

ఆంధ్రపత్రిక - ఆదివారం అక్టోబరు 20 1963

అసాధారణ పరిస్థితిలో వినియోగానికిగాను మోస్కో—వాషింగ్టన్‌ల మధ్య రేడియో "హెరిటైజ్ లింక్" కొత్తగా ఏర్పాటుచేశారు. మాస్కోలోని ఈ యంత్రాన్ని నడుపుతున్న సోవియట్ నిపుణుడు వి. ఎం. నోసికోవ్‌ను ఈ చిత్రంలో చూడవచ్చు. మాస్కో—వాషింగ్టన్‌ల మధ్యదూరం 7100 మైళ్లు. ఈ యంత్రంమీద సమిషానికి 64 పదాలు చొప్పున ప్రసారం చేయవచ్చు.

వర్ధమాన దేశాలు: గ్రామీణాభివృద్ధి

శ్రీ రాస్టా అమెరికా విదేశాంగ విధాన రచనా మండలి అధ్యక్షులు. ఇదివరలో అనేక అమెరికన్, బ్రిటిష్ విశ్వ విద్యాలయాలలో ఆచార్యులుగా పనిచేశారు. ఆర్థిక విదేశాంగ వ్యవహారాలగురించి పలు గ్రంథాలురచించారు.

ప్రపంచంలో ఆర్థికాభివృద్ధి కోసం కృషిచేస్తున్న దేశాల అనుభవాలను పరిశీలించినట్లయితే ఆర్థిక అసమానత అనే గడ్డు సమస్య ప్రతిచోటా ముఖ్యంగా కనపడుతుంది. అంకెలను బట్టి చూచినప్పుడు ఒక దేశం బస్తీ ప్రాంతాలలోనూ, గృహనిర్మాణ రంగంలోనూ అభివృద్ధి సాధించినట్ల, ఇంకా పురోగమిస్తునట్టు కనపడవచ్చు. అయితే జాగ్రతగా పరిశీలించి చూచినట్లయితే ఇట్లా అభివృద్ధి కనపడిన దేశాలలో కూడ గ్రామ ప్రాంతాల స్థితి శూన్యంగా కనపడుతుంది. అంటే ఆర్థికాభివృద్ధి దేశం అంతటా సమంగా లేదని తెలుస్తుంది.

ఒక దేశపు అభివృద్ధి సాధనలో వ్యవసాయానికి, గ్రామీణ ప్రాంతాలకీ ఉన్న ప్రాముఖ్యత ఏమిటో దీనినిబట్టి మన దృష్టికి వస్తుంది. వర్ధమాన దేశాల పరిస్థితిని చూచినప్పుడు నేర్చుకొనవలసిన పాఠం ఏమిటి ? ఈ సమస్యను గ్రహించి దాని పరిష్కారానికి కృషి చేస్తే పదేళ్లలో కోట్లాది ప్రజానీకపు జీవిత పరిస్థితి మెరుగవుతుంది. లేకపోతే దైన్యంగానే ఉంటుంది.

మనం నిత్యాధికంగా ఎదుర్కొనవలసిన ముఖ్య సమస్య అభివృద్ధిని సాధించి నగటు తలసరి ఆదాయం ఒక క్రమ పద్ధతిలో పెరుగుతూ ఉండటానికి సరిపోయిన పెట్టుబడి రేటు తగ్గకుండా చూచుకొంటూ ఉండటం మాత్రమే కాదు. అంతకంటే ముఖ్య సమస్య ఆర్థికాభివృద్ధి దేశంలో అన్ని ప్రాంతాలలో సమంగా ఉండేట్టు చూడటం ఎక్కడో కొన్ని దేశాల విషయంలో తప్పితే ఈ లోపం సాధారణంగా కనపడుతుంది. బస్తీ ప్రాంతాలు ముందుగా అభివృద్ధిని చూస్తుంటవి. గ్రామ సీమలు వెనుకబడి ఉంటవి.

మొత్తంమీద చూస్తే కనబడే పరిస్థితి ఇదే. ఒక ప్రక్క సిరి, సౌభాగ్యాలతో నిత్య కళ్యాణం పచ్చతోరణంగా కనపడే ప్రాంతాలు, మరొకవైపు ఎదుగుబొదుగు లేకుండానో, లేదా అంటీ అంటని అభివృద్ధి ఫలితాల కోసం అర్రులు చాస్తూనో ఉండే గ్రామీణ ప్రాంతాలు ఒకే దేశంలో ప్రక్క ప్రక్కన కనపడుతుంటవి. స్థూలంగా పరిస్థితి ఇది

శ్రీ

డబ్ల్యు. డబ్ల్యు. రాస్టా

గ్రామీణ అభివృద్ధికి కృషి చేయటమంటే సమాజంలో వెనుకబడి ఉన్న ప్రజానీకం వల్ల విద్యుక్తధర్మాని నిర్వహించటం మాత్రమే కాదు. మొత్తం సమాజపు అభివృద్ధి పెంపుదల తగ్గకుండా నిలబెట్టటానికి కూడా ఇది ముఖ్యావసరం. ముఖ్యంగా ఒక దేశపు పారిశ్రామికాభివృద్ధి నిలిచిపోకుండా పురోగమిస్తూ ఉండాలంటే గ్రామ సీమలలో అభివృద్ధి సాధించటం అవసరం.

అభివృద్ధి ప్రక్రియ తొలి దశలో వ్యవసాయం వలన జరగవలసిన పనులు ముఖ్యమైనవి మూడు ఉన్నవి.

మొదటిది : జనాభా పెరగటం అనేది అరికిలేదే. కనుక పెరుగుతున్న జనాభాకు వారిసంత ఆహారాన్ని చేకూరు వ్యవసాయ రంగం లభింప చేయగలగాలి.

రెండవది : వ్యవసాయేతర రంగపు అభివృద్ధికి నిర్వహణ పెట్టుబడిగా వ్యవసాయ విస్తరణ అవసరం. అంటే పరిశ్రమలకు ముడి సరుకులను లభింప చేయాలి. ఎగుమతుల ద్వారా విదేశీ ద్రవ్యార్జనం వ్యవసాయం వల్ల జరగాలి.

ఇక మూడవది : వ్యవసాయాదాయం పెరిగితే ఇతర రంగాల అభివృద్ధికి అది ఉద్దీపనకారిగా ఉపకరిస్తుంది. ఎట్లానంటే: రైతుల ఆదాయం పెరిగినప్పుడు వారు రసాయనిక ఎరువులు, వినిమయదారు వస్తువులు వగైరాలను ఎక్కువగా కొనడం చేయగలుగుతారు. ఇందువల్ల ఈ రకం ఉత్పత్తులకు మార్కెట్లు విస్తరిల్లుతుంటవి. అన్నిటికంటే ముఖ్యమైనది పన్నుల రూపేణా ఎక్కువ చెల్లించ గలుగుతారు. ఇది ప్రభుత్వాదాయానికి చాల ముఖ్యం.

వ్యవసాయ రంగానికీ, పారిశ్రామిక రంగానికి మధ్యగల ఈ ఉజ్జ్వల అంతర్‌క్రియలను చేయటమో, తగినంతగా వృద్ధి పరచక పోవటమో జరిగితే ఫలితాలేమిటో తెలుసుకొనటానికి నేటి ప్రపంచంలో ఉదాహరణలు దండిగానే ఉన్నవి.

ఇందుకు అన్నిటిలోకి కొట్టవచ్చినట్టు కనపడే ఉదాహరణ కమ్యూనిస్టు చైనా. అక్కడ పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధి పూనుకొన్న ప్రభుత్వం ఈ అభివృద్ధిని తన సైనిక బలాభివృద్ధికి అంకె పెట్టుకున్నది. రైతులను ప్రోత్సహించటానికి బదులు వారిమీద అధికార జులుం చెలాయించి వారిచేత పని చేయించటానికి సిద్ధపడింది. వ్యవసాయ రంగంలో చాలినంత పెట్టుబడులు— అంటే రసాయన ఎరువుల ఉత్పత్తి వంటి వాటికి— పెట్టటానికి బదులు కార్మికుల్ని ఎక్కువగా నియమించి, బలవంతపు చాకిరి చేయించి పంటలు పండించవచ్చునని భావారు.

దారి తప్పిన ఆ పెత్తందార్ల జట్టు ఒక లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మితి మీరి సాగించటం వల్ల కలిగిన ఫలితాలేమిటి ? మొదటిది : వ్యవసాయ రంగంలో పంటల రాలుబడి తగ్గిపోయింది. పర్యవసానంగా మొత్తం చైనా జనాభా చాలీచాలని తిండితో గడపవలసి వచ్చింది దేశపు విదేశీ ద్రవ్య నిల్వలలో సగందాకా— అంటే 50 కోట్ల డాలర్ల దాకా— పెట్టి ఇప్పుడు ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాలు తెప్పించుకొంటున్నది. రెండవ దుష్ఫలితం : వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగానికి ముడిపదార్థాలు సరఫరా భగ్నం అయింది. పంటల ఎగుమతుల్ద్వారా విదేశీ ద్రవ్యారన చేయగల శక్తి ఉడిగి పోయింది. మూడవది: పారిశ్రామిక రంగానికి దేశంలో లభించే ఆధారాల మొత్తం తగ్గిపోయింది.

కమ్యూనిస్టు చైనాలో 1959—62 సంవత్సరాల మధ్యకాలంలో పారిశ్రామిక కోత్పత్తులు 30 శాతం దాకా తగ్గినవి. భారీ పరిశ్రమల కార్యక్రమాన్ని అసలు విడనాడుకోవటమే జరిగింది.

ఈ ఘోర తప్పిదాలను సరిచేయటానికని తీసుకొన్న చర్యలేవీ లోపభూయిష్టం కాలేదు. చాల స్వల్పంగా మాత్రమే పనిచేస్తున్నవి. లక్షలాది స్త్రీ, పురుషులను ఏవో పాక్షికమైనవీ, అసిద్ధమైనవీ కొన్ని ఎరలు చూపి గ్రామ సీమలకు తరలించటం జరిగింది. చైనా రైతులు తమ మనుగడకు జీవితంలో పోరాడవలసి వచ్చింది.

(9 వ పేజీ చూడుడు)

బ్రిటిష్ వనితలు: వారి దుస్తులు

బ్రిటన్‌లో అధునిక వేషధారణ పిచ్చాలు పేరిగిస్తున్నారు. మేలుజాతి వస్త్రాలను ఉన్నత ప్రమాణంలో తయారుచేయిస్తున్నారు. ఇన్నీ రెడిమేడ్ దుస్తులశాఖల్లో పొందుపరాచు. ఈ వస్త్రాలలోవున్నదుస్తులు పార్టీ అండ్ క్లాత్స్ వారివి.

లండన్ లేడీ కోర్టు లదూరుచేసిన అందమయిన దుస్తులలో ఒక యువతిని ఇందులో మాడవచ్చు. లండన్‌లో ప్రముఖ ఫ్యాషన్ సెంటర్‌గా చేస్తున్నప్రదేశాలలో ఇదొకటి.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

శాస్త్రవేత్తలు - 33

ఎ.వి సెనా

రచన: పాట్రిక్ : గెట్జ్

ఎవిసెనా(979-1037) మొదట బాలమేధావిగా పేరులోకి వచ్చారు. పదేళ్ళ వయస్సులోనే వారికి ఖురాన్ యావత్తూ కంఠస్థం వచ్చునని చెప్పుకుంటారు.

తర్వాత వారు ఇస్లాం మతస్థులైన ప్రముఖ వైద్యులలో ఒకరుగా యథార్థమైన కీర్తిని సంపాదించారు. ఒక్కోసారి వారిని 'వైద్య సామ్రాట్' అని, మహమ్మదీయుల హిప్పోక్రేట్స్ అని పిలిచేవారు. ఎవిసెనా రచనలద్వారా ఐరోపా ఖండవాసులు ప్రాచీన రోమ్, గ్రీస్, ముఖ్యంగా గ్రీకువైద్యుడు గలేన్ వైద్యంగురించి తెలుసుకున్నారు.

'ఎవిసెనా' అన్నది అరబ్‌లోని ఇబెన్ - సినాకు లాటిన్ స్వరూపం.

వారితండ్రి పర్షియా వాసియైన ఒక పన్నులు వసూలు చేసే ఉద్యోగి. ఎవిసెనాకు 16 ఏళ్లు నిండకముందే గణితం, ఖగోళశాస్త్రం, క్షేత్రగణితం, వైద్యం మున్నగు వేర్వేరు విషయాలలో ప్రావీణ్యతను సంపాదించారు. వారావిషయాలపై చెప్పినదంతా వేదంగా స్వీకరించేవారు.

17 ఏళ్ల వయస్సులో వారు స్థానిక చక్రవర్తిని ప్రమాదకరమైన జబ్బునుండి రక్షించారు. చక్రవర్తి అందుకు సంతోషించి వారిని తన ఆంతరంగిక వైద్యునిగా నియమించారు. ఆపదవిలో ఉన్నసమయంలో వారు చక్రవర్తి గ్రంథాలయంలోని పుస్తకాలన్నిటినీ క్షుణ్ణంగా చదివారు. అందులో అనేకతరాలకు చెందిన వ్రాతప్రతులున్నాయి. వారు చక్రవర్తి స్వంతవైద్యునిగా పని చేయటం ప్రారంభించిన కొద్ది సంవత్సరాలకే ఆ గ్రంథాలయం కాలిపోయింది. తాను నేర్చుకున్న విషయాలు మరెవ్వరికీ తెలియకూడదని ఎవిసెనాయే దీనికి నిప్పుపెట్టాడని అతనిపై అసూయకలవారు ఆరోపించారు.

అరేబియాలో అల్లరల్లోలాలు చెలరేగుతున్న రోజులవి. తిరుగుబాటులు జరగటం, రాజులు మారటంతో ఎవిసెనా ఒక రాజు కొలువునుండి మరొక రాజు కొలువుకు మారుతూ జీవితంలో చాలా భాగాన్ని గడపాల్సివచ్చింది. ముప్పయి సంవత్సరాలలోపునే వారు అరబ్, గ్రీక్, లాటిన్ గ్రంథాలనుండి సేకరించిన వైద్య విజ్ఞానాన్ని పొందుపరుస్తూ 'కానన్ ఆఫ్ మెడిసిన్' అనే మహాగ్రంథాన్ని రచించ నారంభించారు.

హమాదాన్‌లో వారు ఒక స్థానిక చక్రవర్తికి ఆస్థాన వైద్యునిగా కుదిరారు. ఆరాజుకు ఎవిసెన్‌పట్ల ఆదరం హెచ్చి వారిని తమ 'పజీరు' (మొదటి మంత్రి)గా నియమించుకున్నారు.

ఒక తిరుగుబాటు సమయంలో వారు 40 రోజులపాటు ఒక భూగృహంలో దాక్కోవలసి వచ్చింది. రాజు శత్రువులు వారిని చంపటానికి చూశారు.

ఈ కష్టాలన్నిటిమధ్య (రాజకీయమైనవి, వ్యక్తిగతమైనవి కూడా) వారు తమ గ్రంథరచనను కొనసాగించారు. ఈ చిక్కులకు తోడు, అంతటి క్లిష్టమైనది కాకపోయినా, వారు మరొక చిక్కును కూడా ఎదుర్కొనవలసి వచ్చింది. పొరుగురాజులు వారి సేవలను అపేక్షించేవారు. అందువల్ల వారు మారుదేశాలలో ఆ రాజ్యాలకు వెళ్ళివచ్చేవారు.

ఎవిసెనా వైద్య సిద్ధాంతాలు, ఆచరణపద్ధతులకు, ప్రముఖమైన ఇతర అరబ్బీ వైద్యుల సిద్ధాంతాలు, పద్ధతులకు పెద్ద తేడా ఏమీలేదు. అయినప్పటికీ వారు రచించిన వైద్యగ్రంథం సహేతుకంగా వ్రాయబడిన విజ్ఞాన సర్వస్వం. అందువల్ల దానిని వైద్యవిద్యాభ్యాసానికి నిర్దిష్టమైన సమానాగా భావించేవారు. 12వ శతాబ్దంనుండి 17 వ శతాబ్దం వరకు ఈ గ్రంథాన్ని యూరోపియన్ విశ్వవిద్యాలయాలు పాఠ్య గ్రంథంగా వాడుకున్నాయి.

ఈ మహాగ్రంథంలో ఫిజియాలజీ పాఠాలజీ, ఆరోగ్యవిధులు, చికిత్స, మందులు అనే అయిదు పుస్తకాలున్నాయి. ఎవిసెనా పశ్చిమ ఐరోపావాసులకు గాలెన వైద్యసిద్ధాంతాలను మాత్రమే గాక అరిస్టాటిల్ వేదాంతాన్ని కూడా తమ రచనల ద్వారా అందజేసి ఎనలేనిఖ్యాతిని గడించారు.

సింకియాంగ్

—రష్యా చైనాల వైరం

జి. సి. కొండయ్య

చిలికి, చిలికి గాలివానగా మారిందన్నట్లు రష్యా చైనాల కమ్యూనిస్టు సిద్ధాంత సంఘర్షణ తుదకు సరిహద్దులపోరుగా తయారైతే ఆశ్చర్యంలేదు. దొంగలమధ్య కలహం వస్తే పొత్తుగుట్టు బయటపడుతుందన్నట్లు నేటి నియంతల రచ్చబండ రాజకీయంలో గతంలో దాచివుంచిన కథలు చాలా బయటపడుతున్నాయి. నిజానికి కమ్యూనిస్టులు చైనాలో అధికారముక్కకు వచ్చిననాటినుండి సింకియాంగ్—మంగోలియా తదితర ప్రాంతాలలో సరిహద్దుకోసం పేచీపడుతున్నట్లు సరిహద్దులో నివసిస్తున్న ప్రజలలో చైనా రష్యా వ్యతిరేకతను, రష్యా చైనా వ్యతిరేకతను రెచ్చగొట్టుతున్నాయని, అడపాజాతులను, శాంతి మూకలకు అయుధాలిచ్చి ఒకరిపై ఒకరు ఉసిగొల్పుతున్నారన్ వార్తలు సంవత్సరాలక్రింద విన్నాము.

ఇదంతా సామ్రాజ్యవాదుల పగటికలలని లోకాన్ని ఇద్దరూ నమ్మించజూచారు. చైనా టిబెట్‌ను కబళిస్తున్నప్పుడుకూడా రష్యా తన ఏజంట్లను కాలింపాంగ్‌కు పంపి, వీలయితే టిబెట్‌పై తన ప్రభావాన్ని ప్రసరింపను విఫల ప్రయత్నం చేసినట్లు నమ్మకమైన వార్తలు వున్నాయి. ఈనాడేకాదు, రష్యా జారుచక్రవర్తులక్రింద నున్నప్పుడు, చైనా చింగ్‌వంశీకులక్రిందనున్నప్పుడు, తర్వాత చాంగ్‌కైషేక్ క్రిందికి వచ్చినప్పుడుకూడా సింకియాంగ్ రష్యా—చైనాల మధ్య చేతులు మారింది. తుదకు 1944 లో కాబోలు, చాంగ్‌కైషేక్ సింకియాంగ్‌కు అధినివేశ స్వాతంత్ర్యం ప్రకటించారు. కాని సింకియాంగ్ నాటికీ—నేటికీ కూడా ఇటు చైనా—అటు రష్యా జానిపత్వాన్ని భరించి తిరస్కరించింది. ఎన్నోసార్లు రక్తస్నాపిత తిరుగుబాట్లు సాగాయి. సింకియాంగ్ ప్రజలనులటు రష్యా—ఇటు చైనా ఏవీక్షమించలేదు. ఏదోపేరుతో దాన్ని వలసదేశంగా వుంచుకొనను ప్రయత్నిస్తూనే వచ్చారు. ప్రపంచ ఆధిపత్యంకొరకు సంయుక్తంగా పథకాలు వేస్తూవచ్చిన కమ్యూనిస్టు అగ్రరాజ్యాలైన రష్యా చైనాలు ఈ ఆంతరంగిక నాటకాన్ని జయప్రదంగా దాచివేస్తూ దొంగల గుంపులో దూరి "దొంగదొంగ పట్టుకోండి" అని కేక లేసినట్లు—తాము మినహా మిగిలిన ప్రపంచం సామ్రాజ్యవాదులు—వలస యజమానులు యుద్ధోన్మాదంతో నిండివుందని నమ్మించాలని శాంతిమంత్రాలు జరిపి పావురాళ్ళు పైకి రపటలుతుండేవారు. ఇప్పుడు కథ అడ్డంతిరిగింది.

నిన్నటివరకూ "చైనా మా సహచరుడు జాగ్రత్త—ఎవరయినా చెయిచేసుకుంటే" అనే ధోరణిలో మాట్లాడిన రష్యాకే ప్రమాదం వచ్చిందేమో అనిపిస్తుంది. భారతదేశంతో చైనాకు ఎంత సరిహద్దువుందో, రష్యాతో అంతకన్నా అధికంగానే వుంది. భారతదేశంపై చైనా చెయ్యిచేసుకుంటే తటస్థమని మౌనం వహించిన సోదర కమ్యూనిస్టుదేశాన్ని సహితం సహించేట్లు లేదు చైనా. కమ్యూనిజం ఇతరులకు బోధిస్తారు. ఒకసారి అందులో ఇరుక్కుంటేకర్కోటకాన్నిభరించకతప్పదు.అల్లాగే కమ్యూనిస్టు దేశాలు కలహించవు. కలహమంతా సామ్రాజ్యవాదుల మధ్యనేనని మళ్ళీ నిరూపించిన కమ్యూనిస్టులు—వారికి వారు వచ్చి సామ్రాజ్యవాదులయిపోయారు. పాత సామ్రాజ్యాల స్థానంలో ఈ సరికొత్త సామ్రాజ్యాలు వెలిశాయి. దాని ఫలితమే కమ్యూనిస్టు శిబిరంలో కల్లోలం. ఒకరిపై ఒకరు ప్రచారం చేస్తున్న విషయాలువింటే—పాత సామ్రాజ్యవాదులు సిగ్గుతో తలవంచుకుంటారు. కజక్‌స్థాన్ ప్రపంచ (కజక్‌స్థాన్ సింకియాంగ్‌కు సరిహద్దయిన సోవియట్ రష్యాలో) పత్రిక ప్రకటిస్తున్న కథలో ఒక కథ తెలుసుకుందాము. "సుదీర్ఘమైన సరిహద్దులో ఈ ప్రాంతంనుండే ఎన్నో కుటుంబాలు సింకియాంగ్‌నుండి తప్పించుకొని వచ్చాయి. అల్పసంఖ్యాక జాతులకు చెందిన ప్రజలు అసంఖ్యాకంగా రష్యాలో ప్రవేశిస్తున్నారు. తిండితిని ఎంతకాలమయిందో! ఆకలికి మాడిన వారి శరీరాలను ఆకులతో, పాత పేలికలతో కప్పుకుని, కాలికి చెప్పులయినాలేని దౌర్భాగ్యస్థితితో తలదాచుకోడానికి పరుగెత్తి వచ్చారు. చైనా కమ్యూనిస్టు సరిహద్దు రక్షకులు వారిపై తుపాకులు కాల్చారు. అయినా తప్పించుకుని వచ్చారు," అంటుంది ప్రవదా పత్రిక.

చైనా కమ్యూనిజంలో సింకియాంగ్ ప్రజలు అనుభవించుతున్న పీడనకు అదే పత్రిక మరొక సాక్ష్యం చూపించింది. "రష్యాకు సామ్రాజ్యాతిక్రమణ చేస్తున్న సింకియాంగ్ జాతులను సరిహద్దులనుండి తొలగించి అచ్చట నిర్బంధ శిబిరాలలో వుంచుతున్నారు. చైనా సరిహద్దులకు ఇవతల సుందరనందనవనంగా కనుపించే సోవియట్ రష్యా సమష్టి వ్యవసాయక్షేత్రాల నుండిచూస్తే దౌర్భాగ్యులైన సింకియాంగ్ ప్రజలనుగొలుసులుకట్టి కొండలలోనేస్తున్న రోడ్లు చదును చెయ్యడానికి రోడ్డు రోలర్లను బుల్‌డోజర్లను లాగించడం చూస్తాము." అని ప్రకటించింది రష్యా పత్రిక.

ఈప్రచారానికిసమాధానం అన్నట్లు పెకింగ్ రేడియో సెప్టెంబరు మొదటివారంలో వరుసగా కొన్నివిషయాలు ప్రసారం చేసింది."సింకియాంగ్‌లో ప్రధానమైన జిల్లా ఇది. ఇచ్చట చైనా పరిపాలనను వదగొట్టి ఇలిని కాజెయ్యను రష్యా 1962 ఏప్రిల్— మే మాసములో సర్వసాధనాలు వడిగట్టింది. రష్యా గూఢచారిదళాలు రకరకాల ఆకర్షణలతో—లంచాలతో స్థానిక ప్రజలచేత తిరుగుబాటు చేయించ ప్రయత్నించింది. అది విఫలమైన తర్వాత చాలామందిని రష్యా భూభాగంలోకి లాక్కువెళ్లారు. వారిని వదలివేయమని ఎన్నిసార్లు అడిగినా—మానవత్వంపేరుతో తిరస్కరిస్తుంది రష్యా" అని విలపించింది పెకింగ్ రేడియో. దీనికి సమాధానంగా రష్యా పత్రిక "కమ్యూనిస్టు" ఇంక్ కథ బయటపేసింది." "1961 లో సింకియాంగ్‌నుండి పూడ్చినట్లు ఆహార ధాన్యాలను చైనా తీసుకపోతున్నందుకు వ్యతిరేకంగా ఇలీలో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు ముందు స్థానిక ప్రజలు ప్రదర్శన చేశారని చైనా కమ్యూనిస్టులు తుపాకులుకాల్చి 12 మందిని చంపారు. ఈ కారణంగా వేలాది సింకియాంగ్ ప్రజలు సరిహద్దు దాటి రష్యా అధికార్ల దగ్గరకు వచ్చి చైనా పాలకులను తరిమివేయడానికి తుపాకులు ఇమ్మని కోరారు" అని వ్రాసింది రష్యన్ పత్రిక.

ఇంతవరకు సమర్థించిన అనేక విషయాలపై చైనా రష్యాను దుయ్యబట్టితే ఇక ఆశ్చర్యపడనవసరం లేదు. జర్మనీలో సోవియట్ ప్రాంతం నుండి లక్షలాది పారిపోయిన సంగతి, తుదకు ఆ దురదృష్ట మానవులను ఆపికట్టడానికి సీమెంటు గోడను అడ్డంగా కట్టి దాన్ని దుమికించిన వారిని కాల్చివేస్తున్న క్షణం—హంగరీలో రష్యన్ టాంకులు వేలాది దేశభక్తుల రక్తపు మడుగులో సంగ్రద్రొక్కిన ఘోరకరి లాంటి ఘటనలను వారి నోటి నుండే వినవచ్చునేమో.

సిద్ధాంత పోరాటం తర్వాత సింకియాంగ్ గాని, మంగోలియా తదితర ప్రాంతాల సరిహద్దులగొడవ లేవనెత్త లేదు. సిద్ధాంతపోరాటం

(7 వ పేజీ చూడుడు)



[1] **మోక్షానికి దగ్గర త్రోవ :**
బొంబాయి రాష్ట్రంలోని గిర్నార్ వద్ద ప్రసిద్ధమైన జైన్ దేవాలయాలు ఉన్నాయి. తతాబ్దాలపాటు ఏటా ఆ దేవాలయాలను సందర్శించిన వందలాది యాత్రికులు అక్కడ ఉన్న భైరవ్‌తంపా అనే ఒక పవిత్రమైన కొండమీద నుంచి 1000 అడుగులు క్రిందకు దుమికి ఆత్మహత్య చేసుకునేవారు. మరణానంతరం ప్రతి ఆత్మ 38 కోట్ల 80 లక్షల సార్లు పునర్జన్మలు ఎత్తాలని జైనుల విశ్వాసం. ఆ పవిత్రమైన కొండమీద నుంచి క్రిందకు దుమికి చనిపోతే, కొన్ని కోట్ల తదవలు పునర్జన్మలు ఎత్తవలసిన బాధ తప్పుతుందని వారు నమ్మేవారు.

[2] **పట్టబద్ధమైన దొంగస్టాంపులు :**
దొంగ స్టాంపులను గుర్తుపడటంలో రేడో తెలుసుకునేందుకు 1869 లో ఫ్రెంచి ప్రభుత్వ ముద్రణాలయం 1, 10, 20 సెంటైముల విలువగల దొంగ తపాలా బిళ్లలను జారీచేసింది. తరువాత ఆ దొంగ తపాలా బిళ్లలకు నిజమైన తపాలా బిళ్లలకంటె ఎక్కువ విలువ ఉంది.

[3] **రాజ్యాంగాన్ని సూచించే బెల్టు :**
అమెరికా ఆదిమవాసులైన రెడ్ ఇండియన్ జాతుల సమాఖ్య (ఇరక్వాయిజ్ సమితి) రాజ్యాంగాన్ని ఒక బెల్ట్ సూచిస్తుంది. దానినే "ది గ్రేట్ వాంపంబెల్ట్" అంటారు. దానిమీద చిత్రించబడిన వృక్షం ఆరు జాతులవారి శాశ్వత సంబంధానికి చిహ్నం.

[4] **కళావరులో ఆటిన్ :**
వేరీలాండ్‌లోని (అమెరికా) హ్యాన్‌విల్ నివాసి షిర్లీ హాంగర్ (వయస్సు 11 ఏళ్లు) ఈ విచిత్రమైన ఆకులు ప్రదర్శించాడు. ఒకే రెమ్మకు ఉన్న ఈ మూడు ఆకులు కళావర్ ఆకారంలో ఉన్నా, వాటిమధ్య ఆటిన్ గుర్తులు ఉన్నాయి.

[5] **విచిత్ర సామ్యం :**
జనరల్ ఎడ్వర్డ్ వెస్ట్ నికోల్స్, జనరల్ స్కాట్‌షిప్ వర్జీనియా సైనిక శిక్షణ సంస్థలో శిక్షణ పొంది, అక్కడే అధ్యాపకులై, ఒకరి తరువాత మరియొకరు ఆ సంస్థకు సూపరింటెండెంట్లు అయ్యారు. జనరల్ నికోల్స్ 53 ఏళ్లపాటు, జనరల్ షిప్ 62 ఏళ్లపాటు ఆ సంస్థలో పనిచేశారు.

[6] **నౌకల "రైలు" :**
1857 లో లండన్‌లోని ది జాయింటెడ్‌షిప్ కంపెనీ ప్రవేశపెట్టిన నాలుగు నౌకలు ఒకదానితో ఒకటి జతపరచడానికి వీలుగా తయారు అయ్యాయి. వివిధ రేవులలో అవి సరుకు నింపుకుని, ఏదో ఒక రేవులో కలుసుకునేవి. అక్కడ ఆ వాలుగు నౌకలను జతపరచి, అట్లాంటిక్ మహాసముద్ర యాత్రకు బయలుదేరేవారు. బ్రిటన్ ఉన్న నౌక మిగతా మూడు నౌకలను లాక్కువెళ్లేది.

1963 అక్టోబరు 20 వ తేదీ మొదలు 26 వ తేదీ వరకు

వారఫలాలు

గ్రహ స్థితి

రవి, శుక్రులూ 25 నుండి బుధుడూ (తుల). కుజుడు (వృశ్చికం), వక్ర గురువు (మీనం), శని (మకరం), రాహువు (మిథునం) చంద్రుడు (20 ఉద. 6—31 మొదలు 22 సా.యంత్రం 7 —26 ని. వరకు వృశ్చికం) తరువాత 25 ఉద. 7 గం. 1 ని. వరకు (ధనుస్సు) ఆ తర్వాత (మకరం).

గ్రహ రాశ్యంతర యోగములు

20 బుధ, రాహు (కేంద్రం). రవి, కుజ (ద్విర్ద్వాదశం). 21 బుధ, శని (నవపంచమం) (శనిబుధార్కర్షి). 22. శుక్ర,గురు (షడష్టకం) 24 శుక్ర నెప్ట్యూన్ (యుతి). శుక్ర, రాహు (నవపంచమం). 25 శుక్ర, శని (కేంద్రం).

వ్యాపార భవిష్యం

ప్రతి-నూలూ-వస్త్రాలూ

24 వరకు ఎగుమతి పరిస్థితులు ప్రోత్సాహకరంగా ఉన్నందువల్ల-ప్రతి వంటకు నష్ట సూచనలవల్ల మార్కెట్టులో ధరలు హెచ్చుతవి.

వెండి బంగారములు

పరిస్థితిలో గమనింపదగిన మార్పు లుండవు.

వాటాలు

ఇండియా పవర్స్, తాతా స్టీల్స్, రబ్బరు వాటాలూ, వారం ప్రారంభంతో మందంతో ప్రారంభం అయి వారాంతానికి స్థిరపడినవి. అల్యూమినియం, తోలు వాటాలు నిలకడగా ఉంటవి. టీ, కాఫీ వాటాలు ప్రథమంలో ప్రోత్సాహకరంగా ఉండి వారాంతంలో నిలకడగా ఉంటవి.

ధాన్యములు-ఆహారవస్తువులు

గోధుమలూ, బియ్యములలో నిలకడ. నూనెలు కొంత పెరుగుదవి.

తారాబలం-జన్మఫలం

1963 అక్టోబరు 20 ఆదివారం. శ్రీ శోభకృతు సంవ్స—కార్తిక శుక్లపక్ష త్రయోదశి రాత్రి 1 గం. 32 ని. లు. విశాఖ మధ్యాహ్నం 1 గం. 17 ని. లు వరకు. ఈనాడు పుట్టిన బిడ్డ విశాఖ దృష్టి, శారీరదార్ఢ్యం, ఉత్సాహము కలిగియున్నా ఆశావాది యవడంవల్ల, జీవితంలో ఎగుడు దిగుడులను దాటవలసి ఉంటుంది. బాల్యంలో తల్లిదండ్రులకు ఆరోగ్య ఆర్థిక తొందరలు ఎక్కువగా ఉంటవి. 8, 10 గంటల మధ్య వృశ్చికంలో పుట్టిన గొప్ప అదృష్టాన్ని అనుభవించును.

21 సోమవారం. చవితి, రాత్రి 7 కేకువన 4 గం. 10 ని. అనూరాధ సాయం—4 గం. 20 ని. లు వరకు. ఈనాడు పుట్టిన బిడ్డలు తిన్నని వాసిక, నీతమైన దృష్టి, అరుణ శరీరము కలిగి కష్టంలో నున్నవారికి సహాయభూతులుగా ఉంటారు. కష్టాలకు వెనుదీయకుండా గొప్ప సంస్థాన నడుపగల నివుణు లౌతారు. మాటా, ఉనికీ గంభీరంగా ఉంటవి. ఈనాడు 8 గం. 10 గం. ల మధ్య వృశ్చిక లగ్నంలో పుట్టినవారు సాధించలేని దేమీ ఉండదు.

22 మంగళవారం. పంచమి పూర్తి. జ్యేష్ఠ సాయం. 7 గం. 26 ని. లు వరకు. ఈనాడు జ్యేష్ఠలో పుట్టినవారు గంభీరులు, ఆకర్షణీయమైన శరీర సౌందర్యము కలిగివుందులు. ఇతరుల లోపాలను తెలుసుకొనడంలో ఉత్సాహము ఎక్కువ. మూలలో పుట్టినవారు సుందరులు-ఘనంగా జీవితం గడపడానికి ప్రయత్నం చేస్తారు.

23 బుధవారం. పంచమి ఉద. 6 గం. 39 ని. లు. మూల రాత్రి 10 గం. 13 ని. లు వరకు. ఈనాడు పుట్టినవారు ఉత్సాహ సాహసాలు కలిగినా లెక్క వేయుండే పనికి ముగ్గురు. ప్రయత్నంలో జరిగిన తలువాత వెనుకంజ లంటూ వీరి కుండదు. అందువల్ల రకరకాల కష్టాలు ఎదుర్కొంటూ అనుభవాలను పొంది చివరి జీవితాన్ని సుఖమయం చేసుకొంటారు.

24 గురువారం. షష్ఠి. ఉదయం 8 గం. 46 ని. పూ.షాడ రాత్రి 12 గం. 32 ని.లు వరకు. ఈనాడు పుట్టినవారు అత్యంత సౌందర్య పిపాస కలిగివుంటారు. మెల్లిగా స్థిరసంకల్పులై ముందుకు కదులుతారు. స్వయంకృషితో పైకి వస్తారు. వీరితో చేరిన భాగస్వాని అదృష్టభాగ మనుభవించును.

25 శుక్రవారం. సప్తమి. ఉదయం 10 గం. 19 ని.లు. ఉ. షాడ రాత్రి 2 గం. 13 ని. లు వరకు. ఈనాడు పుట్టినవారు లలితకళల్లో ప్రజ్ఞ సంపాదిస్తారు. దేశ సంచారంలో వీరికి ప్రీతి. గుప్త విద్యలయందు కూడా ప్రవేశం సంపాదిస్తారు. ప్రథమ జీవితంలో తల్లిదండ్రులకు ఆనందం కలిగిస్తారు.

26 శనివారం. అష్టమి మధ్యాహ్నం 11 గం. 9 ని. లు. శ్రవణం— రాత్రి 3 గం. 6 ని. లు వరకు. వీరి శరీరతత్వం చాలా తేలికయైనది. ముఖ్యవయారాలను నిర్లక్ష్యంగా చూస్తారు. అందువల్ల ఆనారోగ్యాలకూ, అసౌఖ్యాలకు గురి అవుతూ ఉంటారు. అత్యంత సునిశితబుద్ధి కలిగినా వినియోగించుకోలేరు. వీరు చేయు వ్యాపారాలు లాభసాటిగా ఉంటవి.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం)

ఈ వారంలో 24 వరకు బుధుడు అనుకూలుడు. శాంతి సుఖాలకు భంగం ఈ వారంలో ఎక్కువగా ఏర్పడుతుంది. పబ్బు పట్టిన ఆకాశంలాగా మనస్సు పనిచేయదు. ఎటు పోబోయినా ఆటంకాలు ఎదుర్కొనవలసి ఉంటుంది. వ్యాపారవృత్తులు లాభించవు. అష్టమంలో ఉన్నా మీ రాశ్యధిపతి బలం ఒకవిధంగా అర్థికలాభాన్ని కలిగించవచ్చు. స్వశక్తిమీద ఆధారపడి చేసే ఉద్యోగాదులు అసంతృప్తికరంగానైనా కొంతవరకు జరుగుతవి. 25, 26 ల్లో చేయు ప్రయత్నాలలో సుముఖత ఎక్కువ.

వృషభం (కృత్తిక, 2, 3, 4, పాదాలు రోహిణి, మృగశిర 1, 2, పాదాలు)

ఈ వారంలో రవి, గురులూ 25 నుండి బుధుడూ అనుకూలురు. ఆర్థిక, కుటుంబ పరిస్థితుల్లో చెప్పుకోదగిన మార్పులేమీ జరుగవు. ఆశయాలు కొంతకు కొంత నెరవేరుతవి. ఆరోగ్యస్థితి క్రిందటికన్నా కొంత మేలుగా ఉంటుంది. కుటుంబంలో జగడాలు పరిస్థితి కొంత ఎక్కువ అవుతవి. అప్పులవారికి జవాబు చెప్పగలుగుతారు. వార ప్రథమంలో చేయు ప్రయత్నాలు కొంత సుముఖంగా ఉంటవి.

మిథునం (మృగశిర, 3 4, పాదాలు ఆర్ద్ర, పునర్వసు, 1,2,3, పాదాలు)

ఈ వారంలో కుజ, శుక్రులూ 24 వరకు బుధుడూ అనుకూలురు. అష్టమ శని చలనం, మానసిక స్థితిని సంతృప్తికరంగా ఉంచదు. మాటలుపొందిక సరిగా ఉండనందువల్ల అపార్థాలు చేసేవారుంటారు. గురుదేవుని శుభవీక్షణం కుటుంబ ఆర్థికరోపాలను సవరిస్తుంది. చిన్న వ్యాపారాలూ, ఆర్థికపెట్టుబడులూ, 25 నుండి ఎంతతగ్గించుకోగలిగితే అంతమంచిది. ప్రయాణాలలో నడకలో కొంత జాగ్రత్త అవసరం. 22 సాయంత్రం వరకు చేయు ప్రయత్నాలలో శుభఫలితం ఎక్కువ.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో గురు, శుక్రులూ 25 నుండి బుధుడూ అనుకూలురు. ఈ రాశిలో ముఖ్యంగా ఆశ్లేషవారు అత్యంత జాగ్రత్తతో మెలగవలసిన పరిస్థితులు ఏర్పడుతవి. బంధువులతో తగాదాలు, కుటుంబంలో బిడ్డలకు అనారోగ్యమూ, శిక్ష భంగమూ, త్రిప్పటా ఎక్కువగా ఉంటుంది. పునర్వసూ, పుష్యమీల వారికి మాత్రం గ్రహ శుభ స్థితి కొంత శాంతి సుఖాలను సమకూరుస్తుంది. 23, 24 ల్లోని పరిస్థితులు ఎక్కువ లాభదాయకంగా సుభదాయకంగా ఉంటవి.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర, 1 వ పాదం)

ఈ వారంలో రవి, శని, శుక్రులు అనుకూలురు. ఈ రాశిలో ముఖ్యంగా పూర్వ ఫల్గుణి వారికి యితరులకన్నా శుభ స్థితి కొంత ఎక్కువ. పరిస్థితులు క్రిందటి రెండు మాసాలకన్నా ప్రోత్సాహకరంగా ఉంటవి. విశ్రాంతి తగ్గవచ్చు. సమయంచూచి మిమ్మల్ని అడ్డుకొనేవారికి ఆశాభంగం ఏర్పడుతుంది. వీళ్లె నంతవరకు ప్రతి వ్యవహారాన్నీ శాంతియుతంగా పరిష్కరించుకొనండి. వార ప్రథమంలో కొంత ఆశాభంగం కలిగినా—చివరకూ ఫలితం సుముఖంగా ఉంటుంది.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు హస్త, చిత్త, 1, 2, పాదాలు)

ఈ వారంలో కుజ, గురు, శుక్రులు అనుకూలురు. కొన్ని విచిత్ర సంఘటనలు ఈ వారంలో మీ అనుభవానికి వస్తవి. ఇంతవరకు పరిఘటనలతో తమ పనులు నెరవేర్చ దలచుకొన్నవారు సామరస్యంతో సాధించుకొన దలచుకొంటారు. ఎవరినీ నమ్మకుండా జాగ్రత్తగా ప్రవర్తించవలసిన సమయం. ముఖ్య కార్యక్రమం—22 సాయంత్రము లోపుగా ముగించుకొనడం మంచిది. వారాంతంలోని పరిస్థితులు కొంత ఆశాభంగాని కలిగించవచ్చు.

తుల (చిత్త 3, 4, పాదాలు, స్వాతి విశాఖ 1,2,3, పాదాలు)

ఈ వారంలో శుక్రుడు మాత్రం కొంత అనుకూలుడు. ఎంతో మెలకువగా, గుట్టుగా గుండెనగా సంచరించవలసిన రోజు లివి. చిమాత్రం త్వరపడినా తప్పుటడుగు పడడం, ఆశాభంగం కలగడం, ఫలితం వెనుకబడడం జరుగుతుంది. శారీరకంగా, మానసికంగా లాపం ఎక్కువగాఉంటుంది. సంఘ పరిస్థితులు ప్రోత్సాహకరంగా ఉంటవి. 23, 24 ల్లో చేయు ప్రయత్నాలు నిర్విఘ్నంగా నెరవేరుతవి.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో గురు, శుక్రులూ 24 వరకు బుధుడూ అనుకూలురు. పరిస్థితులు క్రిందటి యంత శుభసూచకంగా ఉండవు. కాలగతి మారుతూ ఉంటుంది. అధికోష్ణంవల్ల ఆరోగ్య పరిస్థితులు సరిగా ఉండవు. అధికారాయాసమూ, రక్తసంబంధమైన జబ్బులు అస్త్ర శస్త్రాదులవల్ల రక్తముపోవుట మొదలైనవి కలుగవచ్చును. గురు శుభవీక్షణం, బంధుమిత్రుల సహకారాన్ని ఆర్థికాభివృద్ధి నలుకుబడినీ యిస్తుంది. 26, 27 ల్లో చేయు ప్రయత్నాలు నిర్విఘ్నంగా నెరవేరుతవి.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో రవి, బుధ, శుక్రులు అనుకూలురు. ముఖ్య గ్రహబలం మిశ్రమ ఫలితాన్నే చూపుతుంది. ఆర్థిక తొందరలు ఎక్కువగానే ఉంటవి. వ్యవహారములవలన కష్టమూ, కండ్ల బాధ, కుటుంబ తొందరలూ కలుగుతూనే ఉంటవి. కోపం, ఆవేశం అదుపులో ఉంచుకోగలవారు కొన్ని పనులు సాధించగలుగుతారు. వ్యాపారస్థుల స్థితి కొంత మేలుగా ఉంటుంది. 23, 24 ల్లో కొంత విశ్రాంతి ఏర్పడుతుంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈవారంలో రవి, కుజులూ, 25 నుండి బుధుడూ అనుకూలురు. పరిస్థితులు క్రిందటికన్నా కొంత అనుకూలంగా ఉంటవి. చాలాకాలంగా తెచుకలని వ్యవహారములు కుదుటపడుతవి. అందువల్ల కొంత విశ్రాంతి ఏర్పడుతుంది. ప్రస్తుతం తలుచుకొన్న శుభ కార్యాలు మరికొంత వెనుకబడుతవి. 23, 24 ల్లో ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. 20, 21, 22 ల్లో బంధుమిత్రులవల్ల శుభవార్తలు వింటారు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3. పాదాలు.)

ఈ వారంలో కుజ, గురు, శుక్రులు అనుకూలురు. ఉద్యోగవృత్తుల్లో కొంత మార్పుకు ఏర్పడినా ప్రయత్నాలు కొంత అనుకూలంగా ఉంటవి. వైజ్ఞానాభివృద్ధికై చేయు కృషి సుముఖంగా ఉంటుంది. పెద్దల ఆదరాభిమానాలు లభిస్తవి. ఆరోక పొరబాట్లు సర్దుకో గలుగుతారు. 25 ఉదయం వరకు చేయు ప్రయత్నాలలో విజయం చేకూరుతుంది. 26 జాగ్రత్త అవసరం.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారంలో శని, శుక్రులూ 25 నుండి బుధుడూ అనుకూలురు. మాస గ్రహ శుభ స్థితి అన్నివిధాలా అభివృద్ధి ప్రయత్నాలకు సహకరిస్తుంది. శుభకార్య ప్రయత్నాలు కలవస్తవి. ఆరోగ్య విషయంలో పైన వయస్సువారు వాత సంబంధమైన జబ్బులకు లోనవుతారు. బంధోగత ఎక్కువగా ఉంటుంది. కుటుంబ ఆర్థికపరిస్థితులు కొంత మేలుగా ఉంటవి. వార ప్రథమంలో వోడలూ, పడవలలో ప్రయాణం చేయువారు ప్రమాదాలకు గురి కావచ్చు. 25, 26 తేదీల సంధి పనులు, చిత్రదర్శనం.

గ్రంథసమీక్ష

రాఘవరెడ్డి రచనలు

(రచన : శ్రీ గార్లపాటి రాఘవరెడ్డి. ప్రతులకు : సర్పిదాసందాత్రశమము, హనుమకొండ—వరంగల్లు జిల్లా. వెల : రెండు రూపాయలు.)

శ్రీ గార్లపాటి రాఘవరెడ్డిగారికి షష్టిపూర్తి మహోత్సవమును జరిపి వారి శిష్యులును, అభిమానులును—ఆ సందర్భమున వారి రచనల నన్నింటిని కలిపి గ్రంథ రూపమున వెలువించిరి. అట్లు వెలువింపబడినదే ఈ గ్రంథము. ఇందు సావిత్రి—రతి విలాపము—గోపికా వల్లభా—వేణుగోపాలకా అను నాల్గు శీర్షికలతో (వరుసగా 46, 45 77 102(మొత్తము 270 పద్యము లున్నవి. పై శీర్షికలో చివరి రెండును ఆయా మకుటముతో సున్న శతకములు. గోపికా వల్లభ శతకము పద్య సంఖ్య దృష్ట్యా అసంపూర్ణము. వేణుగోపాల శతకము ఇంతకు మునుపు చాలకాలము క్రితము పరిదేవనమను పేరప్రకటింపబడినది.

శ్రీ రాఘవరెడ్డిగారు ఎక్కువగా వ్రాయక పోయినను పరిదేవన ప్రచురణతో ఆయన అచ్చమైన కవి యున్న విషయము విదితమైనది. అచ్చమైన కవికిని, కావ్య నిర్మాణ దక్షుడైన కవికిని చాల అంతర మున్నది. ఆంధ్రవాఙ్మయమున ఇంతవరకు తెలియవచ్చిన శతకములు సంఖ్య నాల్గు వందలకు మించి యున్నవి. అందు మహా ప్రసిద్ధము లైనవి పది పన్నెండు కంటే ఎక్కువ లేవు వాని ప్రసిద్ధికి హేతువు వానిని వ్రాసిన కవుల అచ్చమైన కవితాశక్తియే. తత్కవితా శక్తి లోకజ్ఞత్వము మీదను—వ్యంగ్య వైభవము మీదను, భక్తి ప్రపత్తుల మీదను ఉక్తి వైచిత్రియు మీదను, పూహ వైలక్షణ్యము మీదను, పద్య నిర్మాణ కౌశల్యము మీదను పరుచుకొని యుండి ముఖ్యముగా శతకముల వంటి ముక్తక కావ్యములకు సాగసుందరమును కలిగించును. శ్రీ రాఘవరెడ్డిగారు అచ్చమైన కవి యున్నప్పుడే చెప్పబడిన పన్నియను ఆయనయందు పరమేశ్వర దత్తములై నిహితములై యున్నవని తెలియవలయును.

దేవా నాదగు దృష్టి నీ వగుము నీ
దృష్టిన్ విరోకింతునే
నీ విశ్వంబును నాదు కేలగుము తండ్రీ
దావయీ ధాత్రిన్
సేవజే సేయుదు నాకు చిత్తమగుమా
చిత్తంబునన్ సత్యబో
ధా విర్భావము గూర్తు నీజగతికన్నా
వేణుగోపాలకా !

అద్వైత వేదాంత రహస్యమును అనుభవ రూపమున జీర్ణము గావించుకొని, పరమేశ్వరుని శక్తియే మానవుని కున్నచో ఈ లోకమునకు ఆయనకంటె మానవుడే ఎక్కువ ఉపయోగపడుచున్న విద్యుదాభమైన భావమును పట్టుకొని పూహ వైలక్షణ్యముఖమునను, ఉక్తి వైచిత్రి ముఖమునను—వ్యంగ్య వైభవ ముఖమునను విస్తరించి వ్రాయబడిన పద్య మిది. ముందు వెనుకలతో సంబంధములేక వ్యస్తముగా ఏ పద్యమును కా పద్యము స్వయం సంపూర్ణముగా రాణించగల శతక రచనలయం దెంత కవితాశక్తి యున్న అంత మంచిది. శ్రీ రాఘవరెడ్డిగారి రచ్చట్ట శక్తి సంపన్నులు.

ఈ గ్రంథమున మరి రెండు రచనలున్నవి గదా ! సావిత్రి—రతి విలాపము— అని. అవి రెండును ఒక పాటి ఖండకావ్యములు. సావిత్రి యనగానే మహాభారతము—రతివిలాప మనగనే కుమార సంభవము అనివార్యముగా స్ఫురించితీరును. ఆ మహాకవు లట్లు వ్రాసిపెట్టిరి. ప్రసిద్ధములైన ప్రాచీన జాతి పాటక ప్రాణులతో రచన కుపక్రమించినపుడు అచ్చమైన కవితాశక్తి చాలదు. దాని నిముడ్చుకొన్న జ్ఞానవిజ్ఞాన పర్యాప్తమైన కావ్యనిర్మాణపటుత్వమైన మహామేధ కావలయును.

సావిత్రి యను శీర్షికతో గల పద్యములన్నియు సావిత్రి ముఖమున చెప్పబడిన ఆమె కథయే. అందును ముఖ్యముగా యమునితో నైన సంవాదమే. ఒక పాత్ర ముఖమున ఆ పాత్ర కథనే చెప్పించు పద్ధతిలో ఇంతకు పూర్వము "కుంతి" యను కావ్యము వచ్చినది. శ్రీ రాఘవరెడ్డిగారి ఈ సావిత్రి పద్ధతిలో నున్నది. ఎర్రన్న భారతములో సావిత్రి యమసంవాదమును 30 పద్యములలో వ్రాసెను. శ్రీ రెడ్డిగారు 46 పద్యములలో వ్రాసిరి. మరియు నీ రచన కేవలము పైన చెప్పబడిన పద్ధతిలోనుపూర్తిగా లేదు. కొన్ని పద్యములు పూర్తిగా యముని వాక్యములు కొన్ని సావిత్రి వాక్యములు. అందు దారు పద్యములు కేవలము భారత పద్యానువాదములా నున్నవి. మిగిలినవి భారత ప్రభావములను చుట్టుకొని యున్నవి. శ్రీ రాఘవరెడ్డిగారు సావిత్రిచేత యముని కోరించిన వరములలో చివరిని తనకు సంతానము నొసగుమని, యముడు నలే లనినాడు. భర్త లేక సంతాన మెట్లు కలుగును ? కనుక భర్త నియవలసినదిగా సావిత్రి గడ సరితనను చూపినది. యముడు విధిలేక భర్త నిచ్చినాడు. ఇది శ్రీ రెడ్డిగారు చేసిన కల్పన.

రతివిలాపము మన్మథుడు శివతపోభంగమున కుద్యుక్తుడగుటతో మొదలు పెట్టబడి—మన్మథ దహనానంతరము రతి అంతకు పూర్వము జరిగిన విషయములను పేర్కొనుచు:ఖించుట—శివుడు ప్రసన్నుడై రతి నను గ్రహించుటతో ముగింపబడినది. పరమశివుడు ప్రసన్నుడై రతి నను గ్రహించుట యనునది శ్రీ రెడ్డిగారి కల్పన. రతి తన పతి ఎందు కీరత పనికి పూనుకొనినాడని నిలదీయు ఘట్టమున—

తావనుంగ్నవా రమిత తామసచిత్తులు
—మర్కుమీదనే
కోపము—వారి నాయికకున్ పదు
నెమ్మడు—మాటమాటకున్
శాపము—లోపిలన్ విసుల సన్నము
లిచ్చినదు సుండి భూమి భృ
చ్చాపున కగ్గికన్నిగలు సిద్ధము లిచ్చి
పదిపు బెల్లనే.

ఇట్టి చమత్కారకరులైన పద్యములను శ్రీ రెడ్డిగారు వ్రాసిరి. ప్రసిద్ధ పద్యపు నాతి యుంచి కవిత్వము వ్రాయుటలో ఇట్టి చమత్కారములే అధికముగా నుండును. ఇంతకాలమున కైనను శ్రీ రెడ్డిగారి రచన లోకపో నొక పుస్తకముగా వెలువరింపబడుట సంతోషింప దగినది.

— షేమేంద్ర.

మనికి మిన్నుకుదురు

శ్రీ అబ్బాదాధిపట్ల నారాయణదాసు. ప్రతులకు : శ్రీ యు. సూర్యనారాయణరావు. పండిత నారాయణదాస్ హౌస్. విజయనగరము—2. వెల : మూడు రూపాయలు)

ఇది కేవలం అద్భుతరుగురోరచించిన పురాత నాయుర్వేద విజ్ఞానానికి సంబంధించిన గ్రంథము. శ్రీ నారాయణదాసు బహుముఖ ప్రజ్ఞాశాలితనానికి ఈ గ్రంథ మొక గొప్ప తార్కాణ.

వేదాలు, ఉపనిషత్తులు, అరణ్యకాలు, అష్టాదశ పురాణాలు, పరిశీలించి శ్రీ దాసుగా లొక పెద్ద ఆయుర్వేద గ్రంథం రచించారు. దానిలో పురాతన కాలంలో ప్రచారంలో ఉన్న వివిధరోగ నివారణోపాయాలు, వన మూలికలు, ఆదిగా గల వివిధ విషయాలను గురించి చర్చించారు. అయితే అంతటి పెద్ద గ్రంథము ప్రచురించడానికి తగినంత సొమ్ము లేక ప్రధానకులు 'మనికి మిన్నుకుదురు' అన్న పేరుతో దానిలో ఒక భాగం మాత్రమే ప్రచురించారు.

అథర్వసంహిత, తైత్తిరీయారణ్యకము, ఋగ్వేదము, ఐతరేయ బ్రాహ్మణము, ఛాందోగ్యోపనిషత్తు, ఆదిగా గల పురాతన గ్రంథముల నుండి శ్రీ దాసుగారు సేకరించిన ఆయుర్వేద విషయాలు మాత్రమే సంపాదకులీ సంపుటిలో చేర్చారు.

పురాతనమయిన కొన్ని అథర్వవేద మంత్రాలు, ఆయా రోగాలనుండి రక్షించవలసినది దేవతల సద్భావేనే ఉన్నాయి. మరికొన్ని ఆయా రోగ నివారణకు గూర్చి, ఔషధులను గూర్చి ప్రస్తావిస్తున్నాయి. శ్రీ దాసుగా లొక క్రమపద్ధతి అనుసరించి ఈ గ్రంథంలో ఆయా విశేషాలన్ని పొందుపరిచారు.

ఇది ప్రాచీనాయుర్వేద పరిశోధకులు కొకగని వంటిది. ఈవిధముగల ఆయుర్వేద గ్రంథం తెలుగులో ఇంతకుముందెప్పుడు వెలువడలేదు.

దీనిలో ఇంకొక్క విశేష మున్నది. ఈ గ్రంథ రచనలో అభివ్యక్తమయిన శ్రీ దాసుగారి ప్రజ్ఞ నిరుపమాన మయినది. వారి పుస్తకమంతా చిక్కని చక్కని అచ్చ తెనుగులోనే రచించారు. అచ్చతెనుగులో కావ్యాలు రచించడమే కష్టం. అందులోనూ ఇటువంటి పురాత నాయుర్వేదానికి సంబంధించిన పుస్తకం రచించడం మరింత కష్టం. అయినా శ్రీ దాసుగా రీ విషయంలో బాగా కృతకృత్యులయినారు. వారు వైదిక సంస్కృత భాషలో నిగూఢములైన మూలికల కెన్నింటికో మనలో వాడుకలో ఉన్న అచ్చతెనుగు పేరు లిచ్చారు. అనేకములయిన ప్రక్రియు లిచ్చారు. వాటిలో కొన్ని తిరిగి ఈ నాడు పరిశోధించవలసిన ఆవశ్యకత ఉండవచ్చును. ఉదాహరణకు పిప్పలి వాతరోగ విధ్వంసకమని ఒక వైదికమంత్రం పేర్కొంటున్నది. ఇంకా మరికొన్ని అపూర్వ ప్రక్రియు శ్రీ పుస్తకంలో ఉన్నాయి. ఆయా ఔషధులకు శ్రీ దాసుగా రిచ్చిన అచ్చతెనుగు పేరులు వారి ఆయుర్వేద పాండిత్యానికి, అచ్చ తెనుగులో అత్యద్భుత పరిజ్ఞానకు గొప్ప నిదర్శనాలు. ఈ పుస్తకం పురాత నాయుర్వేద పరిశోధకులకే గాక, అచ్చతెనుగు అభిమానులకు కూడా ఎంతయినా ఉపయోగపడగలదు.

ఇంతటి ఉత్తమ గ్రంథరచనాభావంవల్ల కొంతభాగం మాత్రమే ప్రచురింపగలిగినా మని ప్రకాశకులు తెలియజేస్తున్నారు. ఇది చాలా శోచనీయమయిన విషయం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాని, ఎవరయినా ఉదారులుగాని ఈ గ్రంథం సమగ్రంగా ప్రచురింపజేయవలసి ఉన్నది.

ఈ గ్రంథంలో కొంతభాగమయినా ప్రచురించిన నారాయణదాస అవాఙ్మదిత గ్రంథ మండలివా రభినందనీయులు.

* * *

అష్టకవర్గ జ్యోతిష సిద్ధాంతము

(శ్రీ బి. వి. రామన్. ప్రతులకు: రామన్ పబ్లికేషన్స్ శ్రీ రాజేశ్వరి, బెంగుళూరు—20 వెల: 7 రూపాయల యాభై నయాపైసలు)

ఏదయినా ఒక జాతక చక్రం పరిశీలించడానికి అనేక విషయాలు సమగ్రంగా బోధపరుచుకోవాలి. ఒక్క రాశిచక్రమేకాక, అంశారూఢ చక్రాలు కూడా నిశితంగా పరిశీలించాలి. ఇంకా ఆయా గ్రహాల అష్టక వర్గాలను బట్టి కూడా వాటి బలాబలాలు అని ఉన్న స్థానాల బలా బలాలు నిర్ణయించుకోవాలి. అయితే ఈనాడు ఇన్ని దృక్పథాలతో జాతక చక్రాలు పరిశీలించేవారు వాటా అరుదుగా ఉన్నారు.

శ్రీ బి. వి. రామన్ ఆంగ్లంలో రచించిన ఈ గ్రంథం ముఖ్యంగా అష్టకవర్గాలకు సంబంధించినది. ఆయా గ్రహాలకు, ఇతర గ్రహాల దృష్ట్యా తామున్న స్థితిగతులను బట్టి కొన్ని బిందువు లేర్పడుతూంటాయి. ఈ విధంగా ఎనిమిది బిందువు లేర్పడిన గ్రహంవల్ల పరిపూర్ణ శుభ ఫలితం కలగగలదని చెప్పవచ్చును. బాగా తక్కువ బిందువులు వచ్చి గ్రహం చెడు ఫలితాలు కలిగిస్తున్నది. ఇందుచేత నే దీనికి అష్టకవర్గ పద్ధతి అన్న పేరేర్పడింది.

దీనిని జ్యోతిషంలో సర్వోత్తమ ఫల నిర్ణయ పద్ధతిగా స్వీకరించవచ్చునని శ్రీ రామన్ గారీ గ్రంథంలో సప్రమాణంగా నిరూపించారు. జ్యోతిషంలో ఇటీవలి రోజుల్లో ఆంధ్రదేశంలో కొంత ప్రచారంలో ఉన్నాయి. అంతేగాని అష్టకవర్గ పద్ధతి ఎక్కువగా ప్రచారంలో లేదు. జాతకచక్రాలు ఫలనిర్ణయాలకేకాక, గోచార ఫలితాల నిర్ణయాలకు కూడా ఆ యా గ్రహాల అష్టక వర్గాలు పరిశీలించాలి. లేకపోతే చాలా విరుద్ధ ఫలితాలేర్పడతాయి. శ్రీ రామన్‌గారి గ్రంథంలో భిన్నాష్టక చక్రాలు సర్వాష్టక చక్రాలు వేసే పద్ధతులన్నీ వివరంగా వివరించారు. తరవాత ఆ యా గ్రహాల అష్టకవర్గ బిందువుల ఫలితా లిచ్చారు. ఒక ఉదాహరణ జాతకం తీసుకుని దానికి ఆ యా ఫలితాలు కొన్ని సమేతుకంగా సమన్వయించారు. ఇంకా శోధ్యపిండాలవిర్ణయం కూడా చక్కగా వివరించారు.

అష్టక వర్గాల ఫలితాల నిర్ణయంలో ప్రచీన జ్యోతిష గ్రంథాలలోనే కొన్ని మతభేదాలున్నాయి. శ్రీ రామన్‌గారి గ్రంథంలో ఆ మతభేదాలు కూడా ఉట్టంపించకుండా విడిచి పెట్టలేదు.

(గ్రంథకర్త ఈ గ్రంథం తుది భాగంలో కార్ల్‌మార్క్స్, జవహర్‌లాల్ నెహ్రూ, జినోటో ముస్సోలినీ, శ్రీ రమణమహర్షి, రవీంద్రనాథటాగూర్, స్టాలిన్ ఆదిగాగల ప్రపంచ ప్రసిద్ధుల జాతకాలు కొన్ని అష్టక వర్గ వివరాలతో సహా ఉదాహరించారు.

ఈ రచయితగారు చిరకాలంనించి జ్యోతిషంలో విశేష పరిశ్రమ చేసిన చేస్తున్న విద్వాంసులు. వీరి గ్రంథంలో అష్టక వర్గాలకు సంబంధించిన విశేషాలన్ని చక్కగా క్రోడీకరించి అందరికీ సులభంగా అర్థమయ్యే ఆంగ్లశైలిలో వివరించారు.

ఇది జ్యోతిష విద్యార్థులేకాక, విద్వాంసులు కూడా తప్పక పరిశీలించవలసిన గ్రంథం.

శాస్త్రి.

* * *

"జపము"

(రచయిత : మాధవ పుండరీక పండిట్, అనువాదకులు : శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రి. పబ్లిషర్స్: శ్రీ అరవింద సర్కిల్, నిడదవోలు : పశ్చిమ గోదావరిజిల్లా, వయువారు : శ్రీ మానా వ్రతట శ్రీరాములుగారు, అడ్వాకేటు, కొవ్వూరు, వ. గోదావరిజిల్లా. 44 పుటలు, వెల : —50 న. పై.)

"యజ్ఞానాం జపయజ్ఞోస్మి" అనే భగవద్గీతా శ్లోకము, "జపనిష్ఠో ద్విజః శ్రేష్ఠోఖిల యజ్ఞఫలం లభేత్, సర్వపాప మేవ యజ్ఞానం జాయతేహ మహాఫలం" అనే శివ ధర్మోత్తర శ్లోకము జపము యొక్క ఉత్కృష్టతను విశద పరుస్తున్నవి. అయితే ఆయా దేవతల నామజపము చేసేటప్పుడు ఆ మంత్రార్థముగాని, మంత్ర స్వభావము గాని తెలియనప్పుడు ఆ మంత్రము ఫలించదని మంత్ర ద్రష్టలు శాసించి యున్నారు. మంత్రమును చిరకాలము జపించినప్పుడు భావ తరంగములు బయల్వెడలి అంతరంగ చైతన్య పొరలను కదల్చగా చివరకు ఒకనాడు ఈ పారలోగి మంత్రములోని నిగూఢ సత్యము సాక్షాత్కార మగునని శ్రీ అరవిందులు గూడా తమ "సావిత్రి" అను గ్రంథములో తెలిపియున్నారు.

జప ప్రభావము, జపవిధానము మొదలైన ఉత్కృష్టమైన విషయాలను గురించి శ్రీ మాధవ పుండరీక పండితులు సంగ్రహంగా రచించిన ఈ పుస్తకాన్ని శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రిగారు సుబోధకమగు శైలిలో అనువదించినారు.

ఇంకను గాయత్రీ మహా మంత్రానికి అరవింద సంప్రదాయ పూర్వకమైన వ్యాఖ్యానము గూడా సంగ్రహముగా వివరించబడినది.

శ్రీ అరవిందుల పూర్ణయోగ సాధకులకు తదితర ఆస్తిక మహాజనులకు పుస్తకము అవశ్య పఠనీయ మనుచు చెప్పవలసి ఉంది.

ఉపనయన ఆశీస్సులు

గుంటూరు పండరీపురం కావుడు శ్రీ పాలుట్ల సాలంకయ్యగారి కు మారుడు చి. వెంకటకృష్ణారావు ఉపనయన సందర్భమున ఆంధ్రప్రదేశీయ ఆస్తానపండితులు మహామహోపాధ్యాయ మద్వద్రి కాశీ కృష్ణాచార్యులుగారి అధ్యక్షత 15—5—63న జరిగిన పండిత కవి సమ్మాన సభలో పటువుకు ఒసంగిన శుభాశీస్సులే ఈ పుస్తక రూపము దాల్చినవి.

శ్రీయుతులు కాశీ కృష్ణాచార్యులు, వళ్లే ప



దక్షిణేశ్వరము

గంగాతీరమున శ్రీ దక్షిణేశ్వర మందలి శ్రీ కాళికాదేవి ఆలయము. ద్వాదశమాసముల ఆలయములు.

శ్రీ పతితపావని భాగీరథీ పుణ్యనదీతీరమై, జగన్మాత శ్రీ కాళికాదేవి నిత్యనివాస నిలయమై, పరతత్వజ్ఞులు, ప్రశాంతాత్ములు, అవధూతలు, జీవన్ముక్తులు రామకృష్ణ పరమహంస, వివేకానందునకు నందనవనమై తీర్థ, క్షేత్ర, దైవతముల మహత్త్వమున త్రిగుణితముగా, వంగరాష్ట్రమున కలకత్తా పరిసరములలో ప్రకాశమానమవుతున్న దివ్య క్షేత్రము దక్షిణేశ్వరము. తర తర తరంగ మనోహరోత్తుంగ చలత్తరంగ గంగపై నుంచి వచ్చు మందమారుతము, మందార, జాతీ, చంపక, మాలతీ, మల్లీ, మరువక, నవనీత పుష్పసంభరిత సుందర సౌరభము, ప్రశాంత అమ్రము, వట విటపీతరువితీతము అయిన ఆ ప్రాంత మనోజ్ఞ దృశ్యము చూసిన ఇది కేవల శ్రీ దక్షిణామూర్తి నిలయమని పించును.

కాళీ మందిరము

ద్వాదశ ప్రతిష్ఠిత లింగ పరివేష్టితమై, నవ్యోన్నత, నవగోపుర పరిశోభితమై, భక్తులు ఈప్సితార్థసిద్ధికి, పరబ్రహ్మ ప్రాప్తికి తావలమైన కాళీమూర్తి స్థానస్థలియై వెలుగొందు ఈ దివ్య యాత్రాస్థల సందర్శనము ముహూర్త బ్రహ్మానంద ప్రాప్తిస్థానముగాదా! ఇద్దరి ఆ దేవి 'మహిమ—అద్దరి ఆ భగజ్జనని అనుంగు బిడ్డలు రామకృష్ణ, వివేకానందాది పరివ్రాజకుల ప్రార్థనా మందిరములు, సమాధులు—

దక్షిణేశ్వర మందలి శ్రీ కాళికాదేవి మందపము.

శ్రీ పి. వి. ఆర్. శర్మ

ఉభయ తీరముల ఆ తల్లీబిడ్డల ఆధ్యాత్మిక లీలలు ముక్తికి త్రోవలు. అచ్చట పీచు ప్రతి పిల్లతెమ్మెరయు, అచ్చట ప్రవహించు ప్రతి నీటిబిందువును, అచట ఉన్న ప్రతి మృత్తికాణువును ఉత్తేజకరములు. సకల శుభప్రదములు. అట నడుగిడు, యాత్రికుల కొక దివ్యాధినివేశము ఆవహించి ప్రశాంత మనస్కులు చేయును. ఆ ప్రదేశమును దర్శించు భక్తులు భక్తి సామ్రాజ్యమున ఓలలాడుదురు.

పవిత్ర తరంగిణి గంగ

గంగలో నడయాడు నడవలు నదిని తరించుటకు అలంబనములు. భవసాగరమును తరించుటకు మహాత్ముల బోధలు తరణోపాయములు. సర్వదేవ నమస్కారములు శ్రీ కేశవునికే చెందునట్లు, సర్వమతసారము రామకృష్ణ బోధామృతమై ఇచటి పవిత్ర గంగా స్రవంతిలో పొంగులువారి, సాగరమును చేరి, ఖండఖండాంతరములకు ప్రసరించినది.

ఇక్ష్వాకుకుల తిలకుడు శ్రీ భగీరథుడు తన పితరులైన సగర పుత్రుల తరింపచేయుటకై చేసిన కఠోర తపఃఫలితముగా, గంగ దివినుండి దిగివచ్చి, శంకర జటా జూటమున నిలచి, మెల్లన జారి, మేరు సమానమగు గిరి శృంగములనుండి ఒక్కుమ్మడి దుమికి, గంతులిడి, ప్రేళ్లుకిడి, సుళ్లు తిరిగి, నడగడి నడుమ్మలపై మైదానములచేరి, ఉత్తుంగ తరంగసంకుల పరవళ్లు త్రొక్కి, జనపదముల సంతోషభాగ్యశ్రీల నరారవేసి, శ్రీరాము, శ్రీ కృష్ణాది అవతార పురుషుల పితృస్థలముల కాటపట్టయి, కాశీ, గయ, ప్రయాగ—ఆధ్యాత్మికక్షేత్రాదికములు పునీత మొనర్చి నిజ కాంతుని సాగరుని చేరి ఉద్దేశ్యమును అధిగమించిన మీగుణమే ఆ నిర్మల సుందరిని వీచికలదూగు రాయంచలు పరవహింపలు. ఆ జగజ్జనని లీలావిలాస మాధుర్యమే వారి అహోరాత్ర వ్యాపారము. 'బ్రహ్మ సత్యం, జగన్మిథ్య, జీవో బ్రహ్మైవ, నాపరః' అన్న అద్వైతాత్మధామ భూతియే వారి సంతత ధ్యాన మంత్రము. 'బ్రహ్మయే నేను', 'నేనే బ్రహ్మము' అన్నదే వారి తారక మంత్రము. అద్యంత రహితుడు, సాకారుడు, నిరాకారుడు పరమేశ్వరుడు. ఆ అద్వైతమే, అవ్యయ, సచ్చిదానంద పరబ్రహ్మమును నిర్వికల్ప సమాధిన పొంది, తాము తరించి, భక్తకోటిని తరింపచేసిన మహాత్ముల పాదరజముచే ప్రతి అంగుళము పవిత్రమైన దీ దక్షిణేశ్వరము.

గురుశిష్యులు

కాశ్మీరమునుండి కన్యాకుమారివరకు భారతావని అత్యంత భక్తి శ్రద్ధలతో వివేకానందుని శత జయంత్యుత్సవములు ఆనందోల్లాసముతో కోలాహలముగా ఇటీవలనే జరిపినది. నిద్రాణమైఉన్న భారతజాతిని ఆధ్యాత్మికానుభవమున జాగృత మొనర్చి, ఉపనిషత్సారమును సర్వజన సులభముగా అందించి, సర్వమానవ సౌభ్రాతృత్వమును, విశ్వమానవ కల్యాణమును కాంక్షించి, అందుకు కంకణమున ప్రాణముస్థంతవరకు కృషి చేసిన మహనీయుడు శ్రీ వివేకానందుడు. భారత వేదాంత జ్యోతిని ప్రాచ్య, ప్రతీచీ ఖండములకు, ఖండఖండాంతరముల వ్యాప్తి చెందించిన ఆతని సాహసము అపార గురుకరుణా జనితమే. వ్యక్తులు నియమ నిష్ఠాగరిష్ఠులు, శీలవంతులు అయినగాని జాతి ప్రబుద్ధము గాదని ఆయన ఎలుగెత్తి చాటెను. "వ్యక్తి బలమే జాతి బలము. ఎండువలన దేశ హితమును కోరు ప్రతి మానవుడును, అత డేవృత్తి నవలంబించినను, సత్శీలవంతుడై, త్యాగము, ధైర్యము, సాహసము, ఆత్మ గౌరవము, సేవ అను సద్గుణములు సంపరచుకొనవలెను" అని బోధించెను. పారతంత్ర్యమున తరతరములుగ నలిగిన భారతీయులకు దేశాభిమానము, దేశభక్తిని నూరిపోసిన దేశభక్తుడు వివేకానందుడు. ముక్కారమైన పొరుగుజాతి మన పవిత్ర భారత భూమిపై దురాక్రమణచేసిన ఈ తరుణమున ఆ మహామహుని బోధనల మనన, ధ్యాన, సంస్మరణ, ఆచరణలు ఎంతయో అవశ్యకములు.

శ్రీ వివేకానందుడు బేలూరులో తాను పరమపదమును స్వీకించి, మానవసేవా దీక్షను తన సతీర్థులైన యతీశ్వరులకు ఇచ్చెను. తన గురువు శ్రీరామకృష్ణుని అర్పించి గురువునకు తగిన—అజ్ఞాను వర్తియై మించిన శిష్యుడనిపించెను. ఆ గురుశిష్యులు ఇరువురు వారికి వారే సాటి.

శ్రీ వివేకానందుల గురువు శ్రీరామకృష్ణపరమహంస శ్రీ కాళీదేవి సేవలో వండిపోయినాడు. పంతతమ ఆ జగదంబ పాద పద్మయుగళీ చింతామృత పానమున ఈ విశ్వమునే మరచిపోయినాడు. ఆ తల్లి లీలలు గానంచేసినాడు. శిష్యులచే గానము చేయించినాడు. ఒకచో గంతులు వేసినాడు. వేరొకచో మహిమల అమృత వాక్కుల అనేయముగా అభివర్ణించాడు. ఒకచో తన్మయత్వము పొందాడు.



శ్రీ వివేకానంద మందిరము.

భారతభూమి అట్టి పరమ భాగవత శ్రేష్ఠులకు, యోగ నిష్ఠాగరిష్ఠులకు, కారణ జన్ములకు పుట్టినిల్లయినందుననే గదా పరమ పవిత్రమైనది. మహా మహిమోపేతమైనది. అజేయమైనది. నిర్వికల్ప సమాధిని పొందినవారా గురుశిష్యులు. ఆత్మజ్యోతిని తాము దర్శించి శిష్యకోటికి చూపించినవారా దివ్యమూర్తులు. అట్టి మహాపురుషుల సంశ్రయము, తీర్థరాజముల దర్శనము, కలుషనివారిణి, అఘహారిణి, కల్యాణ ప్రదాయిని, గంగాతరంగిణి స్నానము జన్మోపరతారకము. ముక్తికి సోపానము!



దక్షిణేశ్వర మందలి పంచవటి.

'మరీచిక'

(రచన : శ్రీ ఇరువారం లోకనాథం, 71 పేజీలు, వెల : రూ1, ప్రతులకు : పద్మశ్రీ లండ్కో, విశాఖపట్నం)

ఈ కథాసంపుటిలో ఆరు కథలున్నాయి. మొదటికథ పేరే పుస్తకంపేరు. తక్కిన కథలు— పేరులో పెన్నిధి, బడిపంతులు, బీవీరం విలువ, దరిద్రుని కోర్కె, వక్రరేఖ. కథలన్నిటిలోకీ 'పేరులో పెన్నిధి' అనే కథ చాలా చక్కగా ఉంది. కడుపుబ్బ నవ్విస్తుంది.

నక్షత్రాలు

ఖగోళంలో ఉండే గ్రహాలు, నక్షత్రాలు మొదలైన వాటి ఉత్పత్తిని, పరిణామాన్ని గురించిన శాస్త్రం ఇటీవలి కాలంలో ఎంతో అభివృద్ధి చెందింది.

నక్షత్రాలు ఏర్పడే విధానం ఇంకా కొనసాగుతూనే ఉందని, అవి గుంపులు గుంపులుగా ఏర్పడుతూనే ఉన్నాయనీ, నమ్మడానికి చాలా ఆధారాలున్నాయి. అయినప్పటికీ, నక్షత్రాలు దేనితో అయితే ఏర్పడుతున్నాయో, ఆ ప్రోటోస్టెల్లార్ పదార్థాన్ని గురించి మాత్రం ఇంకా ఇదమిద్ధమని తేలలేదు.

సోవియట్ యూనియన్‌లోని, ఇతర దేశాలలోని శాస్త్రజ్ఞులు చాలామంది, ఈ గ్రహాలు, నక్షత్రాలు మొదలైనవి ప్రధానంగా వాయువులోను, దుమ్ములోనూ ఏర్పడుతున్నాయనే అంటున్నారు.

కాని ఇటీవల జరిగిన పరిశోధనలను బట్టి అది సరికాదనిపిస్తోంది. ముఖ్యంగా పై సిద్ధాంతం, గగనసీమలో నక్షత్ర సమూహాలు ఇదివరకటికంటె ఎక్కువ అవుతున్నాయన్న విషయానికి సమాధానం చెప్పలేకపోతోంది. కొత్త నక్షత్ర సమూహాలు ఏర్పడుతున్నాయన్న సంగతి 1949 లో మొదట కనుగొనబడింది. తరువాతి పరిశీలనల్లో అది నిజమేనని తేలింది.

ఈ నక్షత్ర సమూహాలు ఏర్పడే విధానం గగనసీమలో ఉండే పదార్థం, ఎక్కువ సాంద్రతనుండి తక్కువ సాంద్రత గలదిగా మారే విధానంతో సంబంధం ఉందని అనుకోవలసి వస్తోంది.

ప్రోటోస్టార్ సిద్ధాంతం

నక్షత్ర నిర్మాణాన్ని గురించిన పై సిద్ధాంతం మొట్టమొదట విక్టర్ అబార్ట్ సుమియాన్ అనే సోవియట్ శాస్త్రజ్ఞునిచే ప్రవేశపెట్టబడింది. గత పదేళ్లుగా ఈ వ్యాసకర్త, అతని అనుచరులచే అది అభివృద్ధి చేయబడింది. ప్రోటోస్టార్స్‌తో ఏర్పడిన ఖగోళ పదార్థం యొక్క సాంద్రత విడిపోవడం మూలంగానే నక్షత్ర సమూహాలు ఏర్పడుతున్నాయని వారి నమ్మకం. కొత్త కొత్త నక్షత్ర సమూహాలు కనబడుతూ ఉండడమే ఈ నూతన సిద్ధాంతాన్ని బలపరుస్తోంది. ఇది ఇప్పుడు చాలమంది నమ్ముతున్న పాతసిద్ధాంతానికి విరుద్ధం.

ఈ కొత్త ప్రోటోస్టార్ సిద్ధాంతాన్ని సరిజూసుకోవడం కోసం బైయురాకాన్ ఖగోళ పరిశీలనాలయం రెండు రకాల పరిశోధనలను ఆరంభించింది. గగనసీమలో అత్యధిక సాంద్రతగల పదార్థం ఉందని రుజువు చేయడానికి గల ఆధారాలేమిటో తెలుసుకోవడం ఒకటి. ఆ అత్యధిక సాంద్రత గల పదార్థం ఏయే రకాలుగా మారవచ్చును అని తెలుసుకోడం రెండవది.

ఇంతవరకు సాధించిన ఫలితాలను ఈకొత్త సిద్ధాంతాన్ని బలపరుస్తున్నాయి.

ఈ ప్రోటోస్టార్సు, ఆకారంలో చాలా చిన్నవిగాను, తక్కువ కాంతిగలవిగాను ఉంటాయి గనుక వాటిని పరిశీలించడం చాలా కష్టమైన సమస్య. లేకుంటే వాటిని ఇది వర కెప్పుడో తెలుసుకుని ఉండేవారు. నక్షత్ర సమూహాలలో ఇటీవల కొత్తగా ఏర్పడిన "పిల్ల" తారలు పై సిద్ధాంతాన్ని రుజువు చేయడానికి చక్కని ఉదాహరణలుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే వాటిలో ఇంకా మాతృసంబంధమైన ప్రోటోస్టెల్లార్ పదార్థపు అవశేషాలుండి ఉండవచ్చు. పరిశోధనలు తెల్పే మరొక విషయమేమంటే, వాటి కాంతిలో మినుకు మినుకు మనే మార్పులు, వాటి ఉపరిభాగపు ఉష్ణోగ్రత పెరుగుతూ ఉండడంవల్ల గాని, ఆ నక్షత్రాలు పెద్దవి అవుతూ ఉండడంవల్లగాని సంభవించడం లేదని, అదేమిటో మనకింకా తెలియని దాని ఉపరిభాగపు పదార్థంనుంచే వెలువడుతోందని అనుకోవలసి వస్తోంది. సాధారణంగా ఆ కాంతి వలయాలుగా వెలువడుతుంది. ఒక్కొక్కప్పుడు భగ్నమవవచ్చుకూడ.

ఈ శక్తి ఎక్కడినుంచి వస్తోంది? అది నక్షత్రాలలోపలి భాగం నుంచే వస్తోంది. మండే తారలని చెప్పబడే వాటినుండి కొద్ది నిమిషాల కాలంలో వెలువడే ఈ శక్తి, కొన్ని కోట్ల హైడ్రోజన్ బాంబులు ఒకేసారి పేలిస్తే ఉత్పత్తి అయ్యేశక్తితో సమానం.

ఏమైనప్పటికీ, ఈ మార్పు చెందే తారల నుండి అంత శక్తి ఎలా వెడువడుతోందో, మనకు తెలిసిన థెర్మో న్యూక్లియర్ సూత్రాలేవీ సమాధానం చెప్పలేకుండా ఉన్నాయి. ఎందుకంటే ఆ శక్తి ఉత్పన్నమయ్యే తారల ఉపరిభాగపు ఉష్ణోగ్రత, అంత మార్పు రావడానికి తగినంతగా లేదు.

నక్షత్ర వీధులను, పెద్దపెద్ద తారా సమూహాలను గూర్చి చేసిన పరిశోధనలు, నక్షత్ర మండలంలో అత్యధిక సాంద్రత గల్గిన పదార్థం ఉందని తెల్పుతున్నాయి.

మనకు దగ్గరలో ఉన్న ఆండ్రోమేడా నెబ్యులా అనబడే నక్షత్ర సమూహం, నిరంతరం రకరకాల వాయు పదార్థాన్ని విడిచిపెడుతోందని రుజువైంది. మన ముందే నక్షత్ర సముదాయం కూడ అదే పని చేస్తోంది.

ప్రతి నక్షత్ర సమూహమూ, దాని చరిత్రలో ఇంతవరకు విడిచిపెట్టిన ఆ వాయుపదార్థం ఇప్పటికి కొన్ని కోట్ల సోలార్ కొలప్రమాణాలు అయి ఉండాలి. ఈ వాయు పదార్థాన్ని విడిచిపెట్టే మూల పదార్థం ఎంత చిన్నదిగా ఉంటుందంటే అత్యంత అధునాతనమైన దూరదర్శిని కూడ దాని నిర్మాణం ఏమిటో తెలుపలేక పోతోంది. దీనికి మనమిచ్చే సమాధానమేమిటి? మనం చెప్పగల్గినదల్లా ఒక్కటే. నక్షత్ర సమూహానికి చెందిన మూల పదార్థంలో ఉండే భౌతిక పరిస్థితులు, ఇతర కాస్మిక్ పదార్థాలకు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ముఖ్యంగా దాని సాంద్రత చాలా ఎక్కువగా ఉండి ఉండాలి.

శక్తివంతమైన రేడియో తరంగాలను, కాంతిని విడుదల చేస్తూ ఉండే రేడియో నక్షత్ర సమూహం అనబడేది కూడ, ఈ ప్రోటోస్టెల్లార్ సిద్ధాంతాన్ని బలపరచడానికి తగినంత అవకాశాన్ని కలిగిస్తోంది. ఒక పదేళ్ల క్రితం వరకూ ఈ రేడియో నక్షత్ర సమూహం అనేది, నక్షత్ర సమూహాలు ఒకదాని కొకటి కొట్టుకొనడంవల్ల ఏర్పడుతుందని విశ్వసించ బడేది.

కాని, బైయురాకాన్ నక్షత్ర పరిశీలనాలయం వారు రేడియో నక్షత్ర సమూహంలో మూలపదార్థం శిథిలమవుతూ ఉండడంవల్ల ఈ రేడియోకిరణాలు వెలువడుతున్నాయని రుజువు చేశారు.

ఈ కొత్త భావన ఇంకా అనేక నూతన పరిశోధనలకు దారితీస్తోంది. దీన్నీనాడు అంతా అంగీకరిస్తున్నారు కూడ.

హైపెరాన్లు

సామాన్యంగా ప్రకృతిలో అత్యంత సాంద్రతగల పదార్థాలున్నాయా? నక్షత్ర మండలంలో తెల్ల మరుగుజ్జులు (White Divarfs) అనబడే తారలు అలాంటి నిర్మాణం గలవేనని తెలుసుకొనబడింది. వాటి సాంద్రత ఎంత ఎక్కువంటే, ఒక ఘనపు సెంటీ మీటరులో కొన్ని టన్నుల పదార్థం ఉంటుంది. ఈ తెల్ల మరుగుజ్జు తారలు, ప్రధానంగా క్షీణించిపోతున్న (Degenerate) వాయు పదార్థం నుంచి ఏర్పడతాయి.

ఈ "క్షీణించి పోతున్న" వాయువులో ఉన్న రేణువుల సాంద్రత, మామూలు అణుసాంద్రతను మించి ఉంటుంది. ఒక ఘనపు సెంటీ మీటరులో కొన్ని కోట్ల టన్నుల రేణువులుంటాయి. వాటిని హైపెరాన్లు అంటారు. ఆ వాయువు పదార్థం యొక్క సాంద్రత తగినంత ఎక్కువగా ఉంటే, దానిలో ఈ హైపెరానులు, ప్రోటానులు, న్యూట్రానులకంటె అధిక సంఖ్యలో ఉంటాయి. మన భూమిమీద వాతావరణంలో అయితే ఈ హైపెరాన్ అణువులు ఎక్కువ కాలం జీవించవు. అత్యధిక సాంద్రత గల వాయుపదార్థంలోనే అవి నిలకడగా ఉండి ఉండాలి.

ఈ సిద్ధాంత పరిశోధనలన్నీ, అత్యంత సాంద్రత ల నక్షత్రతారలలో ప్రధానంగా ఈ హైపెరానులే ఉండి ఉండారని శాస్త్రజ్ఞులు నమ్మినన్నారు. దీన్నిబట్టి మామూలు అణుసాంద్రతకంటె అత్యధి సాంద్రత గల్గిన హైపెరాన్ నక్షత్రాలు ఉండి పదార్థం ఎంత చిన్నదిగా ఉంటుందంటే ఉండాలి.

సింకియాంగ్

(పేజీ తరువాయి)

దీనికి చేయూత నిచ్చిదేశాని, సరిహద్దుల వివాదాలు చాలకాలం నుండి వున్నాయి. భారత సరిహద్దులలో చైనా ఎల్లాగ పేచీ లేవనెత్తిందో సరిగా అల్లాగే రష్యాతో పేచీ పడుతూంది." ఎప్పుడో మా పూర్వీకులు బలహీనంగా వున్నప్పుడు మీరు మా భూభాగాలు గుంజుకున్నారు. ఇప్పుడవి వదలివేయండి" అంటూంది చైనా. అన్ని ప్రాంతాలకన్నా—రష్యా—చైనాలమధ్యన సింకియాంగ్‌లోనే వివాదం ముదిరి, శరీరాలు కలపను అవకాశాలు అధికంగా వున్నాయి. దాదాపు 7 లక్షల చదరపు మైళ్ళు విస్తీర్ణం వున్న సింకియాంగ్ భారత దేశంలో సగానికన్నా పెద్ద వుంటుంది. కాని జనాభా 45 లక్షలు మాత్రమే. విశాలమైన ఎడారులు, కొండలు, లోయలు, పరస్పులతో నిండివున్న ఈ భూభాగంలో — ఇంతవరకూ ముట్టుకొని చమురు, ఇనుము, రాగి, గంధకం, పటిక, జొన్న మొదలైన ఖనిజ సంపద ఎంతో వున్నదట. అచ్చటున్న కొద్దిపాటి జనాభా పశువులు, గొర్రెలు, కొద్దిగా వ్యవసాయంపై మాత్రమే జీవిస్తున్నారు. 90 శాతం జనాభా మహమ్మదీయులు. ఇందులో టర్కిష్‌జాతి అధికం. కజాక్, కిరిగిజ్, మంగోల్ తెగలు మిగిలినజాతులు. కాని అంతా సన్నీతెగకు చెందిన మహమ్మదీయులు. ఒక వంతుగావున్న మంగోల్‌వారు మాత్రం బౌద్ధ మతస్తులు. టర్కీలోవున్న, రష్యాలోవున్న, సింకియాంగ్‌లోవున్న మహమ్మదీయులు నివసించే ప్రాంతాలన్నీ కలిసి టర్కిస్తాన్ చెయ్యాలని వీరు అనేక పోరాటాలు సాగించారు.

కాని చైనా కమ్యూనిస్టుల స్వాధీనమైన తర్వాత, సింకియాంగ్‌ను సంపూర్ణంగా స్వాధీనం చేసుకున్నారు. కమ్యూనిస్టు నియంతృత్వాన్ని దృఢతరం చేసుకోవాలని స్థానికప్రజలను లొంగదీయాలని ఎంతగానో ప్రయత్నించి విఫలమైన చైనా — జాతీయవాదులైన మహమ్మదీయులపై విశ్వాసం కోలుపోయి — చైనానుండి జనాభాను తిగుమతి చేసినది. నికటమైన జాతి అంటే "హాన్స్" అంటారు. 30 లక్షల మందిని సింకియాంగ్‌లో దింపి — చైనాకు తిరుగుబడడానికి తిరస్కరించిన మహమ్మదీయుల అస్తులను స్వాధీనం చేసుకొని చైనావారికి అప్పచెప్పారు. బలవంతాన సింకియాంగ్ యువతులను చైనావారికి వివాహం చేస్తున్నారు. ఆ విధంగా చైనాజాతిని సింకియాంగ్‌లో నాటి చేయుటకు పెద్దపెట్టున ప్రయత్నించడంతో మహమ్మదీయ మతంపై నాస్తిక ప్రచారం బలవంతంగా రుద్దడంతో, 1954 నుండి 1961 లోపల ఎన్నోసార్లు తిరుగుబాట్లు సాగాయి. ఈ పోరాటాలను రష్యా రహస్యంగా బలపరచస్తూ సింకియాంగ్‌లో కాలుపెట్టాలని ప్రయత్నిస్తుందని, ఆవిధంగా చైనాకు రావలసిన భూభాగాల సమస్యలను దాటివెయ్యాలని కుట్ర పన్నుతూందని చైనావాదం. యుద్ధోన్మాదులుగా మారి, ప్రజల కష్టాలను కన్నెత్తి చూడను తిరస్కరించిన చైనాపాలకులపై ఆసంతృప్తియే సింకియాంగ్ తిరుగుబాట్లకు కారణాలని, పాత చైనామార్గక్రమణ దారులకు మళ్లే చైనా కమ్యూనిస్టులు పొరుగువేళాల సరిహద్దులపై చేయులేస్తే జరిగే ఫలితమే ఇది అని రష్యా వాదం.

కఠిన జలం

సాధారణ పరిస్థితులలో మామూలు నీటికికూడ కొన్ని కఠిన లక్షణాలుండకపోవు. కఠినజలం (Heavy water) లో కొంత ఉదజనికి బదులు, డ్యూటీరియం (Deuterium అనే బరువైన ఐసోటోపులు ఉంటాయి.

ఈ "కఠిన జలం" శరీరం యొక్క ప్రధాన కార్యకలాపాల మీద ఎటువంటి ప్రభావం కలిగి ఉంటుంది?

పరిసరాలలో ఉండే రకరకాల ఐసోటోపిక్ నిర్మాణాలకు శరీరాలు అలవాటు పడతాయ పరిశోధనలు తెల్పుతున్నాయి. తగినంత కఠిన జల లక్షణం గల నీటిలో సముద్రపు పాచి తెచ్చిపడేస్తే మొట్టమొదట వాటికణాలు పూర్తిగా విడిపోతాయి. అదే సమయంలో ఆ కణాల స్వభావం బాగా మారిపోయి అని పెద్దనిగా తయారవుతాయి.

ఎక్కువ కాలం అందులోనే ఉంటే మళ్లీ వాటి కణ విభజన గమనం మామూలు స్థితికి వస్తుంది. ఆ పాచిని తీసి తిరిగి మంచినీటిలో వేస్తే అవి మళ్లీ స్థంభించిపోతాయి. తిరిగి కొంత కాలానికి మామూలు స్థితికి వస్తాయి.

శరీరం ఒక పరిసరానికి అలవాటు పడితే, దానిలో ఉన్న నీరు, పరిసరాలలో ఉన్న నీరు, ఐసోటోపిక్ నిర్మాణంలో ఒకే మాదిరి అవుతాయి. ఇది ఎలా జరుగుతుంది? శరీరంలో ఉండే నీటికి బదులు, పరిసరాల నీరు ప్రవేశిస్తుందా లేక మామూలు ఉదజనికి బదులు డ్యూటీరియం వస్తుందా? జీవ కణాలపై నీటి ప్రభావం ఏమిటో తెలిస్తేనే గాని దీనికి సమాధానం దొరకదు.

దీనిపై పరిశోధనలు జరిపిన ఎస్. జస్డ్ రోజెన్‌స్కీ ఎన్. జి. పోల్ అనే సోవియట్ శాస్త్రజ్ఞుల సిద్ధాంతం ప్రకారం ఐసోటోపుల ప్రభావాలు నీటి మార్పుకు మాత్రమే పరిమితమై ఉంటాయి. శరీరంలోని మిశ్రత కణ సముదాయాన్ని అవేమీ చేయవు. ఇది సరియైనదా కాదా తెలుసుకోడానికి శరీరంలోని జీవకణాలను తీసి, పాడిగాను, తడిగాను పరిశీలించారు.

మాస్కో యూనివర్సిటీలోని భౌతిక శాస్త్ర శాఖలో దీనిపై జరిపిన పరీక్షలలో పై సిద్ధాంతం సరియైనదేనని రుజువైంది. "కఠిన జలం"లో జీవకణాలు ఉద్భవించడం, అభివృద్ధి అవడం మందంగా జరుగుతుంది.

మామూలు నీటిలో జీవకణాలు తొందరగా పుడతాయి, తొందరగా పెరుగుతాయి. తొందరగా యుక్త వయస్సుకు వస్తాయి. తొందరగా సంతతిని కంటాయి. తొందరగా చనిపోతాయి. "కఠిన జలం"లో అలాకాదు. ఆలస్యంగా పెరిగి, ఆలస్యంగా సంతతిని కని, ఆలస్యంగా మరణిస్తాయి. కుక్కగొడుగుల విషయంలో ఈ తేడా మూడురెట్లు ఉంది.

ఈ సిద్ధాంతాన్ననుసరించి, భవిష్యత్తులో జీవశాస్త్రంలోనూ, వైద్య శాస్త్రంలోనూ, కఠినజలం ద్వారా, శారీరక ప్రధాన కార్యకలాపాలను కావాలంటే మందగింప చేయడం జరగవచ్చు.

ఋతుక్రమం అలస్యమైతే?
విశారదవధువు ప్రఖ్యాతిగాంచిన దేవిపిల్సు వాడండి
ఋతుక్రమం 28 మాత్రలు వెల రు.0/11 సగం కోర్సు జార్టెట్టు 14 మాత్రలు వెల రు.0/6 ఒక్కటి అడగండి ప్రతిదోటలోనూ దొరుకును
దేవి పిల్సు, ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగా కాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును
1 అన్ని సంబంధములలోను శీఘ్రగుణమగును, ఉపయోగము గాను పనిచేయును ..
2 పిల్లలకును ఉపయోగమగును ఎట్టిహాని కలగదు.
MANUFACTURERS SEENU & CO., MADRAS-21 Selling Agents DEVI AGENCIES, MADRAS-21
స్టాకిస్టు: మెసర్స్. డి. జె. పరేఖ్ & కంపెనీ, సుబాస్‌రోడ్, సికిందరాబాద్.

దాదాపు 84 సంలు పేరు పొందిన
రాణిమార్కు పెంకులు
మాత్రమే వాడండి
మీ ఇంటికప్పు భద్రంగా ఉంటుంది
పూర్తి వివరములకు
కాలికట్ టైల్ కంపెనీ ఫెరోక్ (దక్షిణమలబార్)

మీవంటి ఉత్సాహవంతులైన యువకులకు
ఫిలిప్స్
సైకిల్ అవసరము



అందంగా ముద్దులొచ్చే ఫిలిప్స్ సైకిల్ మీవంటి నేటి ఉత్సాహవంతులైన యువకుల ఆవశ్యకతలకు అనుగుణ్యంగా నిర్మించబడినది. ఎంత చెడతొక్కినా తట్టుకొనేటట్టు అచ్చమైన టెంపర్ ఉక్కుతో తయారైంది. ప్రపంచమంతటా 70 యేళ్ల బట్టీ ప్రశస్తమైన ఫిలిప్స్ సైకిళ్లు టి. ఐ. సైకిల్స్ వారి అధునాతన ఫ్యాక్టరీలో నిర్మింపబడుతున్నాయి.

PHILLIPS ఫిలిప్స్
టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు — మద్రాసు
IWT/TIC/PH-2

అల్జీరియా సరిహద్దులోని స్థావరం మొరాకో వశం

10 మైళ్లలోపలకు బెల్లా సేనల తరిమివేత: సమితికి అల్జీరియా అధ్యక్షుని ప్రయాణం వాయిదా

అల్జియర్స్, అక్టోబరు 18: మొరాకో-అల్జీరియా సరిహద్దుల్లోనున్న టిరోజంతా భీకరయుద్ధం సాగిందనీ, ఆ యుద్ధంలో మొరాకో సైన్యాలు టెండ్‌జోబ్ అనే ప్రాంతాన్ని పునఃస్వాధీనమించుకున్నాయని అల్జియర్స్ రేడియో గతరాత్రి ప్రకటించింది.

దాదాపు 6 వేల మొరాకో సైన్యం టాంకులు, సాయుధ వాహనాలు అండతో, ఆ స్థావరాన్ని ఆక్రమించుకొని వున్న 500 మంది అల్జీరియన్‌లకు 15 కిలోమీటర్లు వెనుకకు త్రోసివేశారనీ, ఈ యుద్ధంలో 5 గురు అల్జీరియన్ సైనికులు మరణించారనీ గూడా ఈ రేడియో ప్రకటన తెలియ జేస్తున్నది.

ఈ సరిహద్దుల్లో మొదట ఈ రెండు రాజ్యాల మధ్యన పోరాటం హస్సీ బైదాటెండ్‌జోబ్ అనే స్థావరాల వద్ద ప్రారంభమైంది. ఇందులో ఇప్పుడు టెండ్‌జోబ్‌ను మొరాకో సైన్యాలు వశపరచుకున్నాయి. హస్సీ బైదా ఇంకా అల్జీరియన్ చేతుల్లోనే వుంది.

మొరాకో ప్రతినిధులతో శాంతి సాధనకు మంతనాలను జరపడానికి పోయిన అల్జీరియా అధ్యక్షుని ప్రతినిధి శ్రీ మహమ్మద్ మాజిద్ గతరాత్రి మొరాకోనుంచి తిరిగి వచ్చారు. మొరాకో జరిపిన మంతనాలు విఫలమైనట్లు ఆయన తెలియజేశారు. మొరాకోతో ఈ వ్యవహారంలో చర్చలకు అనుకూలమైన పరిస్థితి ఇంకా ఏర్పడలేదు"అని ఆయన విమానంనుంచి దిగగానే పత్రికా విలేకరులతో అన్నారు.

[మొరాకో ప్రతినిధులు మాత్రం యుద్ధ విరమణమగూర్చి సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరిందని అంటున్నారు.]

సరిహద్దుల్లో పరిస్థితులు ఇంకా విషమంగా వున్నందువల్ల అల్జీరియా అధ్యక్షుడు శ్రీ బెన్‌బెల్లా సమితికి పెట్టుకున్న ప్రమాణాన్ని తిరిగి వాయిదా వేసుకున్నారు.

ఈలోగా ఎథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీసెలాసీవద్దనుండి శ్రీ బెల్లాకు ఒక సందేశం వచ్చింది. ఈ తగాదాను మాపుకునేందుకు అన్ని మార్గాలను గురించి ఆలోచించవలసిందిగా ఆయన ఇందులో కోరారు.

శ్రీ హెయిలీ సెలాసీ ఇప్పుడు మొరాకోలో పర్యటిస్తున్నారు. కానిల్లాంకానుంచి శ్రీ బెల్లాకు ఈ సందేశం పంపించారు.

ఈ సరిహద్దు వివాదంలో ఆయన మధ్యవర్తిత్వం వహించి, దీనిని పరిష్కరించడానికి పూనుకోవచ్చునని గూడా కొందరు అంటున్నారు.

జంతు ప్రదర్శనశాల నుంచి చిరుతపులి పరారీ

హైదరాబాద్, అక్టోబరు 17: కొత్తగా మీర్ ఆలం చెరువుదగ్గర ఏర్పాటుచేసిన జంతు ప్రదర్శనశాలనుంచి మంగళవారము రాత్రి చిరుతపులి ఒకటి తప్పించుకొనిపోయింది. నిన్న సాయంత్రంవరకు దానిజాడ తెలియనట్లు ప్రదర్శనశాల నూవరింటెండెంటు ద్వారా తెలుస్తున్నది.

జంతుప్రదర్శనశాల అధికారులు పోలీసుల సహకారముతో అదిలాబాద్ అడవులనుండి నాలుగునెలలక్రిందట తెచ్చిన ఈ చిరుతకోసము అన్వేషిస్తున్నారు. దగ్గరలోనేవున్న గుట్టదాటి ఆనుకొనివున్న అడవుల్లోకి పోయివుండవచ్చని భావిస్తున్నారు.

అటవీశాఖ ప్రధాన ఉద్యోగికోరికపై హైదరాబాద్ రోటరీక్లబ్‌వారు జంతుప్రదర్శనశాలకోసము వన్యమృగాలను దిగుమతి చేయుటకు అంగీకరించారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ జె. తారాపోర్ క్లబ్ సమావేశములో ఈ విషయాన్ని వెల్లడించారు. విదేశాలకు భారతీయ మృగాలనుకూడా వీరు ఎగుమతిచేయనున్నారు.

విదేశాలనుంచి అపూర్వమైన మృగాలను తెప్పించిపెట్టవలసిందిగా అటవీశాఖ ఉద్యోగి కోరినట్లు శ్రీ తారాపోర్ చెప్పారు.

లండన్, అక్టోబరు 17: నేడిక్కడ హాకీ పోటీలో పాకిస్తాన్ లండన్ ఎలెవన్‌ను 7-0 గోలులతో ఓడించింది.

విరామసమయానికి పాకిస్తాన్ 3-0 గోలులతోఆధిక్యత వహించివున్నారు.



మద్రాసు రాజాజీ హాలులో నాల్గవ పోలీసు పైన్సు సభకు గురువారం సాయంకాలం మద్రాసు గవర్నర్ శ్రీ ఏస్సుదాం మేథీ ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహించారు. రక్షణీయ వ్యవహారాల మంత్రి శ్రీ కక్కన్, పోలీసుఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ బాలకృష్ణ బెల్టా, పోలీసు కమిషనర్ శ్రీ మహాదేవన్‌నుకూడా వేదికపై చూడవచ్చు.

వచ్చే రెండేళ్లలో మరో రు30కోట్లు అదనపు ఆదాయం

రాష్ట్ర ప్రభుత్వం నమ్మకం: నాల్గవ ప్రణాళికపై డిసెంబరులో ఢిల్లీలో చర్చలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18: ఆంధ్రప్రదేశ్ నాల్గవ పంచవర్ష ప్రణాళిక ప్రమాణమును గూర్చి రాష్ట్రప్రభుత్వము ప్రణాళికా సంఘం ప్రతినిధులమధ్య చర్చలు 1963 డిసెంబరు మొదటి వారములో ఢిల్లీలో జరుగనున్నాయి.

ఈ సందర్భమున కేంద్రమునుండి సహాయము కోసము ఎదురు చూస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. ఈ సమస్యా చర్చలు డిసెంబరు ప్రారంభములో ఢిల్లీలో జరిగితే బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సూచించింది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అభివృద్ధి కమిషనర్‌గా వుంటున్న శ్రీ యం. పి. పాయి నాయకత్వమున సీనియరు ఉద్యోగుల బృందము ఆంధ్రప్రదేశ్ తరపున ఈ చర్చలలో పాల్గొంటారు.

నాల్గవ ప్రణాళికలో పెట్టుబడి రు 450 కోట్లవరకు వుండాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఉద్దేశించినట్లు ప్రణాళికాశాఖ మంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డిద్వారా తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళిక నాల్గవ సంవత్సరము పెట్టుబడిగూర్చిగూడా ఢిల్లీ సమావేశములో చర్చించబడుతుందని ఆ ప్రతినిధి అన్నారు.

తృతీయ ప్రణాళికక్రింద కేంద్ర సహాయము రు. 194.6 కోట్లలో ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రు. 104 కోట్లు అందాయి. మిగిలిన రెండు సంవత్సరాలలో కేంద్రం రు 90 కోట్లు ఇవ్వవలసి వుంటుంది.

అదనపు సాధనసంపత్తి సమకూర్చుకొనుటలో విఫలమైన రాష్ట్రప్రభుత్వం ఆంధ్రను చేరుస్తూ ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సి. యం. త్రివేది చేసిన సమర్థన ఆంధ్ర అధికారవర్గాలు అంగీకరించడము లేదు. ఆంధ్ర గూర్చి శ్రీ త్రివేది చేసిన సమర్థ సబబుగా లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు. తృతీయ ప్రణాళిక కాలంలో రు 53 కోట్లు అదనముగా ఆదాయం సంపాదించుటకు ఆంధ్ర అంగీకరించిందనీ, సాధారణ ఎన్నికలవలన మొదటి సంవత్సరము ఏమీచేయదానికి వీలుపడలేదనీ, తరువాత పన్నుల విధింపు శాసనాలు చేయుటలో కొంత ఆలస్యము జరిగిందనీ అధికార ప్రతినిధి వివరించారు. ఇంతవరకు రు 21 కోట్లు అదనముగా ఆదాయం సంపాదించగలిగినట్లు వచ్చే రెండేళ్లలో మరో 26 నుంచి 30 కోట్ల అదనపు ఆదాయం సంపాదించగలమనే విశ్వాసములో వున్నట్లు ఆయన తెలియజేశారు. తృతీయ ప్రణాళికాంతమునకు అంగీకరించిన ప్రకారము రు 53 కోట్లు గాక పోయినా కనీసము రు 47 కోట్లు అదనపు ఆదాయాన్ని ఆంధ్రప్రదేశ్ సంపాదించగలదని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

పోలీసులతో దేశభక్తుల ఘర్షణ

ఈస్ట్‌లండన్, దక్షిణ ఆఫ్రికా, అక్టోబరు 17: విధ్వంసక కార్యాలు జరిపిన నేరారోపణక్రింద నిర్బంధనకు నిల్వబడిన 59 మంది ఆఫ్రికన్‌లు నేడు మేజస్ట్రేటుకోర్టు "ఆఫ్రికా మాట" అంటూ నినాదాలు చేస్తూ, పోలీసులతో పోరాటానికి తలపడ్డారు.

యుద్ధప్రమాదనివారణకు ప్రపంచదేశాల సహకారం

కెనెడీ, టిటోల విజ్ఞప్తి: మాస్కో ఒప్పందం పిమ్మట స్థితిపట్ల సంతృప్తి

వాషింగ్టన్, అక్టోబర్ 18: యుద్ధప్రమాదాన్ని తగ్గించడానికి, ప్రపంచశాంతికి స్థిరప్రాతిపదికలు వేయడానికి మరికొంత ముందుకు పాగిపోవడం సాధ్యమేననే అభిప్రాయాన్ని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నేడు ప్రకటించారు.

కెనెడి, టిటోలు సంయుక్తంగా చేసిన ప్రకటనలో యుద్ధప్రమాద నివారణకు, ప్రపంచశాంతి పరిరక్షణకు లక్షుంతిత దీక్షతో కృషి చెయ్యాలని, ప్రపంచరాజ్యాల సహాయ సహకారాలు కూడా ఇందుకు అవసరమని పేర్కొన్నారు.

వాణిజ్య విషయాలపైన, చైనా రష్యా విభేదాలపైన సాంతర్జాతీయ పరిస్థితిపైన వీరువురు అమెరికా అధ్యక్ష కార్యాలయంలో చర్చించారు.

యుగోస్లావ్-అమెరికనులు కొందరు అధ్యక్షభవనం ముందు టిటో వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

మాస్కోలో జరిగిన అణ్వస్త్రపాటవ పరిక్షా పరిమిత నిషేధ ఒప్పందం అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత తగ్గింపులో మొదటి మెట్టు అని అగ్రనాయకత్వయం భావించింది. సమస్త రాజ్యాలు కలిసిరాగల పక్షంలో అందరూ అకుంఠిత దీక్షతో కృషి సాగించే పక్షంలో యుద్ధప్రమాదం తగ్గించడంలో, ప్రపంచ శాంతికి ఉత్తమ ప్రాతిపదికలు వేయడంలో మరికొంత ముందుకు పోవచ్చునే అభిప్రాయాన్ని ప్రకటించింది కూడా.

ఎస్.టీఏ; ఆర్.టి.ఏ.ల పునర్నిర్మాణం

కొత్తసభ్యుల పేర్లు

హైదరాబాద్, అక్టోబరు 17: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రోడ్డురవాణా అధికార వ్యవస్థ (ఎస్.టి.ఏ)ను పునర్నిర్మాణముచేసి ఈ క్రిందివారిని సభ్యులుగా నియమించింది.

వారు: ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (అధ్యక్షుడు); రహదార్ల ఆదనపు చీఫ్ ఇంజినీరు, పోలీసు కమిషనరు (అధికారసభ్యులు) శ్రీ కొత్తపల్లి పున్నయ్య యంయల్ ఏ. (అనధికారసభ్యులు.

ప్రాంతీయరవాణా అధికారాలనుకూడా పునర్నిర్మించి ప్రభుత్వము ఈక్రిందివారిని ఆయా జిల్లాల్లో అనధికారసభ్యులుగా నియమించారు.

అనంతపురం: శ్రీ తరిమెల రామచంద్రారెడ్డి; చిత్తూరు: శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి; కడప: శ్రీ డి. నారాయణరెడ్డి; కర్నూలు: శ్రీ గనిఖాన్; శ్రీకాకుళము: శ్రీ వైరిచర్ల చంద్రమోహనరెడ్డి; విశాఖపట్నం: శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి; తూర్పుగోదావరి: శ్రీ పుండర్లపల్లి సత్యనారాయణమూర్తి; పశ్చిమగోదావరి: శ్రీ రేవులగడ్డ వసుపాదం; కృష్ణా: శ్రీ పి. వి. మహేశ్వరరావు; గుంటూరు: శ్రీ చేబ్రోలు హనుమయ్య; నెల్లూరు: శ్రీ పి. పిల్లయ్యనాయుడు; హైదరాబాద్: శ్రీ జి. పంజీవరెడ్డి; అదిలాబాద్: శ్రీ ఖీంరావు; కరీంనగర్: శ్రీ జువ్వాది నరసింగరావు, ఖమ్మం: శ్రీ హీరాలాల్ మోరియా; మెదక్: శ్రీ సి. రాజనరసింహ; నిజామాబాద్: శ్రీ లింబారెడ్డి; మహబూబ్‌నగర్: శ్రీ కల్యాణి రామచంద్రరావు, నల్గొండ: శ్రీ శంకరరావు; వరంగల్లు: శ్రీమతి కనకరత్నమ్మ.

ప్రతిజిల్లాలో జిల్లాకలెక్టరు అధ్యక్షులుగాను, పోలీసు మాపరింటెండెంటు ఉపాధ్యక్షులుగాను, జిల్లా కేంద్రములోవుండే ఎగ్జిక్యూటివు ఇంజినీరు లేదా డివిజనల్ ఇంజినీరు (రహదార్లు) అధికారసభ్యుడుగాను వుంటారు.

ప్రపంచ శాంతి: జపాను కృషి

టోకియో, అక్టోబరు 18: ఆసియా అభ్యున్నతికోసం, ప్రపంచ శాంతికోసం జపాను తగిన చర్యలను అవలంబించడానికి కృతనిశ్చయమై వున్నట్లు జపాను ప్రధాని శ్రీ హాయాతో ఇకేడా నేడు తమ పార్లమెంటులో ప్రకటించారు.

దక్షిణ కొరియాతో సన్నిహితసంబంధాలకోసము, ఆసియాలోని ఇరుగుపొరుగు దేశాలతో ఆర్థిక సహకారాన్ని పెంచుకోడం కోసమూ తన ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని గూడా ఆయన అన్నారు.

మైసూరులో దేశరక్షణ కృషి ప్రదర్శన

బెంగుళూరు, అక్టోబరు 19: ఈ ఏడాది దశరాత్సవాల సందర్భంగా మైసూరులో దేశరక్షణ కృషి ప్రదర్శన మంటపాన్ని ఏర్పాటు చేశారు. చైనా-భారత సరిహద్దు పరిస్థితిని వివరించే పటము. చైనీయుల దురాక్రమణ, దానిని భారత్ ఎట్లా ఎదుర్కొన్నదీ తెల్పే ఫోటోలు ఇందులో ప్రదర్శించబడినవి

కడప, కర్నూలు జిల్లాల్లో లోహాల త్రవ్వకం

త్వరలో చర్యలు ప్రారంభం: ఆంధ్ర భూగర్భశాస్త్రశాఖ ఉద్యోగి వెల్లడి

కొత్తగూడెం, అక్టోబరు17: కడప, కర్నూలు జిల్లాలలో లోహాలనుతీయటానికి త్రవ్వకపు పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని ఆంధ్రప్రదేశ్ భూగర్భశాస్త్రశాఖ ఉద్యోగి సూపరింటెండింగ్ జియాలజిస్టు శ్రీ యస్. యస్. సేన్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

త్రవ్వకపు కార్యక్రమాన్ని వివరిస్తూ నల్గొండజిల్లాలో సీసము, రాగి, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో రాగి, శ్రీకాకుళం, అదిలాబాద్ జిల్లాల్లో మాంగనీసు, కడపలో బేరటీస్, అనంతపూర్, కర్నూల్ జిల్లాలలో వజ్రాలు, ఖమ్మంలో ఇనుపఖనిజము, నెల్లూరు జిల్లాలో మైకా (అభ్రకము) కృష్ణా, గుంటూరు, కర్నూలుజిల్లాల్లో సున్నపురాయి, కనిపెట్టటానికి త్రవ్వకాలు జరుగుతాయని శ్రీ సేన్ చెప్పారు.

గుంటూరుజిల్లాలో రాగి, సీసముఖనిజాలు, కడపజిల్లాలో అస్‌బెస్‌టాస్, ఖమ్మంజిల్లాలోని మైకాలరంపద్వ రాగి లభ్యం కాగల సూచనలు కానవస్తున్నాయన్నారు.

అంతర్జాతీయ తనిఖీ ఏర్పాటుకు రష్యా తిరస్కృతి

సోవియట్ ప్రతినిధి పునరుద్ఘాటన: భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సమితిసంఘం చర్చ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 18: భూగర్భంలో అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధం అమలుకు అంతర్జాతీయ తనిఖీ ఏర్పాటు కావాలన్న ప్రతిపాదనను తాను తిరస్కరిస్తున్నట్లు సోవియట్ యూనియన్ పునరుద్ఘాటించింది. వాతావరణంలో అణ్వస్త్రపాటవ పరీక్షలు కొనసాగించదలచినట్లు ఫ్రాన్స్ చేసిన ప్రకటన పట్ల ఆందోళన వెల్లడించింది కూడాను.

"తన భూభాగంలో ఎలాంటి తనిఖీలకు సోవియట్ యూనియన్ అంగీకరించజాలదు. నిజానికి అవి అనవసరం" అని సోవియట్ ప్రతినిధి శ్రీ కె. వి. నౌమోవ్ నిన్న సమితి సర్వప్రతినిధిసభ ప్రధాన రాజకీయసంఘ సమావేశంలో నిశదచేశారు.

తనిఖీలు జరగాలంటూ తాము చేస్తున్న వాదాన్ని పాశ్చాత్యజాతులు విరమించుకునే వరకూ సర్వపరిసరాలలోనూ అణ్వస్త్రపాటవ పరీక్షలను నిషేధించే ఒప్పందం కుదుర్చుకునే సమస్య పరిష్కారంకాదని శ్రీ నౌమోవ్ తెలియజేశారు.

111 మంది సభ్యులుకల ఈ ఉపసంఘం, సర్వ పరిసరాలలోనూ అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధించనందున "సత్వరావశ్యకత" కలదంటూ భారతదేశం ప్రతిపాదించిన ఒక తీర్మానంపై చర్చ కొనసాగిస్తోంది.

శ్రీ నౌమోవ్ మాస్కోలోకుదిరిన అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధం ఒప్పందాన్ని మెచ్చుకుంటూ, ఈ ఒప్పందాన్ని అన్ని దేశాలు అమలు జరిపినట్లయితే, అయుధాల పోటీ ఉధృతాన్ని తగ్గించడానికి ఉపయోగపడగలదన్నారు.

కాని దురదృష్టవశాత్తు కొంతమంది మాస్కో ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, "ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని తిరిగి సృష్టించాలని కోరుకున్నట్లు అయిన తెల్పారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను కొనసాగించాలని ఫ్రాన్స్ చేసుకున్న నిర్ణయంవల్ల ప్రపంచ ప్రజలు ఆందోళన చెందుతున్నారని సోవియట్ ప్రతినిధి అన్నారు.

ఒకవేళ మాస్కో ఒప్పందంపిద సంతకం చెయ్యడానికి నిరాకరించి తె దాను మాత్రం అయిన ఈ సందర్భంలో పేర్కొనలేదు.

మాస్కో ఒప్పంద వల్లనూ, అణ్వస్త్ర పరీక్షలను గుర్తించే యంత్రాలు అభివృద్ధి చెందినందువల్లనూ, వివిధ రాజ్యాలు పరస్పరం బాగా అర్థంచేసుకుని, భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలను నిషేధించే ఒప్పందం కుదుర్చుకొనడానికి త్వరలోనే వీలు ఏర్పడగలదని పాకిస్తాన్ ప్రతినిధి నవాబ్ అబ్దుల్‌గఫూర్‌ఖాన్ ఆశాభావం వ్యక్తపరచేశారు.

"ఈలోగా భూగర్భంలో అణ్వస్త్రపరీక్షలు కొనసాగుతున్నందుకు మనం విచారించకతప్పదు" అని ఆయన అన్నారు.

"ఈ పరీక్షలు కొనసాగుటంవల్ల, ఇంకా అసహనముగానేవున్న పరస్పర విశ్వాసం కలుషితమయ్యే ప్రమాదంవుంది. భూగర్భ పరీక్షలను నిషేధించడానికి త్వరలో ఒప్పందం కుదరని పక్షంలో మాస్కో ఒప్పందం కేవలం కొన్ని రాజ్యాల సౌకర్యంకోసం రూపొందించేనేనీ, నిరాయుధీకరణకు నిజమైన మెట్టుకాదనీ కొందరిలో ఇప్పుడు కనిపిస్తున్నభావం బలపడుతుంది." అని ఆయన వివరించారు.

ప్రస్తుతం ఉన్న అణ్వాయుధ నిల్వలను దశలవారీగా నాశనచేసే సమస్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనికూడా శ్రీ గఫూర్‌ఖాన్ సూచించారు.

నేపాల్‌కు అమెరికా ఆరిక సహాయం

వాషింగ్టన్,అక్టోబరు, 17: నేపాల్‌కు అమెరికా నేడు 2 బుణాలు మంజూరు చేసింది. ఈ రెండు బుణాలు కలిసి 2 మిలియన్ డాలర్లు.

పోర్చుగీసు వలస విధానాలు

ఆఫ్రికా ప్రతినిధులతో డా॥ ఆల్బర్టో చర్చలు

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 18: పోర్చుగల్ వలస విధానాలను గురించి పోర్చుగీస్ విదేశాంగమంత్రికి, 9 ఆఫ్రికారాజ్యాల ప్రతినిధులకుమధ్య సమాలోచనలు నేడు ప్రారంభమైనాయి ఈ మంతనాలలో సమితి కార్యదర్శి గూడా పాల్గొంటున్నారు. మంతనాలు సరళంగా సాగుతున్నట్లు తెలియవస్తున్నది.

సమావేశం ప్రారంభంకాగానే సమితి కార్యదర్శి శ్రీ థాంట్ ఒక ప్రకటన చేశారని, ఆతర్వాత పోర్చుగల్ విదేశాంగ మంత్రి డా. ఆల్బర్టో సమావేశంలో ఆఫ్రికాలో సాధించిన ఘనకార్యాలమగూర్చి వివరించారని తెలుస్తున్నది.

ఈ సమాలోచనలు ఉత్సాహకారణాలుగా వున్నట్లు ఆఫ్రికా ప్రతినిధులుగూడా భావిస్తున్నారు. ఎటువంటి షరతులూ పెట్టకుండా పోర్చుగీసుప్రభుత్వం ఈ మంతనాలలో పాల్గొనడానికి అంగీకరించడమే ప్రోత్సాహంగా వున్నదని ఆఫ్రికా ప్రతినిధులలో ఒకరు అన్నారు.

అయితే పోర్చుగీసు వలవలసమస్య అంతతేలిగ్గా పరిష్కారంకాదని, అందుకు ముందు ఈ వలసలు తన రాష్ట్రాలు అనేవాన్ని పోర్చుగల్ వదలిపెట్టవలసి వుంటుందని అంతేగాక ఈ వలసలకు స్వయంనిర్ణయాధికారం వున్నదనగూడా పోర్చుగల్ గుర్తించాలని, అందరూ పరిస్థితిలో ఎట్టిమార్పువాదని పరిశీలకులు అంటున్నారు.

మనకాలపెట్టెను జాగ్రత్త

పనులు బంధిస్తాయి, అనేక రకములైన నిలువెనుకల రోగము మరియ కలుగు బాధలకు రామబాణము. 10 మి. లి. వరులు రు. 3-00. పెద్దది రు. 1-25.
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ - 2.

CALCUTTA ELECTRIC LAMP WORKS LTD., CALCUTTA-1.

నారసింహలేహ్యం
మేహము, నిక్కాక, నిస్సత్తువ పోవించి వీర్యవృద్ధిని, బలమును, లక్ష్మీవృద్ధినికలిగించును. 20తులముల డబ్బీ రు.3-50. రెంటికి పోస్టేజి ప్రత్యేకం.
రోజాపుష్పలేహ్యం అజీర్ణము, గర్భవాతం, మలబద్ధకం. పరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తినికలిగించును. 15తు.డబ్బీ రు1-25 క్యాటాగు ఉచితం. పి. సి. ఎ. అండ్ కో; ఆయుర్వేద సమాజం. పెందేపి, నెల్లూరుజిల్లా

ఆరోగ్యంతో కళకళలాడే చిన్నారి పాపలు
ప్లానిటాబ్ ఏ త్రివిధ్రులము
PLANITAB OVULES
మమ్మకము * సులభము * తక్కువ ఖర్చు
మీ డాక్టరును లేక ఎఫ్. పి. క్లినిక్‌లను సంప్రదించండి
HIND CHEMICALS LTD., KANPUR

సుగంధముల రాణి
ప్రియ

మనోహరమైన ప్రియ సుగంధము మిమ్ము స్వప్నసౌధాల చేర్చును. మండుటెండల్లో కూడా మీరు ఎంతో ఉల్లాసంగా, నవకుసుమ సౌరభవముతో దినమంతా వుండగలరు.
బెంగాల్ కెమికల్
కలకత్తా, బొంబాయి, కాన్పూరు

బియ్యానికి ఎక్కువ ధర ఎందుకు చెల్లించాలి...?
మీ అవసరానికి గోధుమలు దొరుకుతున్నప్పుడు బియ్యానికి ఎక్కువ ధర ఎందుకు చెల్లించాలి?
గోధుమలో శరీర పోషక పదార్థాలు ఎక్కువగా వున్నాయి; ఎక్కువగా గోధుమ వాడటంవలన మీ ఆహారములో పోషక పదార్థాలు సమానమైన పాళ్ళలో వుండటమేకాక, మీ ఆహారానికి వ్యయంచేసే సొమ్ము కూడా నిర్ణీత పరిమితిలో వుంటుంది.
శరీర రక్షణకు పనికివచ్చే కూరగాయలు, పండ్లు, చేపలు, గ్రుడ్లు మొదలైన వాటినికూడా వాడండి.
సమానమైన పాళ్ళలో
మంచి ఆహారానికి
గోధుమలను ఎక్కువగా వాడండి

DA 63/F 13 (M)

ట్రినిడాడ్ పబ్లిక్ వర్క్స్ మంత్రి జేరార్డ్ మెంటాసో అక్టోబర్ 16 న ఢిల్లీలో ఏదేశాంగశాఖలో మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్‌ను కలుసుకున్నారు.

వర్తమాన దేశాలు

(5 వ పేజీ తరువాయి)

టం సాగించవలసి వస్తున్నది.

కమ్యూనిస్టు చైనాలోలాగా ఇట్లా ఇంత అధ్వాన్న పరిస్థితులు స్వతంత్ర ప్రపంచంలో ఏ దేశంలోనూ ఏర్పడలేదు. అయితే అనేక దేశాలలో నిర్మాణ సంబంధమైన అస్తవ్యస్తత కనపడుతున్నది. ఉదాహరణకి కొన్ని లాటిన్ అమెరికన్ దేశాలలో తగినంత విస్తారంగా మార్కెట్లు లేనందువల్ల పారిశ్రామికీకరణ వెనుక పడుతున్నది.

పరిశ్రమలు హెచ్చుగా ఉండి ఉత్పత్తి చేస్తున్న వస్తు సముదాయాన్ని బస్తీలలోని మధ్య తరగతి ప్రజలు మాత్రమే కొనేవాడకం చేయగల్గుతున్నారు. అంటే జనాభా వాడకపు శక్తిని మించి వస్తూత్పత్తి జరుగుతున్నది. ఇందువల్ల పరిశ్రమలకు చేతినిండా పని ఉండదు. ధరలు, వాణిజ్య సుంకాలు చాల హెచ్చు. వచ్చిన లాభాలను తిరిగి పెట్టుబడులుగా ఉపయోగించటంలేదు. కొన్ని సందర్భాలలో అయితే ఈ లాభాలను విదేశాలకు పంపుకొనటం జరుగుతున్నది. ఇది ఆ దేశానికి అదనపు భారం అవుతున్నది.

అదీ గాక, ఆధునిక వ్యవసాయ విజ్ఞానాన్ని దానివల్ల ఉండగల అవకాశాలను గురించి దేశం అంతటికీ త్వరితగతిని తెలియజేయబడటంలేదు. గ్రామసీమలలో హెచ్చు భాగం పాత ఉత్పత్తి పద్ధతులతోనే ఉండిపోయినవి.

ఇట్లా గ్రామీణ, బస్తీ ప్రాంతాలమధ్య పెద్ద అంతరం ఉండటంవల్ల గ్రామాలలో చురుకైన వారూ, చొరవ గలవారూ బస్తీల ఆకర్షణలో పడటం జరుగుతున్నది. కాగా బస్తీ ప్రాంతాలలోని పరిశ్రమలకు గ్రామీణ జనాభాను కూడా భరించగల శక్తిలేదు.

అదీగాక ఆధునికవ్యవసాయాభివృద్ధి అవకాశాలను వినియోగించుకోకపోవటంవల్ల కొన్ని దేశాలు తమ ఆహార అవసరాలకు అవసరంగా ఇతర దేశాల మీద ఆధారపడవలసి వస్తున్నది. ఈ దేశాలు వ్యవసాయోత్పత్తుల అవకాశాలను వాణిజ్య పంటల ఉత్పత్తికి వినియోగించుకొనటం లేదు. ఈ పంటలు దేశీయ పరిశ్రమలకూ, ఎగుమతులకు కూడ పనికివచ్చేవి.

జనసామాన్యానికి అందుబాటులో ఉండే విధంగా వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమలు లేనందున పారిశ్రామిక ఉత్పాదన శక్తి పరిమితంగా ఉండి పోతున్నది. ఇందువల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఇతర దేశాల వాటితో పోటీ చేయగల వస్తూత్పత్తి శక్తి లోపిస్తున్నది. ఇట్లా ఎగుమతి చేయగల్గితే పాత కాలపు ఎగుమతులలోనే తృప్తిపడి కూర్చోవలసిన అవసరం తప్పుతుంది.

వర్తమాన దేశాలలో వస్త్రాలు మొదటి ఎగుమతి వరుకూ ఉండటం యాదృచ్ఛికంగా జరుగుతున్నది కాదు. ఈ దేశాలలో అంతరంగిక మార్కెట్లనే ఎంతగానో విస్తరింప చేయటానికి వీలున్నది.

నేటి వర్తమాన దేశాల స్థితిని గమనించినప్పుడు రెండు పురాతన ఆర్థిక సిద్ధాంతాలను గురించి మనం గట్టిగా ఆలోచించవలసి ఉంటుంది. వీటిలో ఒకటి: ఒక దేశపు ఆర్థికాభివృద్ధి తొలి దశలో వ్యవసాయ ఉత్పత్తులు ఈ అభివృద్ధి వ్యాపారానికి మూలధనంగా ఉంటవి. రెండవది: పారిశ్రామిక అభివృద్ధి అనే మార్కెట్ల క్రమవిస్తరణమీద, ఉత్పత్తుల విషయంలో ప్రత్యేక నైపుణ్యం సంపాదించటం మీద వివిధ రకాల వస్తూత్పత్తిలో మూసగల సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది.

వివిధ దేశాల మధ్య సన్నిహిత సహకారం ఏర్పాటు చేసుకొనటం ద్వారాను వాణిజ్య మంత్రాల భారాన్ని పరస్పరం తగ్గించుకొనటం ద్వారాను మార్కెట్లను విస్తరించుకొనాలన్న కోరిక లాటిన్ అమెరికా దేశాలలోనూ తదితర వర్తమాన దేశాలలోను కనపడుతున్నది. ఇది ముఖ్యమైనది. ఇది మంచి ఆలోచన. పరిశ్రమలు జాతీయ, అంతర్జాతీయ ఒడుదుడుకులను తట్టుకొనగల సామర్థ్యాన్ని సంపాదించుకొనాలంటే ఇది ముఖ్యం. అయితే మార్కెట్లు విస్తరణ అన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్లు కంటే దేశీయ మార్కెట్టు అతి కీలకమైనది.

కొన్ని వర్తమాన దేశాలలో వివిధ ప్రాంతాలలో స్థానిక ప్రాతిపదికపై వస్తూత్పత్తి యాంత్రాగారాలను ఏర్పాటు చేసుకొంటే, గ్రామాలకు కావలసిన వ్యవసాయ సామగ్రి, గ్రామీణుల ఇతర వాడక వస్తువులను గ్రామాలలోనే (వికేంద్రీకరణ ప్రాతిపదికపై) మరింత సమర్థవంతంగా చౌకగా ఉత్పత్తి చేసుకొనటానికి ప్రోత్సహిస్తే బాగుంటుందేమో ననిపిస్తున్నది. ఇట్లా జరిగితే గ్రామీణులను ఆధునిక వ్యవసాయ పద్ధతులూ, పనిముట్లూ ఉపయోగించుకొనేలాగా ప్రోత్సహించటానికి ఇది ఉపయోగపడుతుంది.

వర్తమాన దేశాలలో కనపడే (పైన చెప్పిన) నాల్గు రకాల లోపాలు తీర్చటానికి ఈ రకమైన కృషి తోడ్పడవచ్చు.

ఇందువల్ల (పైచేటు పరిశ్రమలు విస్తృత మార్కెట్ల ప్రాతిపదికమీద వస్తువులను ఉత్పత్తిచేసి అమ్మకం చేయగల్గుతున్నవి. ఇట్లా వికేంద్రీకృత పరిశ్రమలలో బట్టలనేత మాత్రమేగాక, కాన్వాస్ బూట్లు, బ్యాటరీలైట్లు (ఫ్లాష్‌లైట్లు), ఇంటివనిముట్లు, ట్రాన్సిస్టర్ రేడియోలు, బైసికిళ్లు, కట్టు మిషన్లు, చేతివనిముట్లు, ఎరువులు వంటివి కూడా ఉత్పత్తి చేయవచ్చు. ఇది మొదటిది.

రెండవది: ఈ వస్తువులను గనుక మన్నికగా ఉండేట్లు తయారుచేసి చౌకగా అమ్మగల్గితే గ్రామీణ ప్రజల ఆదాయమూ పెరుగుతుంది. ఉత్పత్తులు ఎక్కువగా జరుగుతవి. (అమెరికా గ్రామీణ ప్రాంతంలో విస్తృతాత్మకమైన ప్రభుత్వ— ప్రయివేటు భాగస్వామ్యం మంచి ఫలితాలు నిస్తున్నది. రైతులకు వ్యవసాయ శాఖ కౌంటీ ఏజెంట్లు ద్వారా శాస్త్రీయ కృషి విజ్ఞానాన్ని రైతులకు లభింప చేస్తున్నది. ప్రయివేటు పంపిణీదారులు మార్కెట్లలో అమ్మటానికి సిద్ధంగా ఉన్న వస్తువులు జాబితాలు (కాటాలాగ్స్) పోస్టుద్వారా పంపుతారు. ఇవి రైతు శాస్త్రీయ వ్యవసాయానికి దోహదం చేస్తున్నవి.)

మూడవది: ఆధునిక జీవితంలో కొంత భాగాన్ని గ్రామ సీమలకు తరలించటం ద్వారానూ, ఆధునిక అభ్యుదయ సమాజ ఫలితాలు కొన్ని అయినా గ్రామీణుల అందుబాటులోకి తీసుకురావటం వల్లనూ, గ్రామాలనుంచి ప్రజలు బస్తీ వాసానికి ఎగబడటాన్ని కొంతవరకైనా నివారించవచ్చును.

అంతేకాదు. ఈ వస్తువుల ఉత్పత్తిని సామర్థ్యంతో కూడిన విస్తృత మార్కెట్ల ప్రాతిపదికపైన సాగించగల్గినప్పుడు మరి కొన్ని వస్తువులను కూడా ఎగుమతి చేయగల సత్తా ఏర్పడుతుంది.

ఇంతకీ చెప్పవచ్చిందేమిటంటే, వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగమూ దేశంలో అసలే సక్రమంగా లభించే మూలధనం నీకా నాకా అని పోటీ పడిన కాలం ఎప్పుడైనా ఉండి ఉంటే ఆ రోజులు పోయినవి. అనేక వర్తమాన దేశాలలో స్వయంగమనాభివృద్ధి దశకు కావలసిన తాలి ప్రాతిపదికలు బస్తీ ప్రాంత పరిశ్రమల వల్ల ఏర్పాటయినవి. ఈ పారిశ్రామికీకరణ మందగించకుండా ముందుకు సాగుతుండాలంటే ఈ ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని దేశంలో అన్ని ప్రాంతాలకు విస్తరింపజేయాలి. ముఖ్యంగా, బాగా వెనుకబడే గ్రామసీమలకు ఇది విస్తరించాలి. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి కృషికి మూలధనం గానూ ఆహారోత్పత్తి ఆధారాలు గాను పూర్తి వినియోగం పొందలేదు. గ్రామసీమలలో దాగి ఉన్న విదేశీ ద్రవ్యార్జన శక్తి, వస్తువాడకం శక్తి వినియోగించుకో బడలేదు.

భారత రక్షణశాఖవారు కొత్తగా నిర్మించిన సైనిక శకటాలు-శక్తిమాన్, నిప్పాన్, జోంగా.
[ఇవి ఈ శకటాల పేర్లు]

దేశరక్షణకు సమాయత్తత

ప్రభుత్వ విధానములో— సహజీవనము, గౌరవ ప్రతిష్ఠలకు భంగమురాని విధంగా వివాదాలన్నిటిని శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న వాంఛ ప్రధానంగా వుంటూ వున్నప్పటికి భారతరక్షణ కృషిలో ఎలాంటి ఆశ్రద్ధ వుండదు. పొరుగుదేశాల దురాక్రమణను గట్టిగా ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రమాణాలను అందుకునేందుకు భారతసాయుధదళాలు చాలా విధాలుగా కృషిచేస్తున్నాయి. దురాక్రమణ ప్రమాదము ఎంతటిది? దానికి మూలమేది? అన్నసంగతి స్పష్టంగా తెలుసుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడినది. సైనికశిక్షణ విస్తరణ, యుద్ధవ్యూహాలువగైరాల కన్నిటికంటే ముందు ఇది ముఖ్యము.

అదనంగా 6 డివిజనుల సైన్యాన్ని రూపొందించేందుకు భారత సైనికశాఖ తలపెట్టినది. అప్పుడే 3 డివిజనులకు అభ్యర్థులను తీసుకోవడమైనది. మరో 3 డివిజనులకు సైనికులుగా అభ్యర్థులను తీసుకోవడం జరుగుతున్నది. ఆయుధాలు, మందుగుండు సామగ్రి, దుస్తులు, మంచునుండి రక్షణచేసే దుస్తులు, రగ్గులు, బూట్లు వగైరాల విషయంలో పరిస్థితి చాలా మెరుగైనది. దేశంలో వీటి ఉత్పత్తి క్రమంగా పెంచబడుతున్నది. ఎత్తయిన ప్రదేశాలలో సైనికులు ఎదుర్కోవలసివచ్చే వివిధ సమస్యలకు సంబంధించిన పరిశోధన కృషి ఉధృతం చేయబడినది. ప్రస్తుతము రక్షణశాఖ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి వెనుకటి కంటే రెండు రెట్లు జరుగుచున్నది.

శక్తివంతమైన తేలికరకం ఆయుధాలు (రైఫిళ్లు, తుపాకులు వగైరా) సైన్యానికి సమకూర్చడం ప్రస్తుతము అవసరము. ఇందుకుగాను కొత్తగా 6 రక్షణశాఖ ఫ్యాక్టరీలను ఏర్పాటుచేయ దలచారు. ఇందులో రెండు ఫ్యాక్టరీలు అమెరికా, బ్రిటన్ ల సహాయంతో వెలకొల్పబడుతవి. 'మిగ్' విమానాలకర్మాగార స్థాపనకుగానున్నదలము తీసుకోవడమైనది. ప్రాథమిక పనులన్నీ చాలావరకు జరిగాయి. పురోగామి కేంద్రాల ప్రాంతాలలో (సరిహద్దులలో) సాయుధ దళాల అవసరాలకు తగినట్లుగా రోడ్ల నిర్మాణము జరుగుచున్నది. సరిహద్దులో కొత్తగా 3 వేల మైళ్లదూరము రోడ్ల నిర్మాణాన్ని సరిహద్దు రోడ్ల అభివృద్ధి మండలి ఆమోదించింది. ద్వితీయ రక్షణ శ్రేణిగా జాతీయ విద్యార్థి సైనికదళాలు, ఆక్సిల్లరీ కేడెట్ కోర్స్, హోంగార్డు దళాలను, గ్రామీణ శ్రామిక దళాలను శీఘ్రగతిని అభివృద్ధి పరచడము జరుగుచున్నది.

రక్షణసామాయత్తతకు, దేశఆర్థిక, సాంకేతిక శక్తిసామతలకు, విజ్ఞానశాస్త్రాభివృద్ధికి, ప్రజలస్థైర్యానికి అవినాభావ సంబంధమున్నది.

1963-64 సంవత్సరము బడ్జెట్‌వల్ల ప్రజలపై ఇదివరకెప్పుడూ లేనంతటి భారము పడుతున్నప్పటికి, ప్రజలు నోరుమెదపకుండా, ఉత్సాహంతో ఆభారాన్ని వహిస్తున్నారు. దేశరక్షణకు అవసరమైన సంపత్తిని సమకూర్చేందుకు ప్రజలు కృతనిశ్చయులై వున్నారనడానికి యిది స్పష్టమైన సూచన.

విజ్ఞాన విశేషాలు

పుట్టకురుపువ్యాధి

పుట్టకురుపు వ్యాధికి రేడియం, శస్త్రచికిత్సలు జరుగుతున్నా అసలు ఈ వ్యాధికి కారణమేమిటనేది ఇటీవలివరకూ వాదోపవాదులకు గురై సరైన సమాధానం లేకుండానే ఉండి పోయింది. అయితే ఈ మధ్య జరిగిన పరిశోధనల్లో ఈ వ్యాధి ప్రత్యేక సూక్ష్మ క్రిములవల్ల సంభవిస్తున్నదనే సత్యం వెల్లడైంది. కాని ఈ క్రిమి ఏ విధంగా ఏ పరిస్థితుల్లో జనిస్తున్నదీ ఇంకా పరిశోధనలకు అందలేదు. ఈ సమస్యను పరిష్కరించటానికై దేశదేశాల శాస్త్రవేత్తలు నేడు సమష్టిగా కృషి చేస్తున్నారు. వారి కృషి ఫలించితే, ఈ వ్యాధికి బలవుతున్న లక్షలాది మానవులూ రక్షించబడుతారు.

వైరసులు

ఇవి ప్రత్యేక తరగతికి చెందిన అతి సూక్ష్మ క్రిములు శైత్యము, ఫ్లూ, చెన్నుకు సంబంధించిన పక్షవాతమూ, శ్వాసావయవ వ్యాధులు, కంటిజబ్బులు, ఆటలమ్మ మొదలగు అంటు వ్యాధులను కల్గిస్తూ మానవాళిని సదా పీడిస్తున్నది. ప్రకృతిలో వైరసులులేని జీవకణంలేదు. బాక్టీరియాలో కూడా వైరసులున్నాయి. ఇవి వాటంతటవి అభివృద్ధి చెందలేవుగాని, తాము అతిథులుగా ఉన్న జీవకణాలపై ఆధారపడి, అతి వేగంగా, లక్షలు లక్షలుగా వ్యాప్తి చెందుతాయి. రసాయన శాస్త్ర దృష్ట్యా ఇవి మాంసకృత్తులను అంటిపెట్టుకుని ఉండే న్యూక్లిక్ యాసిడ్ అణువులని ఋజువైంది. వీటి అభివృద్ధిని నివారించటానికి, నిరపాయకరం చేయటానికి, వీటి మూల ద్రవ్యమైన న్యూక్లిక్‌యాసిడ్‌కు సమానమైన మరో రసాయనిక ద్రవ్యాన్ని జీవకణంలోకి పంపటానికి పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనలే విజయవంతమైతే ప్రాణికోటి సంరక్షణకు వైద్యశాస్త్రం మరో ఘన విజయాన్నే సాధించిందని చెప్పవచ్చు.

విటమిన్లు—హెచ్చరిక

దేహ పుష్టి కల్గుతుందని ఎక్కువగా వాడటంవలన కొత్తరకం జబ్బు లొస్తున్నాయని వైద్య శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. పసి పిల్లలు త్వరగా పెరగాలని వీటిని అధికంగా వాడటం వలన వారికి నరాల దుర్బలత ఏర్పడి, అందరు పిల్లలవలె త్వరగా నడవలేక పోతున్నారు. ఇక పెద్దలకు తక్షణమైన శిరోవేదన, వికారవంటివి కల్గుతున్నాయి. కారణంగా వైద్యుల సలహా లేందే విటమిన్లను వాడవద్దని, మోతాదుమించి ఎక్కువగా తీసుకోవద్దని శాస్త్రజ్ఞులు తెలియచరుస్తున్నారు.

సెమిసింథటిక్ పెన్సిలిన్, యాంపిసిలిన్

ప్రకృతి సహజంగా ఏర్పడే నాచు, పిచి, బూజు, పుట్ట గొడుగులు, పాలు తోడుబెట్టటం వలన ఏర్పడే పెరుగు వగైరాలు పెన్సిలిన్ కుటుంబానికి జీవ పదార్థాలన్న విషయం లోకవిదితమే. ఈ మూల పదార్థాలను ఎసిటిక్ యాసిడ్‌తో సంయోగం చేయటంవలన మనకు కావలసిన పెన్సిలిన్ ఔషధం లభిస్తుంది. నేడు ఎన్నెన్నో అంటువ్యాధులను నివారించటంలో దిగ్విజయం పొందిన 'పెన్సిలిన్—జీ' పై చెప్పిన రీతిలో ఉత్పత్తి చేయబడుతున్నది. రసాయన ద్రవ్యాలతో పెన్సిలిన్ మూల సంపత్తయిన పెన్సిలిన్ అమ్మాన్ని పోషించటంవలన, దానికి ఒక విధమైన రసాయనిక వంశోత్పత్తి కలుగుతుంది. ఈ విధంగా తయారైన పెన్సిలిన్ వర్గాలను "సెమిసింథటిక్ పెన్సిలిన్" అంటారు. ఈ సరికొత్త పెన్సిలిన్ వర్గాలవలన మానవాళికి ఎన్నో లాభాలున్నాయి. ఇనియాసిడ్‌లకు లొంగవు; ఎక్కువ మోతాదులో పుచ్చుకున్నా ఎటువంటి హాని చేయవు. మామూలు పెన్సిలిన్‌కు లొంగని ఎన్నో వ్యాధులువీటివలన శీఘ్రంగా నయమవుతున్నాయి. ఈ వర్గానికి చెందిన "యాంపిసిలిన్" కోరింత దగ్గులను, వాత జ్వరాలను, పిల్లలను పీడించే తదితర వ్యాధులను నివారించటంలో అమోఘంగా పని చేస్తున్నది. కొన్ని కొన్ని పరిస్థితుల్లో ఇది టీకాల మందుసు త్రోసిరాజన్నది. పసిపిల్లలకుసైతం నూరు లక్షల యూనిట్‌ల మోతాదును నిర్భయంగా వాడవచ్చు; చెవి, గొంతులకు సంబంధించిన వ్యాధులకు ఇది నేడు దివ్యౌషధమే అయింది.

సైస్టిన్

రేడియో కిరణాలు సోకటంవలన సంభవించే అరిష్టాలకు విరుగుడు రక్త లవణమైన "సైస్టిన్" అని ప్రయోగాల ద్వారా ఋజువైంది. జంతువులకు దీనిని ఇంజక్ట్ చేయటంవలన రేడియో ధార్మికశక్తి వాటికెటువంటి ప్రమాదాన్నీ కల్గించక పోయింది. రేడియో ధార్మిక శక్తి ప్రమాదాలకు గురైన జంతువులకు "సైస్టిన్"ను ఇవ్వటంవలన అవి త్వరలో కోలుకొని పూర్తి ఆరోగ్యాన్ని పొందాయి. రేడియో కిరణాలు సోకటంవలన శరీరంలో "స్ట్రాన్టియమ్—90" యేర్పడి ఎముకల్లో పేరుకుపోతుందని శాస్త్రజ్ఞులు ధ్రువపరిచారు. ఇది అత్యంత ప్రమాదకరమైనది; దీన్ని మానవాళికి ఉపయోగకారిగా చేయటానికి ప్రయోగాలు జరుగుతున్నాయి.

గాలి పరిశుద్ధి ఇంధనం

ప్రతి క్షణమూ నగరంలో, అటు ఇటు తిరుగుతుండే మోటారు, వాహనాలు విడచే విషవాయువులతో (కార్బన్‌మోనాక్సైడ్ సి. ఒ.) కలుషితమై పోతున్న గాలిని ఎప్పటికప్పుడు పరిశుద్ధి చేస్తూ, ప్రజల ఆరోగ్యాని భద్రతకి చేకూర్చేందుకు పరిశోధనలు జరుగుతున్నాయి. తున్నాయి. ప్రోపేన్ (సి 3 హెచ్) ద్రవ్యాన్ని బుటేన్ (సి 4 హెచ్ 10)ను మిశ్రమం చేయబడిన ఇంధనాన్ని ఇకమీదట మోటారు వాహనాల్లో ఉపయోగిస్తారు. ఇందువలన మోటారుకారు నడుస్తుండగా వెలువడేకార్బన్ మోనాక్సైడ్ కారునుండి వెలువడేలోగానేవీరి తుడ్డిచెందుతుంది. —రామచంద్.]

కాన్పూర్‌లోని విమాన నిర్మాణ కర్మాగారంలో తయారైన గ్లయిడర్ విమానం "రోహిణి." ఈ ఫ్యాక్టరీలో ఇంతవరకు ఇలాంటి విమానాలు 35 తయారైనవి.

ఉన్నమాటలు

(రచయిత: శ్రీ జోస్యము జనార్దనశాస్త్రి, పుటలు: 22+148; వెల: రూ. 2.00 ప్రతులకు: రచయిత, తాడిపత్రి, ఆంధ్ర.)

"వేమనగారియందును, వారి రచనయందును గల గౌరవాదరములే నన్నువారి దారి నడిపించినవి. యోగ్యతలో వారికిని నాకును హస్తిమశకాంతర మున్నదని నే నెఱుగుదును. అయినను ఈ పద్యములను విన్న సహృద్వర్యుల ప్రోత్సాహవాక్యములు వీని ప్రకటనమునకు హేతువైనది.' అని రచయిత శ్రీ జనార్దనశాస్త్రిగారు తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు. అభిప్రాయము లొసగిన పెద్ద లందరూ 'ఇది చక్కని రచన' అని ప్రశంసించినారు. కాని, ఒకరు "వేమన్నను వరవడిగా నుంచుకొన్నను పెక్కుచోట్ల రచన అంతకంటే గంభీరముగా, నవిమర్శముగా వెలసినది." అని పెంచిచ్చారు.

ఈ పుస్తకంలో దేవతాప్రసంగము, పారమార్థిక ప్రసంగము, ధర్మార్థ ప్రసంగము, నీతి ప్రసంగము, కళాప్రసంగము, శృంగారరస ప్రసంగము, వివిధములు—అనే శీర్షికలున్నాయి. ఆటవెలదిలో పుస్తకమంతా సాగింది. ప్రతిపద్యానికి మకుటం "ఉన్నమాట జోస్యమన్నమాట" అనేది. కనుక పుస్తకానికి ఉన్నమాటలు అని పేరు పెట్టడం సముచితంగానే ఉన్నది.

నిజం నిమ్మరమనీ, ఉన్నమాటంటే ఉలికెక్కువనీ, ఉన్నమాటంటే ఉరంతా పోరనీ—యిలా చవిగల లోకోక్తులు వాడుకలో ఉన్నాయి. పరాయివారిలోని తప్పుల్ని సులభంగా ఎన్నుతాడుగాని, తనలోని తప్పును మాత్రం గుర్తించలేడు మానవుడు. ఇదే జ్ఞానసంపన్నుడైన మానవునిలో కానవచ్చే వింతప్రవృత్తి! అందువల్ల, ఉన్నమాటంటే ప్రతి వ్యక్తీ సాధారణంగా ఉలికిపడతాడు. మన దైనందిన జీవితంలో తరుచు వినవచ్చే మాటలు ఎన్నో చోటుచేసుకోగల్గినవి. కనుక లోకంలోని కుళ్ళును ఈ పుస్తకం సుస్పష్టం చేస్తున్నది.

అయితే ఈ సుభాషితాలు ఎంతవరకూ ఆచరణయోగ్యము లన్నదే ప్రశ్న.

చిన్న చిన్న మాటలలో గొప్ప భావమును ఇమిడ్చి రసవంతముగా చెప్పడం వేమన్నకు వెన్నతో పెట్టిన విద్య. ఈ పుస్తకంలో చాలచోట్ల వేమన కవితను స్ఫురింపజేసే చక్కని కవిత కానవస్తున్నది. ఈ క్రింది ఆటవెలదుల్ని చూడండి:

"ఇల్లు వెండికొండ, విల్లు బంగరుకొండ,
సిరికిరి బ్రోవు దూపు—శ్రీదుఃదూపు,
శివుడు బిచ్చమెత్తు—వెగడైన విధితొత్తు
ఉన్నమాట జోస్య మన్నమాట -(పు. 17)

పిలిచి పీటవేసి పెట్టుడు త్రోయుడు
రెండును గలవాని కెల్లవారు
పేదవానికిఁ జలివెట్టు చెమ్మట వోయు
మన్నమాట జోస్య మన్నమాట -"
(పు. 44)

శ్రీ శాస్త్రిగారి కవిత సరళసుందరంగాను, గంభీరంగానూ ఉన్నది. కాని వేమనలోని పారళ్యం మాత్రం ఈ రచనలో కొంత వరకు లోపించినట్లు నేను భావిస్తున్నాను. అంతమాత్రాన ఈ గ్రంథం విలువ తగ్గదు. కొన్నికొన్ని భావాలను శ్రీ శాస్త్రిగారు ఎంతో రమణీయంగా, అనాయాసంగా ఆటవెలదిలో యిముడ్చగలిగారు. చూడండి యీ పద్యం:

"వరుల లోపములవె పరికించు వధముండు,
మంచి మాత్ర మరయు మధ్యముండు.
వరయు నాత్మలోని యణులోపముల జ్ఞాని
ఉన్నమాట జోస్య మన్నమాట." (పు.60)

ఇలా ఎన్నో పద్యాలను ఉదాహరణలకు చూపవచ్చు. ఇది చక్కని రచన. రస హృదయు లందరూ చదివి ఆనందింపదగిన రచన.

—'కృష్ణ']

అనుభవ హస్తరేఖా సాముద్రికము

(రచయితలు: శ్రీ నేమాని సోమేశశర్మ, శ్రీ నేమాని రామశాస్త్రి, ప్రతులకు: శ్రీ సరస్వతీజ్యోతి షాపయము, టెంపుల్ స్ట్రీట్, కాకినాడ, తూర్పు గోదావరిజిల్లా, వెల: ఆరు రూపాయలు.)

జ్యోతిష సాముద్రికాలు చాలా పురాతన కాలంనించి మన దేశంలో ఉన్నాయి. జ్యోతిషానికి అతి ప్రాచీన మయిన వేదాంగ జ్యోతిషంలోనే కొన్ని బీజాలున్నాయి. అలాగే సాముద్రికానికి కూడా దానిలో కొంతవరకు సూచనాప్రాయంగా అంకురార్పణం జరిగింది. అయితే అటుపిమ్మట జ్యోతిషం నాడీ వరాహరాది పద్ధతులలో విరివిగా అభివృద్ధి పొందింది. ప్రామాణికము లయిన గ్రంథాలెన్నెన్నో గీర్వాణ వాణిలో వెలిశాయి. ఇంకా మన జ్యోతిష శాస్త్రంలో గ్రీకుల పద్ధతితో కొంత పరిచయం ఏర్పడినట్టు కొన్ని సూచనలు కూడా కనిపిస్తున్నాయి.

కాని సాముద్రికంలో మాత్రం సంస్కృతంలో చెప్పుకోదగ్గ ప్రామాణిక గ్రంథాలేవి కనిపించవు. కాని చిరకాలం నించి ఈ విద్య మన దేశంలో వంశ పారంపర్యతః బాగా వ్యాపించింది.

ఇంకా అనేక ప్రాచీన కావ్యాలలో పాదాది అవయవాల శంఖచక్రాది లక్షణాలు మహా శుభ సూచకాలుగా పరిగణించారు. కాళిదాస మహాకవి రఘువంశంలో ఇటువంటి పాదరేఖల వర్ణన లున్నాయి. ఇంకా సామాన్యంగా వాడుకలో ఉన్న 'ఏకచక్రీ మహాభోగీ, ద్విచక్రీ రాజపూజితః' వంటి శ్లోకపాదాలు కూడా దీనికి తార్కాణాలుగా వినవస్తున్నాయి.

అయితే ఈ నాడు జ్యోతిషంలో కంటె సాముద్రికంలో పాశ్చాత్యుల ప్రభావం ఎక్కువగా కానవస్తున్నది. దీనివల్ల, రేఖల పేరులలో కూడా కొన్ని తేడా లేర్పడ్డాయి. మన ధనరేఖ పాశ్చాత్య సాముద్రికుల పరిభాషలో అదృష్టరేఖ అయింది. మన ఆయుర్దాయ రేఖ వారికి జీవితరేఖ అయింది. ఇలాగే వీటి ఫలితాల నిర్ణయాలలో కూడా కొన్ని విభేదాలు వచ్చాయి.

ఈ గ్రంథ రచయితలు సాంప్రదాయకంగా వంశానుగతంగా వస్తున్న భారతీయ సాముద్రిక రహస్యాలు చక్కగా అవగాహన చేసుకొన్నారు. ఆ పైన జెన్‌హోప్స్, సెయింటు జెర్మేన్ మొదలయిన పాశ్చాత్య సాముద్రికుల గ్రంథాలు కూడా పరిశీలించారు. ప్రాచ్య పాశ్చాత్య సిద్ధాంతాలు జాగ్రత్తగా సమన్వయం చేసి ఈ గ్రంథం రచించారు.

ఇది సుమారు 5 వందల పుటల పెద్ద పుస్తకము. రచయిత లీగ్రంథం రెండు విధాలుగా విభజించారు. మొదటి విభాగంలో వేరువేరు హస్తాల లక్షణాలు ఫలితాలు సవిస్తారంగా పేర్కొన్నారు. నవ్య గ్రహాలకు సంబంధించిన ఆయా అంగుళులు, మిట్టలు, వాటి ఫలితాలు చర్చించారు. ఇంక రెండవ భాగంలో జీవితబుద్ధి హృదయ రేఖలను గూర్చి, వాటి పరస్పర సంబంధాలను గూర్చి వివరించారు. ఇంకా అదృష్ట సూర్యాది సాధారణ రేఖల వివరాలు కూడా ఈ పుస్తకంలో ఎక్కువగా పొందు పరిచారు.

ముఖ్యంగా ఈ గ్రంథలో ఎన్నదగినవి చిత్రాలు. ఆయా రేఖల కవళికలు సూచించే చిత్రాలీ పుస్తకం పుటలలో అడుగడుగునా సాక్షాత్కరిస్తాయి. ఇంతవివిధా ఆయా హస్తాలు రేఖలు సాధారణంగా చిత్రాలతో వివరించినందువల్ల పాఠకు లాయా విషయాలు సులభంగా అవగాహన చేసుకోగలరు. తెలుగులో ఇంతటి సమగ్రమయిన సాముద్రిక గ్రంథం ఇంతకు ముందెన్నడు వెలువడలేదు.

అయితే గ్రంథ రచనలో మాత్రం నిర్దిష్ట మయిన ప్రణాళిక కనిపించడం లేదు. పుస్తకంలో మొట్ట మొదటే గ్రంథ కర్తలు ఆర్టు పేపరు మీద కొంతమంది వ్యక్తులహస్తాల చిత్రాలు ముద్రించి ఫలితాలు సంగ్రహంగా క్రోడీకరించారు. ఇవన్నీ గ్రంథానికి చివర చేర్చిఉంటే బాగుండేది. ఇలాగే పీఠికలో వ్రాయవలసినవి కొన్ని విషయాలు గ్రంథ భాగంలోను, గ్రంథ భాగంలో విషయాలు కొన్ని పీఠికలోను ప్రవేశించాయి. ఈ పుస్తకంలో భాష అందరికి సులువుగానే తెలుస్తుంది. దీనిలో తికమకలులేవు. కాని వ్యావహారికం ఇంకా శిష్టంగా సాధీగా ఉండిఉంటే పాఠకుల కెంతోఆకర్షణీయంగా ఉండేది.

శుక్రమండల రేఖ మొదలయిన కొన్ని రేఖల ఫలితాలనిర్ణయాలలో పాశ్చాత్యుల లోనే కొన్ని అభిప్రాయ భేదాలున్నాయి. గ్రంథకర్త లీ విభేదాలు కూడా జాగ్రత్తగా పొందు పరిచారు.

ఇందుచేత, రచనలో చిన్న చిన్న లోపాలున్నా మొత్తంమీద ఈ పుస్తకం సాముద్రికం అభ్యసించ గోరేవారి కెంతయినా ఉపయోగించగలదు.

—శాస్త్రి

శ్రీ భద్రాచలక్షేత్ర శతకము

(రచన: శ్రీ కొండవల్లి రామచంద్రరావు, 36 పుటలు, వెల: 40 న. పై, ప్రకాశకులు: ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భద్రాచలం.)

బహుగ్రంథ పరిశీలనతో రచించిన ఈ శతకం నూట రెండుపద్యాలతో 'దాశరథీ, దయానిధీ!' అనే మకుటంతో ఒప్పారుతూంది. వృత్తజాతి పద్యాలతో, అక్కడక్కడ అన్యభాషా పదాలతో ద్రాక్షాపాకంతో నడిచిన ఈ శతకం భద్రగిరి పూర్వ గాథలను గుర్తుకు తెస్తుంది. శతకంతో పాటు ఈ పుస్తకంలో భద్రగిరి రఘువర ప్రభాతం, రఘువర సన్నుతి రఘువర శరణాగతిః, రఘువర మంగళాశాసనం మనకి లభిస్తాయి.

"మేఘరంజని"

(రచన: శ్రీ శార్వరి, 220 పేజీలు, వెల: రూ 3—50, ప్రకాశకులు: పద్మశ్రీ అండ్‌కో, చిత్తూరు.)

తీరిక సమయాల్లో తీరుబడిగా చదవడానికి అనువయిన ఇటువంటి నవలలు మరికొన్ని 'శార్వరి' ఇస్తే బాగుంటుంది.

కుటికురా
అయింట్‌మెంట్
చర్మరక్షణకు శతాబ్దానికి పైగా పేరుమోసింది.

నూట పది సంవత్సరాలు! ఇంత కాలంగా ప్రపంచమంతటా కుటికురా అయింట్‌మెంట్ ఉపయోగంలో ఉందన్న మాట!
కుటికురా అయింట్‌మెంట్ పుండ్లు, తెచ్చే క్రిములను నాశనంచేస్తుంది. సూరేడు కాయలూ, మొటిమలూ మొదలైన వాటిని రూపుమాపి అవి మళ్లీ

సత్యజిత్ రాయ్ కొత్త చిత్రం

అమెరికాలో ప్రశంసలు : విమర్శలు

న్యూయార్క్, అక్టోబర్ 18: "మ్యూజిక్ రూమ్" (సంగీతాలయం) అనే సత్యజిత్ రాయ్ కొత్త చిత్రం యిక్కడ మంగళవారంనాడు విడుదల చేయబడింది. ఈయన నిర్మించిన చిత్రాలకు ప్రశంసలవర్షం కురవటం సహజమే. అయినా, యీ చిత్రాన్ని గురించి మాత్రం కొన్ని విమర్శలు కూడా వచ్చినవి.

జూడిత్ క్రిస్ట్ "న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" పత్రికలో ఈ చిత్రాన్ని గురించి యిట్లా వ్రాశారు : "ఉత్తమ చిత్రాలను నిర్మించే ఈ భారతీయ చిత్రనిర్మాత, ఈ చిత్రానికి ఎంచుకొన్న కథతో విశ్వజనీనత లోపించింది. పాత్ర చిత్రణలో కూడా మామూలుగా ఆయన చిత్రంలో పాత్రలలో ఉండే సునిశిత దృష్టి ఇందులో లోపించింది. ఇన్నిత్తం సున్నితంగా లేకపోవడం మొదటి సన్నివేశాలు కథాగమనాన్ని దెబ్బ తీసినవి. చిత్రం నిదానించింది. ఈ నిర్మాత ఇంతకుముందు తీసిన చిత్రాలలోని పొందిక, గాంభీర్యత ఈ చిత్రంలో బాగా లోపిస్తున్నవి.

"న్యూయార్క్ టైమ్స్" పత్రిక సినిమా విలేఖరి బోస్లే క్రోతర్ ఇందుకు పూర్తిగా భిన్నమైన సమీక్ష వ్రాశారు. "మ్యూజిక్ రూమ్" రాయ్ తీసిన ఉత్తమ చిత్రాలలో మరొకటి అన్నారు. ఈ చిత్రానికి తారాశంకర్ బెనర్జీ కథ ఆధారమైనప్పటికీ, ఇందులో శ్రీ రాయ్ "సాంత సృష్టి, దృక్పథం" కనపడుతుందన్నారు. "ఈ చిత్రంలోని వ్యవధానాలు నిశ్చల సన్నివేశాలు, విరామ సంగీతం పాత్రల స్వభావానికి గొప్పగా ప్రతిబింబాలుగా చిత్రీకరించబడినవి" అన్నారు.

"ఈ చిత్రంలోని దృశ్యాలు హృద్యంగమనైనవి. సంగీతం అభినయానికి చక్కగా అతికి పోయింది. హుందాతనం, దానితోపాటు విషాదాన్ని మేళవించి భూకామందుగా నటించిన చదీ బిశ్వాస్ మొదలు రిక్తపాదాల నృత్యంచేసిన రోషన్ కుమారి దాకా అందరూ చాలా గొప్పగా అభినయించారు .....

"రాయ్ ఇతర చిత్రాల వలెనే ఇది కూడా మందంగా నడిచింది. వేతాక సన్నివేశాలతో అర్థాంతం లేకుండా, అతి వాస్తవికంగా చిత్రించబడింది. అయితే ఇది బహు నిరాడంబరమైన, హృదయాలను కదిపే, జీవితంలో సందిగ్ధతను చిత్రీకరిస్తుంది" అన్నారు. "న్యూస్ వీక్" పత్రిక సత్యజిత్ రాయ్ తొలి చిత్రం ఇదే అయినట్లయితే, ఆయన పై ప్రశంసలవర్షం కురిసిఉండేది' అని తన సమీక్షలో పేర్కొన్నది.

"టైమ్" పత్రిక, ఈ చిత్రంలోని జమీందారు విషాద జీవితంలో మానవుని నర్వ నాశనాన్ని మించిన సందేశం ఒకటున్నది, అని పేర్కొన్నది. "డైరెక్టర్ రాయ్ సంఘంలోని లోపాలను సున్నితంగా చూపటంలో ఎంతో సమర్థుడు. పాత కాలపు జమీందార్లు, ఆధునిక సంపన్నుల మధ్య ఆయన పోలిక చూపారు" అని వ్రాసింది. ఇంకా "టైమ్స్" సమీక్షలో ఇట్లా ఉన్నది : "శ్రీ రాయ్ గొప్ప శిల్పి. భౌతిక, మానసిక దృక్పథాలను చక్కగా చిత్రించగలడు. ఈయన చక్కని కథకులు. బెంగాల్ బాల్‌జాక్‌గా ఈయన్ని వర్ణించవచ్చును. వ్యక్తిగత విషాదం జీవితగాథలో ఒక అధ్యాయంగా ఆయన భావిస్తారు. ఈ మహా విశ్వం అసాధారణమైందని ఈయన భావం.

ఈ చిత్రంలో జమీందారు పాత్ర ఫక్తు భారతీయ పాత్ర. ఆ పాత్రతో మానవత ఉట్టిపడుతుంది. ఈ జమీందారు ఎన్నటికీ సత్యాన్ని చూడలేనికి ఇష్టగించడు. కనుక ఫలితాలను అనుభవిస్తాడు. ఈ పాత్రను చదీ విశ్వాస్ పోషించిన తీరునబట్టి ఈ జమీందారు భిన్నసుగుణాల్పాది అని తేలుతుంది. అహం భావంతోపాటు హుందాతనం అతనిలో కనపడతవి. అతనొక అవివేకి. కాని, అతని అవివేకంలో ఏదో గొప్పతనం ఉన్నది. అంత్య కాలంలో సైతం అతను ఆ విషాద పరిస్థితిని గంభీరంగా ఎదుర్కొంటాడు."

"ప్రాచీన భారతీయ బాస్టర్యాన్ని చూపే ఈ దట్టిదాది కథను అమెరికాలో దట్టిదాది ప్రాంతాలలో పాలనస్తూ ఈ చిత్రం నిస్సందేహంగా కళాఖండమే" అని న్యూయార్కు మిర్రర్ పత్రిక వ్రాసింది.

కాగా, న్యూయార్క్ న్యూస్ అనే మరొక పత్రిక "ఒక గట్టిష్ట పతనాన్ని అలిగా సాగతీసి చూపటం యీ చిత్రంలో జరిగింది." అని వ్రాసింది.

ఇక, న్యూయార్కు పోస్ట్ పత్రిక దృష్టిలో యీ చిత్రం ఆయన "ప్రతిభకి అసాధారణమైన ఉదాహరణ" అయితే ఒక దేశపు కళాఖండాన్ని మరొక దేశపు సంప్రదాయంలో చూపటంలో గల చిక్కులు ఈ చిత్రంలో కనపడతవి అని కూడా వ్రాసింది.

"ఈ చిత్రంలో చూపినన్ని విశేషాలను బాగా సమకూర్చిన సందర్భాలు అరుదుగా ఉంటవి. శ్రీ రాయ్‌కి భారత సంగీత, నృత్యాలలో గల పరిచయం ఆయన చిత్రాలను రక్తి కట్టించటానికి ఉపయోగపడటం ఆయన చిత్రాలన్నిటిలో చూస్తాము. ఇక్కడ అట్టి చూస్తాము. ఈ సాధనాలను ఉపయోగించుకొనటంలో ఈయన చూపే నేర్పు గొప్పది" అని అంటూ ఆ పత్రిక ఇంకా ఇట్లా వ్రాసింది.

"అయితే మనకు బొత్తిగా పరిచయం లేని ఇటువంటి ఇతివృత్తాలను మనకు చూపటంలో ప్రేక్షకులు అర్థం చేసుకోలేక అసంతృప్తి పొందలేకపోవటం వంటి ప్రమాదం ఉన్నది."

న్యూయార్క్ జర్నల్—అమెరికన్ 'ఆఫ్రా' చిత్రాలు మూడు సత్యజిత్‌రాయ్‌కి చిత్ర నిర్మాతగా గొప్ప పేరు తెచ్చిపెట్టినవి. ఈ చిత్రం అట్లా కాదు. ఈ చిత్రంలో కథను కళాత్మకంగా కావాలని చెప్పటంవల్లనే కావచ్చు, ఈ చిత్రంలో ముఖ్యపాత్ర అయిన వ్యక్తి ఎందుకో ఎక్కడా సజీవంగా కనపడదు, అని వ్రాసింది.

న్యూయార్క్ వరల్డ్ టెలిగ్రాం పత్రిక ఇట్లా వ్రాసింది :

"శ్రీ రే చిత్రంలో తాపీగా కథ నడిపించే తీరు కొందరికి తప్ప ప్రేక్షకులకు నచ్చదు. ఈ పద్ధతి ఈ కొత్త చిత్రంలో మరింత క్లిష్టం చేయబడింది. కథలోని భావాలను ఎక్కువగా ప్రాచ్య సంగీతం ద్వారా వెల్లడించటం జరిగింది.

"అయితే పాశ్చాత్య జనరంజక చిత్ర పద్ధతులు లోపించినంతమాత్రాన ఈ చిత్రం విజయం కాలేదనుకోరాదు. రాయ్ పద్ధతి అనేది స్థిరపడింది.

"గురువును మించిన శిష్యుడు" లో కాంతారావు, కృష్ణకుమారి.

"నర్తనశాల" లో ఎన్. వి. రంగారావు (కీచకుడు) దండమూడి రాజగోపాల్ (వలలుడు);

చిత్రసమీక్ష

నర్తనశాల

పురాణేతిహాసాలు జాతి సంప్రదాయాలను, సంస్కృతిని, ఆదర్శాలను వ్యక్తం చేస్తాయి. వాటిలో కనిపించే పాత్రలు లౌకిక సామాన్యమైనవి కావు. అవి కొన్ని ఆదర్శ భావాలకు ప్రతిరూపాలు. ఈ సంగతి నిస్సంశయంగా గాని, ఏవేవో కారణాలను పురస్కరించుకుని నిర్లక్ష్యం చేసి గాని పౌరాణిక చిత్రాలు నిర్మిస్తే, "అయ్యవార్లుగారిని తయారు చేయబోయి కోతిని తయారు చేసినట్లు" అవుతుంది. మానధనుడైన దుర్యోధనుని దివాళా తీసిన జమీందారుగానో, అతడి ప్రధాన సలహాదారులైన కర్ణ దుశ్శాసనులను కిరాయి హంతకులుగానో, లేక నిఖిల ధర్మకోవిదుడైన ధర్మరాజును మామూలు భటాజులాగనో చిత్రిస్తే ఆ పురాణ పురుషులమీద అగౌరవమేర్పడటమే కాక, పురాణాలంటేనే వెగటు కలుగుతుంది. కనుకనే ఆయా ప్రలోభాలకు లోనుకాక పౌరాణిక కథానువులతో చిత్రాలు తీసి మెప్పించటం చాలా కష్టం. రాజ్యం పిక్చర్స్ వారు "నర్తనశాల" ను నిర్మించటంద్వారా కష్ట సాధ్యమైన ఈ లక్ష్యాన్ని సాధించి ప్రశంసాపాత్రులయ్యారు. ఈ చిత్రం అక్టోబరు 11 వ తేదీన ఆంధ్రదేశమంతటా విడుదలైంది. దీనిని మొన్న 15 వ తేదీన మద్రాసులోని కృష్ణవేణి థియేటర్‌లో పత్రికలవారికి ప్రదర్శించారు.

భారతంలోని విరాటపర్వం ఆధారంగా ఈ చిత్రం తయారైంది. భారతగాథ, ప్రత్యేకించి పాండవుల అజ్ఞాతవాసానికి సంబంధించిన విరాటపర్వం కథ తెలియనివారు ఉండరు. ఈ చిత్రం అర్జునుడు ఊర్వశిశాపం పొందటంతో ప్రారంభమై, ఉత్తరాభిమన్యుల వివాహంతో సమాప్తమవుతుంది, ఎక్కడా విసుగు జనింపజేయకుండా కథను రుచికరంగా నడిపిన దర్శకుడు కామేశ్వరరావు, కవి సమ్రాట్ అభినందనీయుడయ్యారు. హాస్యం అనే రెండంచుల ఖడ్గకళ్ళంగారానికి స్థానం ఇవ్వకపోవటం విశేషం. అయితే విరటునిపాత్ర విషయంలో కొంత అన్యాయం జరిగిందేమోననిపిస్తుంది. ఉత్తరునిపాత్ర హాస్యరసానికి అవకాశమిచ్చినా, అతని తండ్రిని కూడా అందుకు వినియోగించటంలో ఔచిత్యం ఏమిటో బోధపడదు. విరటుడు సింహబలుని భుజశక్తిమీద ఎంతగా ఆధారపడినా, పట్టి చవట మాత్రంకాదు. అతడు స్వయంగా గొప్ప వీరుడు. ఉత్తరుడైనా అంతకు పూర్వం ఎలాంటివాడైనప్పటికీ బృహన్నలే అర్జునుడని తెలుసుకున్నది లగాయతూ ధీరుడేగాని భీరువుకాదు. మహావీరుడైన అర్జునునకు అతడు సారథ్యం నిర్వహించడమే ఇందులో నిరర్థకం. కేవలం హాస్యరసపోషణకై ఈ పాత్రలను మార్చినట్లు కనిపిస్తుంది. ఏది ఏమైనా ఈ హాస్యం వెర్రితలలు వేయకపోవటం విశేషం.

కీచకుడుగా ఎన్. వి. రంగారావు నటన ఉన్నత శిఖరాలను అందుకున్నది. దుర్మార్గుడైన సింహబలుని వరస్త్రీ వ్యామోహాన్ని, దురహంకారాన్ని ఆయన అతి సహజంగా ప్రదర్శించారు. బృహన్నలగాను, సమర్థోపేతుడైన అర్జునుడుగాను ఎన్. టి. రామారావు నటన ప్రశంసనీయంగా ఉంది. తెరకు కొత్తవాడైనా సుప్రసిద్ధ మల్లుడు దండమూడి రాజగోపాల్ వలలుని పాత్రను నిగ్రహంతో నిర్వహించారు. ధర్మరాజుగా మిక్కిలినేని, కృష్ణుడుగా కాంతారావు, దుర్యోధనుడుగా దూళిపాళ, విరాటుడుగా ముక్కామల, ఉత్తరకుమారుడుగా రేలంగి పాత్రోచితంగా నటించారు. శోభన్‌బాబు (అభిమన్యుడు), గోపాలరాజ (నకులుడు), నాగభూషణరావు (సహదేవుడు), వంగర, అల్లురామలింగయ్య మొదలైనవారు ఉన్నంతలో తమ తమ పాత్రలను బాగానే పోషించారు.

ఈ చిత్రంలో స్త్రీ పాత్రలకు అంతగా ప్రాధాన్యంలేదు. అసలు ఉన్నస్త్రీ పాత్రలే తక్కువ. సైరంధ్రిగా సావిత్రి ప్రేక్షకుల సానుభూతి చూరగొన్నారు. పద్మినీప్రియదర్శిని (ఊర్వశి) నాట్యం మనోహరంగానే ఉన్నా ఉచ్చారణ ఇంపుగాలేదు. విజయలక్ష్మి (ఉత్తర), సంధ్య (సుదేష్ణ) లక్ష్మీరాజ్యం (సుభద్ర) మారకాంతం పాత్రోచితంగా నటించారు. తెలుగు చిత్రసీమలో ఒకప్పుడు అత్యున్నత స్థానం అలంకరించి, దాదాపు 20 వీళ్ళపాటు మరుగున పడిపోయిన తార కాంచన మాంసనీయం రెండు నిమిషాలైనా ఈచిత్రంలో కనిపించటం ప్రత్యేక ఆకర్షణ.

సముద్రాల, కొసరాజు, శ్రీశ్రీగారల పాటలకు సుస్వర చక్రపాణీలు కట్టారు. నేపథ్య సంగీతం సందర్భోచితంగా ఉంది. శబ్ద గ్రహణం, ఛాయాగ్రహణం నిర్దుష్టంగా వున్నాయి. షూటింగ్ ప్రారంభించిన అనతి కాలంలోనే ఇంత చక్కనిచిత్రం తయారుచేసిన నిర్మాతలు శ్రీ శ్రీధరరావు, శ్రీమతి రాజ్యం అభినందనీయులు. —ఎస్. వి. ఆర్)



రిపబ్లిక్ ప్రొడక్షన్సువారి "బొబ్బిలి యుద్ధం" లో వెంగళరాయుని భార్య సుభద్రగా జమున.

నర్తనశాలలో ఎన్. టి. రామారావు, పద్మినీ ప్రియదర్శిని.

చలనచిత్ర వార్తలు

దిల్ హీ తో హై

రావల్ ఫిల్మ్స్‌వారు నిర్మించిన "దిల్ హీ తో హై" అన్న చిత్రం ఈ వారంలో బొంబాయిలోను, తదితరచోట్ల విడుదలైంది. హాస్యరసప్రధానమైన ఈ చిత్రంలో రాజ్ కపూర్, నూతన్ ప్రధాన భూమికలు నిర్వహించారు. ప్రాణ్, నజీర్‌హుసేన్, ఆగా, సచిన్‌భౌమిక్, ముంతాజ్ బేగం, శివరాజ్, మనోరమ మొదలైనవారు కూడా ఇందులో నటించారు. పద్మినీ ప్రియదర్శిని ప్రతినాయికి పాత్ర ధరించింది. రావల్ సోదరులలో ఒకరు, శ్రీ పి. ఎల్. సంతోషితో కలిసి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.

పాటలులేని చిత్రం 'షేర్ బార్ సప్నా'

నయాసంసార్ సంస్థ కె. ఎ. అబ్బాస్ దర్శకత్వాన నిర్మించిన "షేర్ బార్ సప్నా" అన్న చిత్రంలో అసలు పాటలే లేకపోవడం విశేషం. అయితే మాజీ వైమానిక బలాధికారి జె. పి. కౌశిక్ ఈ చిత్రానికి నేపథ్య సంగీతం సమకూర్చారు. పట్టణ జీవితంలోని వివిధ రంగాలలో కనిపించే యాంత్రిక విధానాలను కోలాహలాన్ని, కుళ్లును, దయనీయమైన సందర్భాలను స్ఫురింపజేసే నేపథ్య సంగీతం పొందుపరచడానికి దాదాపు 45 రకాల వాద్యాలను వినియోగించారు. చిత్రం పూర్తి అయ్యి సెన్సార్‌బోర్డు ఆమోదం పొందడానికి సిద్ధంగా ఉంది.

భక్తసూర్‌దాస్ లేక సూర్‌దాస్-చింతామణి

అనీతాగుహ, భరత్‌భూషణ్ నాయకీ నాయకులుగా తాము నిర్మిస్తున్న చిత్రానికి "భక్తసూర్‌దాస్" అని నామకరణం చెయ్యాలా లేక "సూర్‌దాస్—చింతామణి" అన్న పేరు పెట్టాలా ? అని నిర్మాత రాయ్ సహ్నీ ఆలోచిస్తున్నారు.

కవ్వాలీకి రాత్

నిర్మాత శ్రీ దేవికర్మ తాము తీస్తున్న "కవ్వాలీకి రాత్" అన్న చిత్రానికి ఇకబాల్ కుర్షీనీ సంగీతదర్శకుడుగా ఎన్నుకున్నారు. అప్పుడే ఎనిమిది పాటల రికార్డింగ్ పూర్తి అయింది. పి. ఎల్. సంతోషి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

కాజల్

కల్పనలోక్ సంస్థ నిర్మిస్తున్న "కాజల్" అన్న చిత్రంలో మీనాకుమారి, రాజ్‌కుమార్ నాయకీ నాయకులుగా నటిస్తున్నారు. మొహమూద్, ముంతాజ్ హాస్యరసాన్ని పోషిస్తున్నారు. రామ్ మహేశ్వరీ దర్శకత్వంలో తయారవుతున్న యీ చిత్రంలో దుర్గాఖోటే, జగీర్దార్, తివారీ ప్రభృతులు కూడా నటిస్తున్నారు.

జీ చాహ తా హై

దర్శక—నిర్మాత బి. మిత్రా, మిత్రా ప్రొడక్షన్స్ తరఫున "జీ చాహతాహై" అన్న చిత్రం తయారు చేస్తున్నారు. రాజశ్రీ జాయ్ ముఖర్జీ, మోతీలాల్, శ్యామా అచల సచ్‌దేవ్, పూర్ణిమ, జీవన్, నజీర్‌హుసేన్, రాజేంద్రనాథ్ నటిస్తున్న ఈ చిత్రానికి కల్యాణ్‌జీ—ఆనంద్‌జీ సంగీతం సమకూరుస్తున్నారు.

వహ్ కౌన్ థీ

పృథ్వీ పిక్చర్సువారు నిర్మిస్తున్న సస్పెన్స్ చిత్రం "వహ్ కౌన్ థీ" శరవేగంతో పూర్తి అవుతోంది. రాజ్ ఖోస్లా దర్శకత్వాన తయారవుతున్న ఈ చిత్రంలో సాధన, మనోజ్, తదితరులు నటిస్తున్నారు. మదన్‌మోహన్ సంగీత దర్శకత్వం వహిస్తున్నారు.

దో బదన్

జె. బి. ప్రొడక్షన్స్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన "దో బదన్" అన్న చిత్రానికి రాజ్ ఖోస్లా దర్శకత్వం వహించారు. మోహన్‌చోటి, లలితాకుమారి, ధూమల్ మొదలైనవారు నటించిన ఈ చిత్రానికి రవి సంగీతం సమకూర్చారు. ప్రముఖ నటుడు వాస్తీ కుమార్తె రుఖ్ సోనా ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు పరిచయం కాబోతోంది.

ఆప్‌కీ పరిచయ్

దర్శక—నిర్మాత మోహన్‌కుమార్ ఇటీవల వారంరోజులపాటు మహాబలేశ్వరంలో ఉండి, తాము నిర్మిస్తున్న "ఆప్‌కీ పరిచయ్" అన్న చిత్రం తాలూకు కొన్ని ఘట్టాలు తీశారు. ధర్మేంద్ర, సుచిత్రాచౌధరి ప్రధాన పాత్రలు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి మదన్ మోహన్ సంగీతం సమకూరుస్తున్నారు.

మీరు డబ్బు ఖర్చుపెట్టడము కంటె డబ్బు ఆదాచేయడము ఎంతో అవసరము!

ధరలు హెచ్చుగానున్న యీ రోజుల్లో కూడ ఎలాగో అలాగ ఆదా చేయడము తప్పని సరి. కనుక ప్రతి నెల జీతము వచ్చే రోజున తప్పకుండా కొంత డబ్బును బ్యాంకులో వేస్తే అది అవసరమునకు అడ్డుపడుతుంది. దానికి మీకు భావిలో ఆర్థిక రక్షణ కూడ ఏర్పడుతుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క వివిధ పొదుపు పథకాలలో మీకు ఒకటి తప్పకుండా వీలుగా ఉంటుంది. నేడే మీ స్థానిక బ్రాంచిని సంప్రదించండి.

* సేవింగ్స్ బ్యాంక్ అక్కౌంట్ : 3% వడ్డీ.
* మైనర్స్ సింగిల్ సేవింగ్స్ అక్కౌంట్ : 14 ఏళ్లు పైబడిన పిల్లలు దీనిని వారంతట వారే నిర్వహించగలరు.
* రికరింగ్ డెపోజిట్ అక్కౌంట్ : నెలనెలా రు. 10 లేక దాని యొక్క గుణిజ సంఖ్యను 46, 86 లేక 120 నెలల కాలమునకు నిలవ చేయండి. సంవత్సరమునకు 4½% చక్ర వడ్డీ.
* ఫిక్సెడ్ డెపోజిట్ అక్కౌంట్ : 1 ఏడాది నుండి 5 ఏళ్ల వరకు ఉంచవచ్చును. సంవత్సరమునకు 5% వరకు వడ్డీ. ఎడాదిలో 2 సార్లు వడ్డీ చెల్లించబడును.
* కేష్ సర్టిఫికేట్స్: 3 ఏళ్ల రు. 100 సర్టిఫికేటును రు. 88.25 లకు, 5 ఏళ్ల రు. 100 సర్టిఫికేటును రు. 79. 25లకు కొనగలరు.

మేము అందచేసే అన్ని సౌకర్యములను గురించిన వివరములుగల 'మీ నేవే మా లక్ష్యం' అన్న ఉచిత పుస్తకము కావాలని వ్రాయండి

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ (స్థాపితము : 1908) హెడ్ ఆఫీస్ : బరోడా

JWT-BB-1065



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad
Phone Madras 22244 & 21747 Hyderabad 42703.